ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 61 పేజీలు :12 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : కాకినాడ | శుక్రవారం 7 నవంబర్ 2025 | వెల : 5/-రూ ॥

VOLUME :9 ISSUE : 61 PAGES :12 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : KAKINADA | FRI 7 NOVEMBER 2025 | PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# టెక్నాలజీ వాడితే ప్రమాదాలు అరికట్టవచ్చు

- వరుస ప్రమాదాలపై సీఎం చంద్రబాబు ఆవేదన.. వ్యవస్థాగత లోపాలపై కీలక వ్యాఖ్యలు
- కొన్ని రాష్ట్రాల నామమాత్రపు రిజిస్ట్రేషన్లతోనే అసలు సమస్య అన్న సీఎం
- కాశీబుగ్గ ఘటన క్రౌడ్ మేనేజ్‌మెంట్ వైఫల్యమేనని స్పష్టీకరణ
- ప్రమాదాల నివారణకు పటిష్ఠ రెగ్యులేటరీ అథారిటీ అవసరమన్న ముఖ్యమంత్రి
- ప్రజల భద్రత కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశం



తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల జరిగిన వరుస ఘోర ప్రమాదాలపై ఏపీ చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలు, చేవెళ్ల బస్సు ప్రమాదాలు, కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట ఘటనలు అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. కేవలం విచారం వ్యక్తం చేయడమే కాకుండా ఈ ప్రమాదాల వెనుక ఉన్న వ్యవస్థాగత లోపాలు, పాలసీపరమైన సమస్యలను ఆయన ప్రస్తావించారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా టెక్నాలజీని వాడుకోవాలని, పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**పాలసీ లోపాల వల్లే ఘోరాలు**

కర్నూలు బస్సు ప్రమాదంపై స్పందిస్తూ, క్షేత్రస్థాయిలో ఉన్న సంక్లిష్టతలను ముఖ్యమంత్రి వివరించారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ పర్మిట్లు ఇస్తున్నప్పటికీ, కొన్ని రాష్ట్రాలు నామమాత్రపు ఫీజులతో వాహన రిజిస్ట్రేషన్లు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. "కర్నూలులో ప్రమాదానికి గురైన బస్సు ఒడిశాలో రిజిస్టర్ అయింది. తెలంగాణ నుంచి ఆపరేట్ చేస్తున్నారు. ప్రమాదం జరిగింది ఏపీలో, బస్సు వెళ్లేది కర్ణాటకకు. కానీ చనిపోయింది తెలుగువారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ప్రమాదాన్ని ఎలా చూడాలి?" అని చంద్రబాబు ప్రశ్నించారు. ఈ తరహా పాలసీ లోపాలపై చర్చించి సరిదిద్దకపోతే భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.

**కాశీబుగ్గ ఘటనకు అధికారుల వైఫల్యమే కారణం**

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనను ప్రస్తావిస్తూ, ఇది స్పష్టంగా క్రౌడ్ మేనేజ్‌మెంట్ వైఫల్యమేనని అన్నారు. ఏకాదశి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని అంచనా వేయడంలో స్థానిక అధికారులు విఫలమయ్యారని అభిప్రాయపడ్డారు. "అక్కడి సీఐ, ఎస్పైకి తెలియకుండా ఇంత పెద్ద ఘటన ఎలా జరిగింది? క్రౌడ్ మేనేజ్‌మెంట్‌లో లోపం ఎక్కడ జరిగింది?" అని ఆయన నిలదీశారు. తెలంగాణలోని చేవెళ్ల బస్సు ప్రమాదంలోనూ భారీ ప్రాణనష్టం జరగడంపై విచారం వ్యక్తం చేశారు.

**పటిష్ఠమైన వ్యవస్థ అవసరం**

ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు కేవలం స్పందించడమే కాకుండా, అవి మళ్లీ జరగకుండా చూడటమే

వివరాలు 2లో..

## విశాఖ నుంచి జయపుర వెళ్తున్న ఆర్టీసీ బస్సు దగ్ధం



పాచిపెంట: పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలం రొడ్డవలస వద్ద ప్రమాదం చోటు చేసుకుంది . విశాఖ నుంచి జయపుర వెళు న్న ఒడిశా ఆర్టీసీ బస్సు దగ్ధమైంది. ఉదయం 7.45 గంటలకు ఆంధ్రా-ఒడిశా ఘాట్ రోడ్డులో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో బస్సులో ఐదుగురు ప్రయాణికులు న్నారు. ఇంజిన్‌లో

వివరాలు 2లో..



## మేం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటుంటే.. వైసీపీ 'కావాలి బ్రో' అంటోంది

- డ్రగ్స్ కేసు నిందితుడు కొండారెడ్డితో జగన్ ఉన్న ఫొటోలు విడుదల
- ఫొటోలను మీడియాకు రిలీజ్ చేసిన హోంమంత్రి వంగలపూడి అనిత
- వైసీపీ నేతలు డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు
- కొండారెడ్డిని పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదని జగన్‌కు ప్రశ్న
- రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టీకరణ
- తప్పు చేస్తే ఏ పార్టీ వారినైనా వదిలిపెట్టేది లేదని అనిత హెచ్చరిక

ఏపీలో డ్రగ్స్ వ్యవహారంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. ఇటీవల డ్రగ్స్ వాడుతూ పోలీసులకు పట్టుబడిన వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డితో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ కలిసి ఉన్న ఫొటోలను హోంమంత్రి వంగలపూడి అనిత గురువారం మీడియాకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె వైసీపీ నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "కూటమి ప్రభుత్వం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటూ యువతను కాపాడే ప్రయత్నం చేస్తుంటే, వైసీపీ నేతలు మాత్రం 'డ్రగ్స్ కావాలి బ్రో'

వివరాలు 2లో..

## రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ఒక మహిళ స్వేచ్ఛగా ఆయనను ప్రశ్నించింది



- మీరు కుళాయి ఏర్పాటు చేయిస్తానని హామీ నెరవేర్చలేదని మహిళ నిలదీసిందని గుర్తు చేసుకున్న ప్రియాంక
- దేశ ప్రధానితో ఒక గ్రామ మహిళ అలా మాట్లాడిందని వ్యాఖ్య
- ఈరోజు అలాంటి పరిస్థితి లేదని, ప్రతి ఒక్కరు భయపడాల్సి వస్తోందన్న ప్రియాంక గాంధీ

వివరాలు 2లో..

## పాకిస్థాన్ కు వ్యతిరేకంగా పీఓకేలో జెన్ జీ నిరసనలు.. విద్యార్థుల ఆందోళనతో ఉద్రిక్తత

- పీఓకేలో మరోసారి మొదలైన ఆందోళనలు
- ఈసారి విద్యార్థుల నేతృత్వంలో నిరసనలు
- అధిక ఫీజులు, డిజిటల్ మార్కింగ్ విధానంపై ఆగ్రహం
- నిరసనకారులపై కాల్పులతో హింసాత్మకంగా మారిన ఉద్యమం
- షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు



పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో పరిస్థితులు మరోసారి ఉద్రిక్తంగా మారాయి. గత నెలలో పన్నులు, సబ్సిడీల కోసం జరిగిన

వివరాలు 2లో..

## ఈనెల 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- ఈ నెల 20, 21 తేదీల్లో రెండు రోజుల పాటు పర్యటన
- 20న తిరుచానూరు అమ్మవారిని, 21న శ్రీవారి దర్శనం
- ఆలయ సంప్రదాయం ప్రకారం ముందుగా వరాహస్వామి దర్శనం
- రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై టీటీడీ అధికారుల సమీక్ష



వివరాలు 2లో..

## బీహార్‌లో ముగిసిన తొలి విడత పోలింగ్.. డిప్యూటీ సీఎంకు చేదు అనుభవం



- బీహార్‌లో తొలి విడత అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ పూర్తి
- సాయంత్రం 5 గంటల వరకు 60.13 శాతం ఓటింగ్ నమోదు
- తొలి దశలో 121 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు
- డిప్యూటీ సీఎం విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి
- లఖిసరాయ్ నియోజకవర్గంలో చోటుచేసుకున్న ఉద్రిక్తత
- ఈ నెల11న రెండో దశ పోలింగ్.. 14న ఓట్ల లెక్కింపు

వివరాలు 2లో..

## రైనా, ధావన్‌కు ఈడీ బిగ్ షాక్.. రూ. 11 కోట్ల ఆస్తులు జప్తు

- ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులో రూ. 11.14 కోట్ల ఆస్తుల అటాచ్
- రైనాకు చెందిన రూ. 6.64 కోట్ల మ్యూచువల్ ఫండ్స్ జప్తు
- ధావన్‌కు చెందిన రూ. 4.5 కోట్ల విలువైన స్థిరాస్తి సీజ్
- 1XBet యాప్‌ను ప్రమోట్ చేసినందుకు ఈడీ చర్యలు
- మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు



భారత మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) భారీ షాక్ ఇచ్చింది. ఆన్‌లైన్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌లకు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో వారిద్దరికీ చెందిన రూ. 11.14 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసింది. ఈ మేరకు ఈడీ అధికారులు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. చట్టవిరుద్ధమైన ఆఫ్‌షోర్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ 1%ఇదీవ%, దాని అనుబంధ బ్రాండ్లపై కొనసాగుతున్న విచారణలో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అటాచ్ చేసిన ఆస్తులలో సురేశ్ రైనా

వివరాలు 2లో..

## గతంలో మద్యం లేదా డ్రగ్స్‌తో జరిగే పని.. ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌తో జరుగుతోంది




- మోదీ యువతకు ఉద్యోగాల బదులు డేటా మత్తు ఇస్తునారన్న రాహుల్ గాంధీ
- సోషల్ మీడియాను '21వ శతాబ్దపు మత్తు'గా అభివర్ణన
- భారత యువత ఉద్యోగాలను చైనాకు తరలించారని ఆరోపణ
- నితీశ్ కుమార్ రిమోట్ కంట్రోల్ ప్రధాని చేతిలో ఉందన్న రాహుల్
- ఓట్ల దొంగతనాన్ని ప్రతిఘటించాలని యువతకు పిలుపు

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ యువతకు ఉద్యోగాలు కల్పించకుండా, వారికి చౌకగా డేటా అందించి సోషల్ మీడియాకు బానిసలను చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దీన్ని '21వ శతాబ్దపు

వివరాలు 2లో..

## బానిసత్వం కన్నా మరణమే మేలు.. లొంగే ప్రసక్తే లేదు

- పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌పై ఇమ్రాన్ ఖాన్ తీవ్ర విమర్శలు
- మునీర్‌ను అత్యంత క్రూరమైన నియంత, మానసిక రోగిగా అభివర్ణన
- అధికార దాహంతో మునీర్ ఎంతకైనా తెగిస్తారని ఆరోపణ
- షెహబాజ్ షరీఫ్ కీలుబొమ్మ ప్రభుత్వంతో చర్చలు జరపబోమని వెల్లడి
- తన భార్యను ఏకాంత నిర్బంధంలో ఉంచి వేధిస్తున్నారని ఆవేదన



పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఆ దేశ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసీమ్ మునీర్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మునీర్ పాక్ చరిత్రలోనే అత్యంత క్రూరమైన నియంత అని, మానసికంగా అస్థిరమైన వ్యక్తి అని సంచలన వ్యాఖ్యలు చేశారు. 2023 ఆగస్టు నుంచి అదియాలా జైలులో ఖైదీగా ఉన్న ఇమ్రాన్ 'ఎక్స్' వేదికగా ఈ ఆరోపణలు చేశారు. మునీర్ పాలనలో అణచివేత

వివరాలు 2లో..

## ఏపీ నకిలీ మద్యం కేసు.. నిందితుల బెయిల్ పిటిషన్ పై విచారణ వాయిదా

- ములకలచెరువు నకిలీ మద్యం కేసులో నిందితులకు చుక్కెదురు
- మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై విచారణ ఈ నెల 11కు వాయిదా
- కౌంటర్ దాఖలు చేయాలని ఎక్సైజ్ పోలీసులకు న్యాయస్థానం ఆదేశం



ములకలచెరువు నకిలీ మద్యం కేసులో నిందితులకు మరోసారి నిరాశే ఎదురైంది. మధ్యంతర బెయిల్ కోసం వారు దాఖలు చేసుకున్న పిటిషన్‌పై విచారణను విజయవాడ ఎక్సైజ్ కోర్టు వాయిదా వేసింది. తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీన చేపడతామని స్పష్టం చేసింది.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# రేవంత్ కి ఏమైంది.... లాజిక్ మిస్ ?

తెలంగాణా ముఖ్యమంత్రి డైనమిక్ లీడర్ గా పేరు తెచ్చుకున్న రేవంత్ రెడ్డికి ఏమైంది అని ఒక చర్చ సాగుతోంది. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా ఆయన చేస్తున్న ప్రసంగాలు కానీ ప్రత్యర్థుల మీద ఆయన చేస్తున్న విమర్శలు కానీ ఆవేశాన్ని ఎందుకో బయటపెడుతున్నాయి. విమర్శలు చేసినా లేక తన వాదనను బలంగా వినిపించాలన్నా తర్కం అన్నది ఒకటి ఉంటుంది. రేవంత్ రెడ్డి అయితే తర్కానికి దూరంగా ఎపుడూ స్టేట్మెంట్స్ ఇచ్చిన దాఖలాలు లేవు, అలాగే ఆవేశంతో ఆయన ప్రసంగాలు చేస్తారు కానీ పరిమితులు కూడా ఉంటాయి. కానీ జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక మాత్రం ఎందుకో రేవంత్ రెడ్డి విషయం మీద ఒక చర్చకు తావిస్తోంది. ఎందుకు ఏమిటి అన్న మాటలు కూడా ప్రస్తావనకు వస్తున్నాయి.

**కాంగ్రెస్ అంటేనే ముస్లిం :**

ఇదేమి స్టేట్మెంట్ అన్నది అంతా అంటున్న మాట. ఆయన ఒక సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే ముస్లిం అన్నారు, అంతటితో ఆగకుండా ముస్లిం అంటేనే కాంగ్రెస్ అని కూడా అన్నారు. రైమింగ్ బాగున్నా టైమింగ్ లాజిక్ ఈ స్టేట్మెంట్ కి ఎంత మేరకు ఉంది అన్నదే ఇపుడు అంతా ఆలోచిస్తున్నది. నిజానికి ఇది అర్థం లేని ప్రకటన అలాగే అర్థం లేని వాదనగానే అంతా చూస్తున్నారు. ఈ రకంగా ప్రకటనలు ఇవ్వడం వల్లనే బీజేపీకి భారీగా పొలిటికల్ స్కోప్ ఇచ్చేందుకు అవకాశం ఉంటోంది అని కూడా అంటున్నారు.

**సెక్యూలర్ కి అర్థం :**

ఇదే సభలో రేవంత్ మరో మాట అన్నారు. తాను మొదటి నుంచి సెక్యులర్ అని. మరి సెక్యులర్ అంటే అన్ని మతాలను ఒక్కలా సమానంగా చూడడం కదా అని గుర్తు చేస్తున్నారు. కాంగ్రెస్ అంటే ముస్లిం అని ఒక మతం గురించి అంత బాహాటంగా చెబుతూ మాట్లాడితే సెక్యులర్ కి అర్థం ఏమి ఉంటుంది అన్న ప్రశ్నలు వస్తున్నాయి. ఎన్నికల్లో ఇలాంటివి అంతా అంటూ ఉంటారు, వింటూ ఉంటారు, కానీ అవి హద్దులు దాటితేనే రాజకీయంగానే కాదు శతాధిక చరిత్ర కలిగిన పార్టీకి కూడా ఇబ్బందులు వస్తాయని గుర్తు చేస్తున్నాయి. కాంగ్రెస్ అంటే కుల మత వర్గ వర్ణ భేదం లేకుండా అందరినీ అక్కున చేర్చుకునే రాజకీయ పార్టీ అని సీఎం హోదాలో చెబితే ఎంత బాగుండది అని అంటున్నారు.

**బీజేపీకే ప్లస్ :**

ఎలా అంటే ఇప్పటికే దేశంలో చూసుకుంటే బీజేపీ మెజారిటీ వర్గం అంటూ హిందూ ఓట్లను కన్సాలిడేట్ చేస్తూ వస్తోంది. అది దేశంలో అనేక ఎన్నికల్లో బయటపడుతోంది. గతానికి భిన్నమైన వాతావరణం ఇది. ఇపుడు తెలంగాణాలో ఎదగాలని బీజేపీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో వారి ఆలోచనలు వారి వ్యూహాలు ఎపుడూ పదునుగా ఉంటాయి. అటువంటి నేపథ్యంలో వారికి అవకాశాలు ఇచ్చేలా ఈ విధంగా ప్రకటనలు ఇస్తే సహజంగానే మరో వర్గాన్ని బీజేపీ బాగా దగ్గరకు తీస్తుంది. వారి మదిలో కూడా కొత్త ఆలోచనలు పుట్టేలా ఈ ప్రకటనలు ఉంటాయి అని అంటున్నారు.

**బూమరాంగ్ అవుతాయి :**

ఎన్నికల్లో ఎన్నో చెబుతూ ఉంటారు, ఓట్లను ఆకట్టుకోవడమే లక్ష్యంగా నాయకులు కానీ పార్టీలు కానీ ప్రకటనలు ఇవ్వడం కానీ విమర్శలు చేయడం కానీ జరుగుతూ ఉంటుంది. అయితే కీలకమైన స్థానాల్లో ఉన్న వారు ఇచ్చే ప్రకటనలకు ఒక విలువ ఉంటుంది. వారు ఏ మాత్రం తడబడినా కూడా ఏకంగా ఆయా పార్టీలకే ఇబ్బంది అవుతుంది అని అంటున్నారు. అందుకే ఇపుడు రేవంత్ రెడ్డి స్టేట్మెంట్ మీద భిన్నంగా స్పందన వస్తోంది. నిజానికి ఫలానా వర్గానికి తాము ఎంతో చేశామని చెప్పడంలో తప్పు లేదు, కానీ వారే పార్టీ వారితోనే మేము అన్నట్లుగా ఇచ్చే ప్రకటనల వల్ల లాభం లేకపోగా బూమరాంగ్ అవుతుందని అంటున్నారు. రాజకీయంగా వ్యూహాలతో పాటు ఎక్కడ ఎపుడు ఎలా మాట్లాడాలో తెలిసిన రేవంత్ రెడ్డి మాత్రం జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల వేళ మాత్రం ఎందుకో తడబడుతున్నారని పొరబడుతున్నారని వ్యాఖ్యానాలు అయితే వినిపిస్తున్నాయి. సరే ఇంతలా ఒక వర్గాన్ని సొంతం చేసుకుని ఆయన ఇచ్చిన ఆ స్టేట్మెంట్ వల్ల ఫలితం సానుకూలం అయితే ఫరవాలేదు, కానీ ఏ మాత్రం రివర్స్ అయితే మాత్రం అపుడు దాని ప్రభావం ఏమిటి దాని మూల్యం ఎంత అన్నది తెలుస్తుంది అని అంటున్నారు.

## పాకిస్థాన్ కు వ్యతిరేకంగా పీఓకేలో జెన్ జీ నిరసనలు..

# విద్యార్థుల ఆందోళనతో ఉద్రిక్తత

- మొదటి పేజి తరువాయి

హింసాత్మక ఆందోళనలు సద్దుమణగక ముందే.. ఇప్పుడు విద్యార్థులు రోడ్డెక్కారు. విద్యా సంస్కరణలు, అధిక ఫీజులకు వ్యతిరేకంగా 'జెన్-జీ' యువతరం ప్రారంభించిన ఈ నిరసనలు హింసాత్మకంగా మారడంతో స్థానికంగా తీవ్ర గందరగోళం నెలకొంది. ముజఫరాబాద్‌లోని విశ్వవిద్యాలయాల్లో ఈ నిరసనలు ప్రారంభమయ్యాయి. సెమిస్టర్ ఫీజుల పేరుతో ప్రతి 3-4 నెలలకు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని యూనివర్సిటీ విద్యార్థులు ఆరోపిస్తున్నారు. మరోవైపు, ఇంటర్మీడియట్ విద్యార్థులు కూడా ఈ ఆందోళనల్లో పాల్గొన్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన డిజిటల్ అసెస్‌మెంట్ సిస్టమ్ (ఈ-మార్కింగ్) వల్లే అక్టోబర్ 30న విడుదలైన మొదటి సంవత్సరం ఫలితాల్లో తమకు ఊహించిన దానికంటే తక్కువ మార్కులు వచ్చాయని వారు మండిపడుతున్నారు. కొందరైతే పరీక్షలకు హాజరుకాని విద్యార్థులు కూడా పాస్ అయ్యారని ఆరోపించడం గమనార్హం. శాంతియుతంగా జరుగుతున్న ఈ నిరసనలు ఇటీవల హింసాత్మకంగా మారాయి. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై గుర్తుతెలియని వ్యక్తి కాల్పులు జరపడంతో పరిస్థితి అదుపుతప్పింది. ఆగ్రహించిన విద్యార్థులు టైర్లకు నిప్పుపెట్టి, విధ్వంసానికి పాల్పడ్డారు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ పరిణామాలు ఇటీవల నేపాల్, బంగ్లాదేశ్‌లలో జరిగిన విద్యార్థి ఉద్యమాలను గుర్తుచేస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో విద్యార్థుల ఆందోళనలతోనే షేక్ హసీనా ప్రభుత్వం కుప్పకూలింది. ఈ ఏడాది నేపాల్‌లోనూ విద్యార్థి ఉద్యమ తీవ్రతకు కేపీ ఓలీ సర్కారు రాజీనామా చేయాల్సి వచ్చింది. ప్రస్తుతం పీఓకేలో యువత పెద్ద ఎత్తున రోడ్లపైకి రావడం షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి కొత్త తలనొప్పిగా మారింది. ఇప్పటికే ప్రధాని షరీఫ్, ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌లపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ ఆందోళనలు ఎలాంటి మలుపు తీసుకుంటాయోనన్న ఆసక్తి నెలకొంది.

## రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ఒక మహిళ స్వేచ్ఛగా ఆయనను ప్రశ్నించింది

తన తండ్రి రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ప్రజలందరికీ అందుబాటులో ఉండేవారని, ఆయనను నేరుగా ప్రశ్నించే స్వేచ్ఛ ఉండేదని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ అన్నారు. బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, తనకు పది, పన్నెండేళ్ల వయస్సు ఉన్నప్పుడు అమేథిలో ఒక మహిళ తన తండ్రిని నిలదీసిందని గుర్తు చేసుకున్నారు. ప్రధానమంత్రి అయ్యాక తమకు కుళాయి ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారని, మీరు ఇంకా దానిని అమలు చేయలేదని, కాబట్టి మీకు ఓటు వేయబోమని ఒక మహిళ నిలదీసిందని తెలిపారు. ఒక దేశ ప్రధానమంత్రితో ఒక గ్రామ మహిళ అలా మాట్లాడారని అన్నారు. రాజీవ్ గాంధీతో అలా మాట్లాడుతున్నందుకు ఆమె ఏమాత్రం భయపడలేదని అన్నారు. కానీ ఈ రోజు ప్రతి ఒక్కరు భయపడాల్సి

వస్తోందని విమర్శించారు. ప్రస్తుతం ప్రజలు హక్కుల గురించి మాట్లాడితే పోలీసులు కొట్టే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. అవసరమైతే అధికారులు మీ నోరు కూడా మూయిస్తారని, కానీ ఆ రోజుల్లో అలా లేదని పేర్కొన్నారు. మన దేశ రాజకీయాలకు మహాత్మాగాంధీ పునాది వేశారని, అందులో ప్రజలే సుప్రీం అని వెల్లడించారు. బీహార్ ఎన్నికలు ఎలాంటి అవకతవకలు లేకుండా జరిగితే ఎన్డీయే అధికారాన్ని కోల్పోతుందని జోస్యం చెప్పారు. బీహార్‌లో 65 లక్షల ఓటర్లను తొలగించారని ఆరోపించారు. హర్యానాలో 25 లక్షల నకిలీ ఓట్లను అదనంగా జోడించారని విమర్శించారు.

## రైనా, ధావన్‌కు ఈడీ బిగ్ షాక్.. రూ. 11 కోట్ల ఆస్తులు జప్తు

- మొదటి పేజి తరువాయి

పేరు మీద ఉన్న రూ. 6.64 కోట్ల విలువైన మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు, శిఖర్ ధావన్‌కు చెందిన రూ. 4.5 కోట్ల విలువైన స్థిరాస్తి ఉన్నాయని వివరించారు. దేశంలోని పలు రాష్ట్రాల పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ ఈ కేసును దర్యాప్తు చేస్తోంది. 1%ఇదీవ్% అనుబంధ సంస్థలను ప్రమోట్ చేసేందుకు రైనా, ధవన్‌లు విదేశీ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నారని ఈడీ దర్యాప్తులో తేలింది. ఈ ప్రమోషన్ల కోసం వారికి అందిన చెల్లింపులను, వాటి అక్రమ మూలాలను దాచిపెట్టేందుకు క్లిష్టమైన విదేశీ లావాదేవీల ద్వారా మళ్లించినట్లు అధికారులు గుర్తించారు. ఈ సొమ్మును బెట్టింగ్ కార్యకలాపాల ద్వారా వచ్చిన అక్రమ ఆదాయంగా పరిగణిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ దర్యాప్తులో భాగంగా 1xBet దేశవ్యాప్తంగా 6,000కు పైగా అకౌంట్ల ద్వారా భారీ నెట్‌వర్క్‌ను నడుపుతున్నట్లు ఈడీ కనుగొంది. వినియోగదారుల నుంచి సేకరించిన నిధులను సరైన కేవైసీ లేకుండా పలు పేమెంట్ గేట్‌వేల ద్వారా మళ్లించి, నిధుల మూలాలను మరుగుపరిచినట్లు వెల్లడైంది. నాలుగు పేమెంట్ గేట్‌వేలపై జరిపిన సోదాల్లో కీలక పత్రాలను స్వాధీనం చేసుకుని, 60 బ్యాంకు ఖాతాల్లోని రూ. 4 కోట్లకు పైగా నిధులను ఫ్రీజ్ చేశారు. ఈ కేసులో ఇప్పటివరకు రూ. 1,000 కోట్లకు పైగా మనీ లాండరింగ్ జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఈడీ కీలక సూచనలు చేసింది. ఆన్‌లైన్ బెట్టింగ్, జూదం పథకాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. సున్నితమైన బ్యాంక్ ఖాతా వివరాలను గుర్తుతెలియని సంస్థలతో పంచుకోవద్దని కోరింది. ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు సహకరించినట్లు తేలితే మనీ లాండరింగ్ నిరోధక చట్టం (%్రామీూా%) కింద ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని ఈడీ అధికారులు తెలిపారు.

## బానిసత్వం కన్నా మరణమే మేలు.. లొంగే ప్రసక్తే లేదు

- మొదటి పేజి తరువాయి

గతంలో ఎన్నడూ చూడని స్థాయిలో ఉందని, అధికార దాహంతో కళ్లుమూసుకుపోయిన ఆయన దాని కోసం ఎంతకైనా తెగిస్తారని దుయ్యబట్టారు. మే 9, నవంబర్ 26 మురిడ్కే ఘటనలను ప్రస్తావిస్తూ.. ఇవి అధికార దుర్వినియోగానికి స్పష్టమైన ఉదాహరణలని ఇమ్రాన్ ఖాన్ విమర్శించారు. పోలీసులు, భద్రతా సిబ్బంది తమ పార్టీ (పీటీఐ) కార్యకర్తలను హత్య చేశారని ఆరోపించారు. "నిరాయుధులైన పౌరులపై విచక్షణారహితంగా కాల్పులు జరపడం ఏ నాగరిక సమాజంలోనూ ఊహించలేం. మహిళలపై ఇంతటి క్రూరత్వం గతంలో ఎన్నడూ చూడలేదు" అని ఆయన పేర్కొన్నారు.

తన భార్య బుష్రా బీబీని ఏకాంత నిర్బంధంలో ఉంచి అసీమ్ మునీర్ వేధిస్తున్నారని ఇమ్రాన్ ఆరోపించారు. "బానిసత్వంలో బతకడం కన్నా మరణమే మేలు. అసిమ్ మునీర్ నాపై, నా భార్యపై అన్ని రకాల అన్యాయాలకు పాల్పడుతున్నారు. ఏ రాజకీయ నాయకుడి కుటుంబం కూడా ఇంతటి క్రూరత్వాన్ని ఎదుర్కోలేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. "ఆయన ఎన్ని చేసినా సరే, నేను తలవంచను, లొంగిపోను అని మరోసారి స్పష్టం చేయాలనుకుంటున్నాను" అని తేల్చి చెప్పారు.

**షెహబాజ్‌తో చర్చలు లేవు**

ప్రస్తుత ప్రభుత్వంతో సయోధ్యకు వెళ్లే ప్రసక్తే లేదని ఇమ్రాన్ ఖాన్ స్పష్టం చేశారు.

షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలోని కీలుబొమ్మ ప్రభుత్వంతో గానీ, సైనిక నాయకత్వంతో గానీ తమ పార్టీ చర్చలు జరపదని అన్నారు. "సమాధానం చెప్పే ముందు అనుమతి తీసుకునే ప్రధాని ఉన్న కీలుబొమ్మ ప్రభుత్వంతో మాట్లాడటం వృథా" అని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో చర్చలకు ప్రయత్నించిన ప్రతిసారీ అణచివేత మరింత పెరిగిందని, అందువల్ల చర్చలు అర్థరహితమని ఆయన పేర్కొన్నారు.

## బీహార్‌లో ముగిసిన తొలి విడత పోలింగ్..

దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ ముగిసింది. సాయంత్రం 5 గంటల సమయానికి 60.13 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. మొత్తం 243 అసెంబ్లీ స్థానాలున్న బీహార్‌లో, తొలి దశలో భాగంగా 121 నియోజకవర్గాలకు గురువారం ఎన్నికలు జరిగాయి. మిగిలిన స్థానాలకు నవంబర్ 11న పోలింగ్ నిర్వహించి, ఈ నెల 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

**డిప్యూటీ సీఎం కారుపై దాడికి యత్నం**

తొలి విడత పోలింగ్ ప్రక్రియ దాదాపు ప్రశాంతంగానే ముగిసినప్పటికీ, లఖిసరాయ్ నియోజకవర్గంలో మాత్రం ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇక్కడ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీహార్ డిప్యూటీ సీఎం విజయ్ కుమార్ సిన్హాకు చేదు అనుభవం ఎదురైంది. ఆయన ప్రయాణిస్తున్న కారుపై కొందరు వ్యక్తులు దాడికి యత్నించారు.

లఖిసరాయ్‌లోని పలు పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శిస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. కొందరు వ్యక్తులు ఆయన కాన్వాయ్‌ను అడ్డుకునే ప్రయత్నం చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనంపై చెప్పులు, పేడ విసిరి, 'ముర్దాబాద్' అంటూ నినాదాలు చేశారు. దీంతో ఆయన వాహనం ముందుకు కదలలేని పరిస్థితి ఏర్పడింది. ఈ ఒక్క ఘటన మినహా రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు అధికారులు తెలిపారు.

## గతంలో మద్యం లేదా డ్రగ్స్‌తో జరిగే పని.. ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌తో జరుగుతోంది

- మొదటి పేజి తరువాయి

మత్తు'గా ఆయన అభివర్ణించారు. గురువారం బీహార్‌లోని పూర్ణియాలో జరిగిన భారీ బహిరంగ సభలో రాహుల్ ప్రసంగించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. "మీ ప్రధానమంత్రి ఇక్కడికి వచ్చి మీకు 21వ శతాబ్దపు మత్తును ఇచ్చారని చెప్పారు. గతంలో మద్యం లేదా డ్రగ్స్‌తో జరిగే పని, ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌తో జరుగుతోంది. యువత 24 గంటలూ రీల్స్ చూస్తూనే ఉన్నారు" అని అన్నారు. సభకు హాజరైన వారిని ఉద్దేశించి, "ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌తో మీ జేబుల్లోకి ఎంత డబ్బు వచ్చింది? మీకు ఉద్యోగాలు కావాలా? లేక ఇన్‌స్టాగ్రామ్ కావాలా?" అని సూటిగా ప్రశ్నించారు. ప్రధాని మోదీ భారత యువత ఉపాధిని లాక్కొని, దాన్ని చైనా యువతకు అప్పగించారని రాహుల్ ఆరోపించారు. "ఆయన మీ ఉపాధిని తీసివేసి చైనాకు ఇచ్చానని మీకు చెప్పరు. బీహార్ యువతను కార్మికులుగా మార్చేశారు" అని విమర్శించారు. మోదీ ప్రభుత్వంలో బీహార్ యువత ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వస్తోందని, అదే సమయంలో కొద్దిమంది బడా పారిశ్రామికవేత్తలు మాత్రమే లబ్ధి పొందుతున్నారని ధ్వజమెత్తారు. బీహార్ సీఎం నితీశ్ కుమార్ పై కూడా రాహుల్ విమర్శలు గుప్పించారు. ఆయన "రిమోట్ కంట్రోల్" ప్రధాని మోదీ చేతిలో ఉందని ఎద్దేవా చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. "ఓట్ల దొంగతనాన్ని ప్రతిఘటించాలని, రాజ్యాంగాన్ని కాపాడాలని" యువ ఓటర్లకు ఆయన పిలుపునిచ్చారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఉద్యోగాల కల్పన, విశ్వవిద్యాలయాల నిర్మాణం, ప్రపంచ స్థాయి నలందా విశ్వవిద్యాలయాన్ని పునరుద్ధరించి బీహార్ విద్యా వైభవాన్ని తిరిగి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. "మేము మీ జేబుల్లో డబ్బు పెట్టాలనుకుంటున్నాం, బిలియనీర్ల జేబుల్లో కాదు" అని రాహుల్ స్పష్టం చేశారు. తమ మహాఘట్‌బంధన్ ప్రభుత్వం పేదలు, బడుగు బలహీన వర్గాలు, కార్మికుల కోసం పనిచేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.

## టెక్నాలజీ వాడితే ప్రమాదాలు అరికట్టవచ్చు

- మొదటి పేజి తరువాయి

ప్రభుత్వాల బాధ్యత అని చంద్రబాబు అన్నారు. ఇందుకోసం పటిష్టమైన రెగ్యులేటరీ అథారిటీ, స్పష్టమైన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (%ూ్రా%) ఉండాలని నొక్కిచెప్పారు. ప్రమాదాల్లో ఎక్కువగా నిరుపేదలే ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## ఏపీ నకిలీ మద్యం కేసు.. నిందితుల బెయిల్ పిటిషన్ పై విచారణ వాయిదా

- మొదటి పేజి తరువాయి

ఈ కేసులో నిందితులుగా ఉన్న జనార్ధన రావు, జగన్మోహన రావు, ప్రదీప్, రవి, శ్రీనివాస రెడ్డి, కళ్యాణ్, శ్రీనివాస రావు, సతీశ్ కుమార్‌తో పాటు మరొకరు తమకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయమూర్తి, ఇరు పక్షాల వాదనలను విన్నారు. అనంతరం, నిందితుల బెయిల్ పిటిషన్లపై వెంటనే కౌంటర్ దాఖలు చేయాలని భవానీపురం ఎక్సైజ్ పోలీసులను న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం నిందితులంతా నెల్లూరు కేంద్ర కారాగారంతో పాటు విజయవాడ జిల్లా జైలులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. దీంతో వారి బెయిల్‌పై ఉత్కంఠ కొనసాగుతోంది.

## విశాఖ నుంచి జయపుర వెళ్తున్న ఆర్టీసీ బస్సు దగ్ధం

- మొదటి పేజి తరువాయి

పొగలు రావడంతో డ్రైవర్ అప్రమత్తమై బస్సు నిలిపివేశారు. దీంతో ప్రయాణికులు దిగిపోవడంతో ప్రాణనష్టం తప్పింది. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలార్పారు

**ఘటనపై మంత్రి సంధ్యారాణి ఆరా**

బస్సు ప్రమాదంపై అధికారులను అడిగి మంత్రి సంధ్యారాణి వివరాలు తెలుసుకున్నారు. ప్రమాద విషయం తెలియగానే ఆమె ఘటనాస్థలికి అగ్నిమాపక వాహనాన్ని పంపారు. ఘటనపై విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదించాలని ఆమె ఆదేశించారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని మంత్రికి అధికారులు తెలిపారు.

**ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదు: మంత్రి అచ్చెన్నాయుడు**

ఆర్టీసీ బస్సు దగ్ధం ఘటనపై మంత్రి అచ్చెన్నాయుడు ఆరా తీశారు. ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. బస్సు దగ్ధం ఘటనలో ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగలేదని మంత్రికి ఎస్పీ వివరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు ఆదేశించారు. రవాణా శాఖ, ఆర్టీసీ సంయుక్తంగా డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

## మేం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటుంటే.. వైసీపీ 'కావాలి బ్రో' అంటోంది

- మొదటి పేజి తరువాయి

అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారు" అని హోంమంత్రి అనిత మండిపడ్డారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఈ క్రమంలోనే 'ఈగల్' వ్యవస్థను పటిష్ఠం చేశామని తెలిపారు. ఈ బృందాల పనితీరు వల్లే విశాఖ వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డి డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డాడని ఆమె వెల్లడించారు. యూనివర్సిటీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని కొండారెడ్డి డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడని, యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాడని ఆరోపించారు. ఇంతటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న కొండారెడ్డిని జగన్ ఎందుకు పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదని ఆమె సూటిగా ప్రశ్నించారు. "ఒక బాధ్యతాయుతమైన నాయకుడిగా జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదు? డ్రగ్స్ వాడే వారికి మీ పార్టీలో స్థానం కల్పిస్తారా?" అని ఆమె నిలదీశారు. తప్పు ఎవరు చేసినా, ఏ పార్టీకి చెందినవారైనా ఉపేక్షించేది లేదని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. డ్రగ్స్ వంటి మహమ్మారిని అరికట్టడంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని, రాజకీయాలకు అతీతంగా చర్యలు ఉంటాయని అన్నారు.

## ఈనెల 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ నెల 21న ఆమె స్వామివారి సేవలో పాల్గొంటారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆమె తిరుపతికి రానున్నారు. పర్యటనలో భాగంగా ఈ నెల 20న రాష్ట్రపతి ముందుగా తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకుంటారు. అనంతరం అక్కడి నుంచి తిరుమలకు చేరుకుంటారు. మరుసటి రోజు ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి మొదట శ్రీ వరాహస్వామి వారిని, ఆ తర్వాత శ్రీవారిని దర్శించుకుంటారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఈ మేరకు గురువారం తిరుమలలోని పద్మావతి విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీవీఎస్వో మురళీకృష్ణతో పాటు ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రత, వసతి, దర్శన ఏర్పాట్లపై వారు చర్చించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు అదనపు ఈవో సూచించారు.

# వంగూరులో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు

**ఏలూరు నవంబర్ 6 పెన్ పవర్:** దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం వంగూరు గ్రామపంచాయతీ పరిధిలో గురువారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నియోజకవర్గ శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ పర్యవేక్షించారు. గ్రామంలో రోడ్లపై పిచ్చి మొక్కలను తొలగించి డ్రైనేజీలలో సిల్ట్ ను తొలగించి, దోమలు వ్యాప్తి చెందకుండా రసాయనాలు జల్లించారు. గ్రామంలో రోడ్లపై పిచ్చి మొక్కలు లేకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని స్థానిక నాయకులకు స్థానిక నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సుంకర భాస్కరరావు, గోపిశెట్టి లక్ష్మీనారాయణ,సచివాలయం కార్యదర్శి సందీప్, సచివాలయం పారిశుధ్య కార్మికులు సిబ్బంది పాల్గొన్నారు.



పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# ప్రత్యేక సమగ్ర సవరణకు అధికారులు సిద్ధంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ షణ్మోహన్
- ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచనలు

**కాకినాడ, నవంబర్ 6 ,పెన్ పవర్:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై అధికారులు పూర్తి స్థాయి అవగాహన పెంపొందించుకొని సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదేశించారు.గురువారం రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ వెలగపూడి సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తన క్యాంపు కార్యాలయం నుండి హాజరయ్యారు.సీఈవో వివేక్ యాదవ్ ఈ సందర్భంగా ప్రజా ప్రాతినిధ్య చట్టం%-%1950లోని కీలక సెక్షన్లు, ఓటర్ల జాబితా సవరణ ప్రాధాన్యత, గత ఎస్ఐఆర్ అనుభవాలు, బూత్ లెవెల్ అధికారులు (బి ఎల్ ఓ లు), ఏజెంట్లు (బి ఎల్ ఏ లు), ఈఆర్వోలు, ఏఈఆర్వోలు పాత్ర, ఇంటింటి సందర్శన, ఎన్యూమరేషన్ ఫారాల పరిశీలన వంటి అంశాలపై వివరణ ఇచ్చారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం



కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వివిధ ఫారాల పరిష్కారం, ఎపిక్ కార్డుల జారీ, డేటా సరిదిద్దడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ ఎంవివి సత్యనారాయణ, కాకినాడ మునిసిపల్ కమిషనర్ కేపీ సుధాకర్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు, ఎన్నికల డీటీ ఎం.జగన్నాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# అంగన్వాడీల్లో పిల్లల పోషకాహార, వైద్య పరీక్షలపై దృష్టి సారించండి

**కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 6?:**జిల్లాలో తక్కువ బరువు, తగిన ఎత్తు లేకపోవడం, బలహీన స్థితి వంటి సమస్యలు ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు.

గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాల యంలో స్త్రీ –శిశు సంక్షేమ శాఖ, జిల్లా శిశు సంరక్షణ విభాగం, శిశు సంరక్షణ సంస్థల పనితీరుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ప్రమాద స్థితిలో ఉన్న చిన్నారులను గుర్తించాలని సూచించారు. వినికిడి లోపం, మాటలు రాకపోవడం, ఆటిజం వంటి సమస్యల ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే తగిన చికిత్సల ద్వారా తగ్గించవచ్చునన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు గుడ్లు, పాలు, పోషకాహారాలు సరఫరా ను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. వలస వెళ్తున్న గర్భిణీ స్త్రీల వివరాలను వైద్య ఆరోగ్య శాఖతో పంచుకోవాలన్నారు. ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన పథకంలోని పెండింగ్ కేసులను పరిష్కరించి అర్హులైన తల్లులకు నగదు చెల్లించాలన్నారు.104 వాహనాల వద్ద అంగన్వాడీ పిల్లలకు వైద్య పరీక్షలు చేయాలని ఆమె ఆదేశించారు. జిల్లాలో అనాథ శిశువులను శిశు సంక్షేమ గృహాలకు తరలించేలా ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. మిషన్ వాత్సల్య పథకం కింద అనాథ పిల్లలకు ప్రతి నెలా రూ.4,000 ఆర్థిక సహాయాన్ని విస్తృతంగా ప్రచార చర్యలు తీసుకో వాలని ఆమె సూచించారు. బాల్య వివాహాలు నిరోధించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి శ్రీమతి టి. శ్రీ దేవి లేడీ ఆర్గనైజర్ ఎ. రాజ్యలక్ష్మి ఇన్‌చార్జి జిల్లా శిశు సంరక్షణ అధికారి ఆర్. అనంత ప్రదీప్ బాలల రక్షణ అధికారి %-% జి. క్రాంతి లాల్, లీగల్ కమ్ ప్రొబేషన్ అధికారి ఎస్. శ్రీ గౌరీ, శిశు గృహ మేనేజర్ కె. సుమలత అడ్మిన్ జె. సౌజన్య, పిల్లల ఇల్లు సూపరింటెండెంట్ రోజా రాణి, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ సూపరింటెండెంట్ ఎం. నాగమణి, కెవి స్టేట్ హోమ్ సీనియర్ అసిస్టెంట్ కె. పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జనసేనలో చేరిన వైసిపి నాయకులు దాడి చిన్న బుజ్జి.

**కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన తుమ్మలపల్లి రమేష్.**





**కిర్లంపూడి, పెన్ పవర్ నవంబర్ 6:** కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామంలో వైసీపీ నుండి జనసేనలోకి భారీ చేరికలు జరిగాయి. వైసీపీ నాయకులు దాడి చిన్న బుజ్జి ఆధ్వర్యంలో జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ సమక్షంలో భారీగా జనసేన పార్టీలో చేరారు ముందుగా దాడి చిన్న బుజ్జికి తుమ్మలపల్లి రమేష్ జనసేన పార్టీ కండువా వేసి సాధారణంగా జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ గారు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమిలో ముందుకు సాగుతూ పార్టీని బలోపేతం చేసుకుంటూ ప్రజా సమస్య ల పరిష్కార దిశగా ముందుకు సాగుతామని ప్రసంగించారు. కిర్లంపూడిలో బలమైన దాడి చిన బుజ్జి పార్టీలోకి రావడం ఆనందంగా ఉందని, చిన్న బుజ్జి మిగతా జనసైనికులను కలుపుకుని కిర్లంపూడి మండలంలో జనసేన పార్టీని తిరుగులేని శక్తిగా నిలుపుతారని ఆశభావం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా చిన్న బుజ్జి మాట్లాడుతూ ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు ఆశయాలు నచ్చి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ నాయకత్వంలో పనిచేయడానికి మేము జనసేన పార్టీలోకి వచ్చామన్నారు. జనసేన పార్టీని 2029 ఎలక్షన్లో తిరుగులేని శక్తిగా మలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# తారకరామ నగర్‌లో రూ. 9.40 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 6:** నగరంలోని తారకరామ నగర్ ప్రాంతంలో మౌలిక వసతులకు ప్రాధాన్యం ఇస్తూ సీసీ రోడ్లు, డ్రెయిన్లు, పార్కుల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు రూ. 9 కోట్ల 40 లక్షల నిధులు కేటాయించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ, ప్రతి వార్డులో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. రూ. 65 లక్షలతో ప్రారంభమైన సీసీ రోడ్లతో పాటు, రూ. 3.80 కోట్ల విలువైన పనులు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. డ్రెయినేజీ వ్యవస్థ బలోపేతానికి రూ. 2.5 కోట్లతో డ్రెయినేజీ ల నిర్మాణం జరుగుతాయి అన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు హరిత రాజమహేంద్రవరం కార్యక్రమం కింద 30 పార్కులు అభివృద్ధి చేస్తుండగా, తారకరామ నగర్‌లో నాలుగు పార్కులను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనలో పట్టణ అభివృద్ధి శాఖ కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పిక్కి నాగేంద్ర, వై శ్రీను, వివిధ ఎండోమెంట్ కమిటీల సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం ఆవాస్ యోజన - 2.0 లో జిల్లాకు 757 గృహాలు మంజూరు

- హౌసింగ్ పీ డీ ఎన్. బుజ్జి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 6:**తూర్పుగోదావరి జిల్లాలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన – 2.0 (గ్రామీణ్, అర్బన్) పథకం క్రింద గృహాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలు జారీ చేసినట్లు జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్. బుజ్జి తెలిపారు.గురువారం జిల్లాలోని రాజమండ్రి , నిడదవోలు, కొవ్వూరు వివిధ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన – 2.0 పనులను పరిశీలించినట్లు ఆమె తెలిపారు.కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన మార్గదర్శకాల ప్రకారం గృహాలు నాణ్యతతో, సమయానికి పూర్తి కావడానికి పర్యవేక్షణ కొనసాగుతోందని చెప్పారు. జిల్లా పరిధిలోని నగరపాలక సంస్థ, నిడదవోలు, కొవ్వూరు పురపాలక సంఘాలకు మొత్తం 757 గృహాలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఒక్కో ఇంటి యూనిట్ విలువను రూ.2.50 లక్షలుగా నిర్ణయించి, అందులో కేంద్ర ప్రభుత్వం రూ.1.50 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.1.00 లక్ష చొప్పున వాటా సొమ్ములు చెల్లించనున్నట్లు బుజ్జి వివరించారు. పథకం క్రింద గృహ నిర్మాణం నాణ్యత, సమర్థత, పారదర్శకతను నిర్ధారించేందుకు ఐదు దశల సాంకేతిక తనిఖీ విధానం అమలు చేస్తున్నట్లు ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్. బుజ్జి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంజినీరింగ్ అసిస్టెంట్, పట్టణ ప్రాంతాల్లో వార్డు ఏమెనిటీ సెక్రటరీ ప్రాథమిక తనిఖీ నిర్వహించి, తమ లాగిన్‌లో ఆమోదం తెలపాలి.ఆమోదిత జాబితా అసిస్టెంట్ ఇంజనీర్ లాగిన్‌కు పంపి, రెండవ స్థాయి పరిశీలన జరగాలి.బితదుపరి డెప్యూటీ ఇంజనీర్ లాగిన్‌లో 30 శాతం ఇళ్లను క్షేత్ర స్థాయిలోను, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లాగిన్‌లోకి పంపిన జాబితాలో 15 శాతం ఇళ్ల నిర్మాణం ప్రత్యక్షంగా తనిఖీ చేయాలి. చివరగా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లాగిన్‌లో ఉన్న జాబితాలో 5 శాతం ఇళ్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి తుది ధృవీకరణ ఇవ్వాలి. ఈ ఐదు దశల్లో తనిఖీ పూర్తయిన తర్వాత మాత్రమే గృహాల బిల్లులు ఆమోదించి చెల్లింపులు జరుపుతారని పీడీ ఎన్. బుజ్జి తెలిపారు.



# గ్రామాల్లో పన్ను బకాయిలు, పారిశుద్ధ్యం పై దృష్టి సారించాలి

**రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 6:**గ్రామాల్లో పన్నుల బకాయిలు వసూలు చేసేందుకు, పారిశుద్ధ్యం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, విధిగా తనిఖీ చేయాలని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. గురువారం గోరంట్ల కార్యాలయం నందు ఎంపీపీ వెలుగుబంటి సత్య ప్రసాద్ ఎంపీడీవో కే రమేష్, కడియం మండలం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల పంచాయితీల వారిగా వసూలు చేయవలసిన బకాయిల వివరాలు, ఖర్చులు, ఇతర అంశాలపై సమీక్ష జరిపారు. కడియం మండలంలో పంచాయితీల్లో వసూలు చేయవలసిన బకాయిలు పెద్ద మొత్తంలో ఉన్నాయని, అధికారులు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెల జీతాలు సక్రమంగా సమయానికి అందించాలని తెలిపారు. కడియం మండలంలోని గ్రామాల్లో ఇప్పటివరకు వేసిన సిసి రోడ్లు, డ్రైనేజీలు వాటికి చెల్లించిన బిల్లులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో అత్యవసరంగా పూర్తి చేయవలసిన పనులకు అంచనాలు సిద్ధం చేయాలని, ప్రజల అభీష్టం మేరకు రోడ్లు, డ్రైనేజీలు పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. త్రాగునీరు సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఎం.పీ.పీ ప్రసాద్, ఎంపీడీవో కే.రమేష్ అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు తెలిపారు.

# గిరిజనుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు





* ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ రాజ్

**మారేడుమిల్లి/రంపచోడవరం, పెన్ పవర్ ,నవంబర్ 6 :-** బిర్సా ముండా 150 వ జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని ఈ ప్రాంత గిరిజనులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు గిరిజనుల కోసం ఏర్పాటు చేయడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. గురువారం మారేడుమిల్లి మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ప్రజా ప్రతినిధులతో, వివిధ శాఖలకు సంబంధించిన ఇంజనీర్లతో, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో, మహిళా సంఘాల సభ్యులతో, అంగన్వాడి టీచర్లతో, వివిధ గిరిజన తెగలకు సంబంధించిన గిరిజనులతో, ఉపాధి హామీ పథకం తో, వెలుగు ఏపిఎం తో, బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకొని ఈ నెల ఒకటో తారీకు నుండి ఈనెల 15వ తారీకు వరకు ఉత్సవాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. దేశంలోని గిరిజనులకు గిరిజన హక్కుల కోసం, భూముల హక్కుల ఏర్పాటు కోసం బిర్సా ముండా ఎంతగానో కృషి చేశారని అందుకు ప్రతి గిరిజనుడు బిర్సా ముండా ను గుర్తుపెట్టుకునే బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. పీఎం జన్మన్ , ఆది కర్మయోగి, జూగా కార్యక్రమాల ద్వారా మారుమూల గ్రామాలలో గిరిజనులకు అభివృద్ధి ఫలాలు అందే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలు వివిధ రకాలైన పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని ఆయన అన్నారు. గృహాలు లేని నిరుపేద గిరిజనులకు సర్వే చేసి గృహాలు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ద్వారా అంగన్వాడి కేంద్రాలు, రోడ్లు, త్రాగునీరు, తధితరవి ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ ప్రాంత గిరిజనులు భారత దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారిపై పోరాటం చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ ప్రాంత గిరిజనులు సంస్కృతిక సాంప్రదాయాలు పాటించు ఈ ప్రాంత అభివృద్ధికి అందరు కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన అన్నారు. రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ మాట్లాడుతూ గిరిజనుల కోసం బిర్సా ముండా అనేక ఉద్యమాలతో గిరిజనులకు కావలసిన హక్కులపై పోరాటం చేయడం జరిగిందని ఆయన అన్నారు. గిరిజనుల హక్కుల కోసం శాంతియుతంగా పరిష్కరించుకోవచ్చని ఆయన అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగంపరచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు.అదేవిధంగా ఈ కార్యాక్రమలపై ప్రజలకు అవగాహన కలిగించే విదంగా విభూతి బ్రదర్స్ వారిచే బుర్ర కథ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ సార్ల లలిత, జడ్పిటిసి గొర్లె బాలాజీ బాబు, వైస్ ఎంపీపీ లక్కొండ రవికుమార్, తహసిల్దార్ పి.బాలాజీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, ఎంపీడీవో కిషోర్ కుమార్, కూటమి నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు,డీఈలు చైతన్య, పి. వెంకటరమణ,వెలుగు ఏపీయం దుర్గాప్రసాద్, మహిళా సంఘాలు, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు

## టూరిజం ద్వారా ఆర్థిక అభివృద్ధి

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ రాజ్



**మారేడుమిల్లి/ రంపచోడవరం, పెన్ పవర్, నవంబర్ 6 :** ఈ ప్రాంత గిరిజనులు టూరిజం శాఖ ద్వారా అభివృద్ధి చెందే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. గురువారం మారేడుమిల్లి మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా టూరిజం శాఖ అధికారులతో, ప్రజా ప్రతినిధులతో, వివిధ శాఖలకు సంబంధించిన ఇంజనీరింగ్ అధికారులతో, మహిళా సంఘాల సభ్యులతో, అంగన్ వాడి టీచర్లతో, తహసిల్దారుతో, ఎంపీడీవోతో గిరిజన తెగలతో టూరిజం శాఖ ద్వారా హెూమ్ స్టే అభివృద్ధి చెందే విధంగా ప్రాజెక్ట్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ మారేడుమిల్లి అడవి ప్రాంతం అయినందున టూరిజం పరంగా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలో ఎక్కడైనా రెండు మూడు గదుల గృహములు ఉన్నవారు హెూమ్ స్టే ఏర్పరచుకున్న వారికి రుణాలు మంజూరు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా తగు చర్యలు చేపట్టడడం జరుగుతుందని ఆయన అన్నారు. హెూమ్ స్టే ఏర్పరచుకునేవారు తప్పనిసరిగా గ్రామ సచివాలయాలలో గాని, ఎంపీడీవో కార్యాలయములోగాని తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన అన్నారు. హెూమ్ స్టే ఏర్పరచుకున్న వారికి ఇళ్లలో వాడుతున్న కరెంట్ బిల్లుల మాదిరిగానే ప్రతి నెల కరెంట్ బిల్లు వస్తుందని ఆయన అన్నారు. మహిళా సంఘాల ద్వారా కూడా హెూమ్ స్టే ఏర్పాటు చేసుకున్న వారికి వెలుగు ద్వారా కూడా రుణాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. హెూమ్ స్టే లు ఏర్పాటు కొరకు ఇప్పటివరకు 59 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన అన్నారు. హెూమ్ స్టేలు ఏర్పాటు చేసుకునే వారు తప్పనిసరిగా, సీసీ కెమెరాలు, నెట్వర్క్ ఉంటే మంచిదని ఆయన అన్నారు.రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అడవి ఎక్కువనందున మైదాన ప్రాంతాల నుండి ఎక్కువగా పర్యటకులు వస్తారని అదేవిధంగా పర్యటకులకు హెూమ్ స్టేలలో ఉండటానికి ఎక్కువగా ఇష్టపడతారని అదేవిధంగా హెూమ్ స్టేలలో ఉన్నవారికి ఇళ్లల్లో చేసిన వంటకాలు ఎక్కువగా ఇష్టపడతారని ఆయన అన్నారు. టూరిస్ట్ లకు బయట రెస్టారెంట్లలో ఎక్కువ రేట్లు తీసుకుంటారని అదేవిధంగా హెూం స్టేల లో ఉన్నవారికి ఖర్చు తగ్గుతుందని అదేవిధంగా భద్రత కూడా ఉంటుందని ఆయన అన్నారు. హెూమ్ స్టైల్ ఏర్పాటు చేసుకున్న వారు మీకు నచ్చిన వారికి అద్దెకివ్వవచ్చని ఆయన అన్నారు. హెూమ్ స్టే లు ఏర్పాటు చేసేవారు అద్దెకిచ్చే రూములలో మంచి పరి శుభ్రంగా ఉంచాలని ఆయన అన్నారు. ఏమైనా సమస్యలు ఎడల మా దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. హెూం స్టేలు ఏర్పాట్లు బినామీలు లేకుండా ఈ ప్రాంత గిరిజనులకు మాత్రమే అనుమతించాలని గిరిజనులు ప్రాజెక్ట్ అధికారి వారి దృష్టికి తీసుకురావడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ సార్ల లలిత, జడ్పిటిసి గొర్లె .బాలాజీ బాబు, వైస్ ఎంపీపీ ఎల్ రవికుమార్, టూరిజం శాఖ నోడల్ అధికారి ప్రసన్న లక్ష్మి, అల్లూరి సీతారామరాజు జిల్లా టూరిజం అధికారి దాసు, తహసిల్దార్ పి.బాలాజీ, ఎంపీడీవో కిషోర్ కుమార్, మేనేజర్ రాజ్యలక్ష్మి, ఈ ఈ రవికుమార్, డి ఈ లు చైతన్య,సర్పంచులు పి వెంకటరమణ, ఏపీఎం దుర్గాప్రసాద్, ఉపాది హామీ పథకం ఏపీవో మణి కుమారి, కూటమి నాయకులు, పల్లాల రాజ్ కుమార్ రెడ్డి,అంగన్వాడీ టీచర్లు, మహిళా సంఘాలు, గిరిజన ప్రజా ప్రతినిధులు, గిరిజనులు, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి మంగళాశాసనాలతో

## “ఉచిత కార్తీక పౌర్ణమి మెడిసిన్ పంపిణీ.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 06.** శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి మంగళాశాసనాలతో “ఉచిత కార్తీక పౌర్ణమి మెడిసిన్ ప్రత్యేకంగా చిన్న జీయర్ స్వామి వారి ఆయుర్వేద కేంద్రంలో ప్రత్యేక పద్ధతులతో కార్తీక పౌర్ణమి మెడిసిన్ ని తయారు చేయించి... ఈ మెడిసిన్ ని తీసుకునే వ్యక్తులకు ఉబ్బసము, జలుబు దగ్గు, రొంప, చర్మవ్యాధుల అలర్జీలు, గుండెకు ,లివరికి, ఊపిరితిత్తులకు సంబంధించిన, థైరాయిడ్ గ్రంధి ఇలాంటి రుగ్మతను తొలగించి మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించే కార్తీక పౌర్ణమి మెడిసిన్ను తాడేపల్లిగూడెం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయం నందు తాడేపల్లిగూడెం వికాస తరంగిణి ఆధ్వర్యంలో సాయంత్రం 8 గంటలకు సహస్ర దిపాలంకరణ సేవ., శ్రీ స్వామివారికి ఊంజల సేవ.తదుపరి 11 గంటలకు ఉచిత కార్తీక పౌర్ణమి మెడిసిన్ ను శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద ప్రత్యక్షంగా 530 మందికి మందు అందించడం జరిగింది పరోక్షంగా రాలేని వారి ఇంటికి 600 మందికి పంపించడం జరిగింది.

ఈ కార్యక్రమ నిర్వహణ ఉమ్మడి గోదావరి జిల్లాల వికాస తరంగణి కోఆర్డినేటర్,
శ్రీమాన్. పి ఆర్ కె కుమార్, శ్రీమతి పి రాధ,
శ్రీమాన్ అడ్డగర్ల మురళీకృష్ణ . శ్రీమతి అడ్డగర్ల తులసి,
శ్రీమాన్ లక్కింశట్టి సుబ్రమణ్యం
శ్రీమాన్ రాంబాబు,శ్రీమాన్ పి రఘు వీర్ కుమార్ , శ్రీ లక్ష్మీనరసింహస్వామి, పాతూరు, తాడేపల్లిగూడెం,
ఆలయ కమిటీ చైర్మన్ శ్రీమాన్. దుసనపూడి రమేష్, శ్రీమాన్ పోప్పుల కుమార్ స్వామి,శ్రీమాన్ గట్టు నాగేంద్ర,
శ్రీలక్ష్మీ నరసింహ స్వామి మహిళా సత్సంగ్ సత్సంగ సభ్యులు అగ్నిహెూతరం రుక్నమ్మ,
సత్యవతి, కృష్ణవేణి
ఆలయ అర్చకులు అగ్నిహెూతరం సుందర్ రామానుజాచార్యులు ఆలయ ఈవో ఆధ్వర్యంలో అద్భుతంగా నిర్వహించరు.

## ఆశ్రమ బాలుర పాఠశాలలో బిర్సా ముండా జయంతి సందర్భంగా క్రీడా,సాంస్కృతిక పోటీలు..



**అడ్డతీగల,పెన్ పవర్, నవంబర్06:** అడ్డతీగల మండలం పరిధిలోని ఆశ్రమ బాలుర పాఠశాలలో గురువారం జార?ండ్‌కు చెందిన గొప్ప గిరిజన నాయకుడు, బిర్సా ముండా జయంతిని పురస్కరించుకొని క్రీడా, సాంస్కృతిక పోటీలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కబడ్డీ పోటీలకు ఎంఈఓ %–××% శ్రీనివాస్ రిబ్బన్ కటింగు తో ప్రారంభించారు. వాలీబాల్ పోటీలను ఆశ్రమ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఆనంద్ బాబు ప్రారంభించి విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వాలీబాల్, కబడ్డీ, జావెలిన్ త్రో, ఆర్చరీ, వ్యాసరచన, ప్రసంగం, చిత్రలేఖనం వంటి అనేక పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ఏంటిడబ్ల్యుఓ

కె. కృష్ణమోహన్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, బిర్సా ముండా పోరాటం, గిరిజన హక్కుల కోసం చేసిన సేవలు, ధైర్యసాహసాలు మరియు నాయకత్వ గుణాల గురించి విశదీకరించారు. ఆయన జీవితం నుండి ప్రేరణ పొంది క్రీడలలోనూ, చదువులోనూ ముందంజ వేయాలని విద్యార్థులకు సూచించారు.

అథ్లెట్లలో క్రీడాస్ఫూర్తి, శారీరక దృఢత్వం, టీమ్ వర్క్ వంటి విలువలను అలవర్చుకోవాలని అతిథులు ఆకాంక్షించారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి, విద్యార్థుల్లో పోటీస్ఫూర్తి, దేశభక్తి, గిరిజన గౌరవ భావాలు మరింత బలపడ్డాయి.

అడ్డతీగల, రాజవొమ్మంగి, గంగవరం, వై. రామవరం4 మండలాల ఆశ్రమ బాలురు, ఆశ్రమ బాలికలు, ఏ పి టి డబ్ల్యూ ఎస్ మరియు ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలల నుండి మొత్తం 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో తమ ప్రతిభను చాటిన క్రీడాకారులని రంపచోడవరం, మసిరిమిల్లి ఆశ్రమ బాలుర పాఠశాలలో పాల్గొంటారు అని అడ్డతీగల ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు .ఈ కార్యక్రమంలో స్థానిక పీడీలు పిఈటిలు మొత్తం 25 మంది ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సేవలందించారు ఎంఈఓ శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో పి.డిలు కృష్ణారావు , తిరుపతి , చిన్నారావు , సృజన్ , రాంబాబు , సురేశ్ , నర్సన్న , ధర్మరాజు , మగయ్యమ్మ , రత్నం , చిన్నపాప , వల్లిరెడ్డి , కన్నారావు , మల్లేష్ , మంగిరెడ్డి , అమీర్ సుహైల్ పాల్గొన్నారు.

## వంట నౌకరీకి ఇచ్చిన భూమిని స్వాధీనం చేసుకున్న వాడపల్లి దేవస్థానం





**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 6:** డా.బీ.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో ఉన్న శ్రీ భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయానికి చెందిన భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు దేవాదాయ అధికారులు తెలిపారు.

ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు వివరాల ప్రకారం ౦ గతంలో వంట నౌకరీ కోసం వాడపల్లి గ్రామంలో సర్వే నంబర్ 27/2లో 2 ఎకరాలు 60 సెంట్లు, సర్వే నంబర్ 48/4%బూ%లో 4 ఎకరాలు 61 సెంట్ల భూమిని ఇవ్వడం జరిగింది. అయితే, ఆ వ్యక్తులు వంట నౌకరీ విధులను సక్రమంగా నిర్వర్తించకపోవడంతో, సి.సి.ఎల్.ఏ ఉత్తర్వుల మేరకు, గౌరవ హైకోర్టు తీర్పు ప్రకారం, దేవస్థానం అధికారులు భూములను తిరిగి స్వాధీనం చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ వి.సత్యనారాయణ, మండల రెవెన్యూ అధికారులు, పోలీసు సిబ్బంది, ఆలయ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొమ్ముగూడెం నెలో 4వ రోజు NSS ప్రత్యేక శిబిర కార్యక్రమాలు





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 06.** కొమ్ముగూడెం గ్రామంలో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం నాలుగవ రోజు పర్యావరణ సంరక్షణ, విద్యాభివృద్ధి, ఆరోగ్య అవగాహన అంశాలపై వివిధ కార్యక్రమాలతో అర్థవంతంగా కొనసాగింది.వృక్షారోపణ కార్యక్రమం మరియు మొక్కల పంపిణీ నిర్వహించరు.పర్యావరణ పరిరక్షణకు, గ్రామం హరిత వాతావరణంగా మార్చేందుకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చురుకుగా పాల్గొన్నారు. అలాగే, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు పర్యావరణహిత జూట్ బ్యాగులను గ్రామస్తులకు పంపిణీ చేశారు.తదుపరి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జెడ్పీహెచ్ పాఠశాల, కొమ్ముగూడెం విద్యార్థులకు సాహిత్య కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులలో సృజనాత్మకత, భాషా నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు సాగాయి. విజేతలకు బహుమతులు మరియు బహుమానాలు అందజేశారు.

ఏ.బి.ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సి.పి.ఆర్ (%ఋుతీఎఱశీ ూబశ్రీఎశీఋుతీఎ =వంబంఎౌఙ్ఖఱశీఅ%) పై జీవరక్షణ అవగాహన కార్యక్రమం కూడా నిర్వహించి అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షణ పద్ధతులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ శ్రీ వలవల బాబ్జి, తాడేపల్లిగూడెం రూరల్ టిడిపి అధ్యక్షులు పరిమి రవికుమార్, సర్పంచ్ శ్రీమతి తాడేపల్లి బేబి, పంచాయతీ కార్యదర్శి శ్రీమతి వాణి, మాజీ సర్పంచ్ సుర్పాని వెంకటరావు, మరియు ఏ.బి.ఎఫ్ వ్యవస్థాపకురాలు ఉషాకిరణ్, ఇంచార్జి హెడ్ మాస్టర్ అనురాధ, గ్రామ పెద్దలు అబ్బిన గోపాల కృష్ణ, తాడేపల్లి శ్రీను పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ షేక్ సల్మాన్ బాషా సమన్వయం చేశారు.



## విధులలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు అడ్డతీగల ఎంపీడీవో కుమార్...



**అడ్డతీగల,పెన్ పవర్, నవంబర్ 06:** గురువారంఅడ్డతీగల మండలం ఎల్లవరం గ్రామ సచివాలయాన్ని అడ్డతీగల ఎంపీడీవో కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆ సమయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్, మరియు మహిళా పోలీస్ మాత్రమే కార్యాలయంలోయున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు డిజిటల్ అసిస్టెంట్ మధ్యాహ్నం భోజనంకు వెళ్ళినారు అని అక్కడున్న సిబ్బంది బదులిచ్చారు . తదుపరి ఫోన్ చేయగా కార్యాలయమునకు మిగతా సిబ్బంది రావడం జరిగిందని ఎంపీడీవోతెలిపారు .గ్రామసచివాలయంలో నిర్వహించవలసిన 11 రిజిస్టర్లు నిర్వహించటం లేదని . ఈ 11 తప్పనిసరిగా అప్డేట్ చేయవలసినదిగా గ్రామ పంచాయతీ సెక్రటరీ కి ఆదేశాలు జారీ చేశారు . గ్రామ పంచాయతీ పరిధిలో అన్ని గ్రామాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని,ప్రతి రోజు క్లాప్ మిత్రులతో పారిశుధ్యం చేయించి ఆ వివరాలను పి.ఆర్1 యాప్ లో నమోదు చెయ్యాలి అని . అలాగే త్రాగు నీరు ట్యాంకులను ప్రతి రోజు క్లోరినేషన్ చెయ్యడమే కాకుండా ట్యాంక్ క్లీనింగ్ ప్రతి 15 రోజులకు ఒక సారి తప్పనిసరిగా చేయాలి అని, అవి కూడా తప్పనిసరిగా పి ఆర్1 యాప్ లో లో నమోదు చెయ్యాలి అని, సచివాలయ సిబ్బంది అందరూ ప్రతి రోజు ఉదయం,సాయంత్రం ఆన్లైన్ విధానంలో హాజరు తప్పనిసరిగా వెయ్యాలి అని,లేని పక్షం లో వారిపై శాఖాపరమైనచర్యలుతీసుకుంటామఅనిఎంపీడీవో కుమార్ హెచ్చరించారు. ప్రస్తుతం సర్వీసులు తప్పనిసరిగా చిన్నపిల్లలకు బయోమెట్రిక్, అప్డేషన్ మరియు కౌసల్యాం అప్డేషన్ మరియు పి4 బంగారు కుటుంబాలకు మార్గదర్శిలను గుర్తించుట,ఇక నుండి ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే తో పాటు వాట్స్ యాప్ గవర్నెన్స్ మన మిత్ర అవగాహనా కార్యక్రమాలను గ్రామ పంచాయతీ పరిధిలో అన్ని గ్రామాల లో తప్పనిసరిగా నిర్వహించలని ఆదేశించారు,సచివాలయ సిబ్బంది ప్రతి ఒక్కరూ కూడా తప్పనిసరిగా ఎంపీడీవో సిబ్బందికి సూచించారు.

## వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే బొలిశెట్టి రూ 25 వేలు ఆర్థిక సహాయం



**తాడేపల్లిగూడెం,పెన్ పవర్, నవంబర్06:** స్దానిక 6వ,వార్డు కు చెందిన దాసరి నాగేశ్వరరావు కి షుగర్ వ్యాధి రావడంతో ఆయన కాలును తొలగించడం జరిగింది.అప్పటినుండి కుటుంబం చాలా ఇబ్బందుల్లో ఉంది అని అడబాల మురళి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ను ఆశ్రయించగా ఎమ్మెల్యే సొంత నిధులతో పాటు పైపోయిన వెంకటరామయ్య, మద్దాల నరసింహారావు కలిపి 25,000 రూపాయలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదగా నాగేశ్వరరావు కు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు, బొలిశెట్టి శ్రీనివాస్ కి వారి మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్లగంచి రాంబాబు, పిడుగు రామ్మోహన్ బ్రదర్స్, నేలపాల దినేష్ యాదవ్, దాగరపు శ్రీను, యంత్రపాటి రాజు, ఎర్రంశెట్టి శ్రీను, తదితరులు పాల్గొన్నారు

## హెూప్ మినిస్ట్రీస్ సేవలు అభినందనీయం- ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి, పెన్ పవర్, నవంబర్ 6 :** మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కలిపి చేపడుతున్న ఈ కార్యక్రమాలు ఎంతో ప్రోత్సాహకరమైనవని అని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. గురువారం దర్భ గూడెంలో హెూప్ మినిస్ట్రీస్ ,ఆర్ట్స్ అఫైర్స్ ఆధ్వర్యంలో సబ్సిడీపై కుట్టుమిషన్లు, మెగా ఉచిత వైద్య శిబిరం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెూప్ మినిస్ట్రీస్ ఏజెన్సీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఆయన అన్నారు. దర్భగూడెంలో ఉచితంగా బోర్లు వేయడం, ఏజెన్సీలో వరదలు వచ్చినప్పుడు వారికి దుప్పట్లు ,నిత్యవసర సరుకులు ఈ సంస్థ అందిస్తుందని అన్నారు. 60 మంది మహిళలకు సబ్సిడీపై కుట్టు మిషన్లు అందజేశారు. మమత హాస్పిటల్, జాగృతి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం లో ఉచితంగా పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెూప్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు గడ్డం సామ్యూల్ జాషువా, గ్రేస్ మందిర్ వ్యవస్థాపకులు బి ఎజ్రా శాస్త్రి, మండల జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి రాము, దర్భ గూడెం సొసైటీ చైర్ పర్సన్ అక్కిసెట్టి విజయ ప్రసాద్, ఎంపీటీసీలు సున్నం సురేష్, నాలి శ్రీను కూటమి నాయకులు కె హనుమంతరావు, గంగిరెడ్డి, తమ్మన సాంబ, పదం వెంకటకృష్ణ, బుడుపుటి చిరంజీవి ,బోర్ర సురేష్, కలపాల రాము, దోసరి సన్యాసి, పులగం సుబ్బారెడ్డి, హాస్పటల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్టాక్ పాయింట్లు తనిఖీ చేసిన మైనింగ్ ఏడి ఆనంద్...






● వివరాలను వెల్లడిస్తున్న విహారి ఏజెన్సీ లోడరు వేణు...

**ఎటపాక,పెన్ పవర్,నవంబర్ 06:**అల్లూరి జిల్లా ఎటపాక మండల పరిధిలోని గుండాల ఇసుక స్టాక్ పాయింట్ 1, స్టాక్ పాయింట్ 2 లను జిల్లా మైనింగ్ అధికారి ఆనంద్ తనిఖీ నిర్వహించారు, ఈ తనిఖీలలో భాగంగా మైనింగ్ అధికారి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని తీసుకువచ్చి ప్రజలకు ఎంతో మేలు చేసిందని, ఇసుక స్టాక్ పాయింట్ లో ఏర్పాటు చేసి భవన నిర్మించుకోవడం కోసం అందుబాటులోకి తీసుకుని వచ్చిందని, మన ఎటపాక మండలంలో ఏర్పాటు చేసిన రెండు స్టాక్ పాయింట్లను విహారి ఏజెన్సీ లోడర్ కు అప్పజెప్పడం జరిగిందని, ఈ స్టాక్ పాయింట్ల వద్ద ప్రభుత్వ అనుమతులు తో వాహనాలకు ఇసుక సరఫరా చేయబడుతుందని, ఈ ఇసుక విధానాన్ని స్టాక్ పాయింట్ల వద్ద ఇసుక అవసరతను బట్టి లబ్ధిదారులు ముందస్తు బిల్లులు తీసుకొని ఇసుక సరఫరా చేసుకోవచ్చని తెలిపారు, అదేవిధంగా ఎటువంటి అనుమతులు బిల్లులు లేని వాహనాలను ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద రాణించవద్దని తెలిపారు, అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు, ఎటపాక మండలానికి కూత వేటు దూరంలో తెలంగాణ రాష్ట్రం భద్రాచలం ఉండడంతో ఆంధ్ర ఆధార్ కార్డులుతో ఇసుకను తెలంగాణ రాష్ట్రానికి తీసుకు వెళుతున్న వాహనాలను గుర్తించి ఆ వాహనాలకు ఎట్టి పరిస్థితుల్లో ఇసుక నింపరాదని, సచివాలయ సిబ్బందికి రెవెన్యూ అధికారులకు తెలియజేశారు, ఇసుక రవాణా చేసే వాహనాలు ఇసుక లోడింగ్ అనంతరం తర్పలీలతో కప్పుకొని వెళ్లాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఎటపాక మండల తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో నాగమణి, పోలీస్ సిబ్బంది మైనింగ్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు..

## జగన్మోహిని కేశవ-గోపాల స్వామి అన్న ప్రసాదానికి దంపతుల విరాళం




**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 6:**ర్యాలి గ్రామంలోని వేంచేసియున్న శ్రీ జగన్మోహిని కేశవ %ు% గోపాల స్వామివారిని దర్శించుకొవడానికి తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు వేలాదిగా తరలిస్తున్నారు. గురువారం స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు సోమవారం దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.. జంగారెడ్డిగూడెం నికి చెందిన కూచిభొట్ల వేంకట ప్రభాకర కుమార్, సీతా కుమారి దంపతులు స్వామివారి అన్నదాన పథకానికి రూ.15,001 విరాళం అందించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు అవధాని వేదమంత్రోచ్ఛారణలతో దంపతులకు ఆశీర్వచనం చేశారు. ఆలయ అధికారి వై.శ్రీనివాస్ విరాళదాతలకు స్వామివారి చిత్రపటం, చారిత్రక శాసన గ్రంథం, శేష వస్త్రం అందజేశారు.

## కోరుకొండ సాయిబాబా ఆలయం వద్ద ఘనంగా జరిగిన అన్న సమారాధన

అన్న సమారాధన కార్యక్రమానికి రామసేన అధ్యక్షులు, బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు 1,50,000 రూపాయలు విరాళం..





**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 06:** కోరుకొండ గ్రామంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న సాయి బాబా ఆలయం వద్ద కార్తీక మాసం సందర్భంగా విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు 1,50,000 రూపాయలు విరాళం అందజేశారు. కోరుకొండ పరిసర ప్రాంతాలు, చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తుల తరలివచ్చి, ఈ కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కంబాల శ్రీనివాసరావు అందుబాటులో లేనప్పటికి ఆయన ఆదేశాల మేరకు రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, సిబ్బంది ఈ కార్యక్రమానికి హాజరైయ్యారు. తొలిత ఆలయంలో స్వామివారి దర్శించుకుని, భక్తులకు తీర్థ ప్రసాదాలు వడ్డించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు బీజేపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి సఫక్ తక్ర పోటీలకు కెప్టెన్ గా సందీప్...



**అమలాపురం, పెన్ పవర్, నవంబర్06:**స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి సఫక్ తక్ర పోటీల్లో అమలాపురం శ్రీ నంద్ స్కూల్ 8వ తరగతి విద్యార్థి గోసంగి సందీప్ అద్భుత ప్రతిభ చాటి స్వర్ణ పతకాలు సాధించాడు.అనంతపురం జిల్లా ఉరవకొండలో జరిగిన పోటీల్లో అండర్..14,19 విభాగాల్లో సందీప్ స్వర్ణ పతకాలు సాధించాడు.అంతే కాకుండా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో త్వరలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్ర జట్టు కెప్టెన్ గా సందీప్ ఎంపికయ్యాడని పాఠశాల డైరెక్టర్ యేనుముల.కనకదుర్గా విశ్వం తెలిపారు. గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సందీప్ ను పలువురు అభినందించారు...

## గృహ నిర్మాణాల పనులు వేగవంతం చేయాలి : కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 6:**పలు పథకాల కింద జరుగుతున్న గృహ నిర్మాణాలపై క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాల్ నందు గృహ నిర్మాణంపై గురువారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగుబంద, కానవరం లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాల పురోగతిపై ఆరా తీశారు. అధికారులు సమన్వయంతో లేఅవు ట్లలో చేపట్టిన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వారం వారం లక్ష్యం నిర్దేశించుకుని తప్పనిసరిగా స్టేజ్ కన్వర్షన్ జరిగేలా, ప్రగతి నివేదికలు అందజేయాలన్నారు. సొంత స్థలంలో కట్టుకునే వారిని చైతన్యపరచాలని సచివాలయ ఎమినిటీ సెక్రటరీలకు సూచించారు. లబ్ధిదారులు ఇళ్లు నిర్మించకపోతే సహేతుకమైన కారణాలు నమోదు చేయాలన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 లో సొంత స్థలంలో ఇళ్ల నిర్మాణాలకు వారం రోజులలో జియో ట్యాగింగ్ పూర్తి చేయాలని ఎమినిటీ సెక్రటరీలను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, ఈఈ(హౌసింగ్) రాజ్ కుమార్, ఈఈ(ఇంజనీరింగ్) మదర్షా అలీ, డీఈ(హౌసింగ్) విఘ్నేష్ కన్నా, ఏఈ అవినాష్, ఎమినిటీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# కార్మిక కమ్యూనిస్టు నేత కామ్రేడ్ చింతకాయల బాబురావు అకాల మృతి పార్టీకి తీరంలోటు.





## సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి. రాఘవులు

**తాడేపల్లిగూడెం,పెన్ పవర్, నవంబర్ 06.** సోషలిస్టు విప్లవం కార్మిక సమస్యలపై మాట్లాడవలసిన సమయంలో కామ్రేడ్ చింతకాయల బాబురావు సంస్కరణ సభ జరపడం దురదృష్టకరమణి సిపిఎం కేంద్ర పొలిటి బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. గురువారం తాడేపల్లిగూడెం కాపు కళ్యాణ మండపంలో కార్మిక కమ్యూనిస్టు జిల్లా నేత కామ్రేడ్ చింతకాయల బాబురావు సంస్కరణ సభ సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్వి గోపాలన్ అధ్యక్షతన జరిగింది. ఈ సంస్కరణ సభకు ముఖ్య అతిథిగా బీవీ రాఘవులు పాల్గొన్నారు. ముందుగా బాబురావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సోషలిస్ట్ విప్లవం జయప్రదం అయిన రోజు సోషలిస్ట్ విప్లవం గురించి కార్మిక సమస్యల గురించి మాట్లాడవలసిన రోజున కామ్రేడ్స్ చింతకాయల బాబురావు సంస్కరణ సభ ఈ విధంగా జరుపుకోవడం దురదృష్టకరమని వాపోయారు. ఆయన నమ్మిన సిద్ధాంతం కోసం ఉద్యోగాన్ని, ఉపాధిని వదులుకొని, కార్మికుల కోసం, సోషలిజం కోసం తుది శ్వాస విడిచే వరకు పని చేసిన వ్యక్తి బాబురావు అని కొనియాడారు. దేశంలో భూస్వాములు, పెట్టుబడిదారులు ఉన్నంతకాలం ఎర్రజెండా రెపరెపలాడుతుందని, అన్నారు. అమెరికాలో కార్మికులకు గంటకు 1200 వేతనాలు చెల్లిస్తుంటే, భారతదేశంలో మాత్రం ఉపాధి హామీ కూలీలకు రోజుకి రూ 160 చెల్లించడం దౌర్భాగచరియని మండిపడ్డారు. ప్రస్తుతం భారతదేశంలో కార్పొరేట్ ప్రభుత్వం అధికారంలో ఉందని, ప్రధాని మోడీ అధికారంలో వచ్చిన సమయంలో అదాని ఆస్తి లక్ష రూపాయలు, ఉంటే ప్రస్తుతం రు 12 లక్షల కోట్లుకు పెరిగిందని అదేవిధంగా అదాని ఆస్తి రూ 50, వేల కోట్ల నుండి రు 16 లక్షల కోట్లకు పెరిగిందని ఈ విధంగా కార్పొరేట్ లో దేశాన్ని దోచుకు తింటుంటే కార్మికులకు కనీస వేతనలు ఇవ్వడానికి మనసు రావటం లేదని ధ్వజమెత్తారు. తీసుకొస్తున్నారని ఉన్న కార్మిక చట్టాలను తీసివేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి, అలాగే రైతు నల్ల చట్టాలను దొడ్డిదారిని తీసుకొస్తున్నారని విద్యుత్ సంస్కరణ చేసి, స్మార్ట్ మీటర్లను బిగించి, పేద ప్రజలపై దారాలు మోపుతున్నారని మండిపడ్డారు. తెలుగు ప్రజలకు ఎప్పుడు జరగని అవమానం ఈ కూటమి జరుగుతుందని వాపోయారు. ప్రధాని మోడీ ఏమి చేసినా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నోరు మెదపడం లేదని మండిపడ్డారు. కామ్రేడ్ బాబురావు సోషలిజం అనే పనిని మనకు ఇచ్చి వెళ్లారని ఆయన ఆశయాన్ని మనందరం ముందుకు తీసుకెళ్లడం ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు శ్రీదేవి సిద్ధార్థ కు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు మాట్లాడుతూరావు మాట్లాడుతూ ఒక వ్యక్తి ఒక ఆశయంతో పనిచేయడం మామూలు విషయం కాదని అది కామ్రేడ్ బాబురావు కే సాధ్యమని కొనియాడారు. కార్మికులను సమీకరించి, వర్గ పోరాటం చేయడంలో బాబురావు రాజీ పడకుండా పనిచేస్తారని ఆయన ఆశలను ముందుకు తీసుకెళ్లవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.సిఐటియు రాష్ట్ర కార్యదర్శి వి.ఉమామహేశ్వర మాట్లాడుతూ

జైలు శిక్ష అనుభవించిన ఎటువంటి భయం ఆందోళన లేకుండా మిలిటెంట్ ఉద్యమాలు చేయడానికి మాక్సిజం, లేని నిజం అని గుప్త పెట్టుబడిదారులతో పోరాడవలసిన మనం చిన్న వాళ్లతో పోరాడకూడదని తెలుసుకొని కార్మికులకు యాజమాన్లకు మధ్య ఒప్పందాలు చేసి ఇరువురి మధ్య స్నేహ సంబంధాలు ఏర్పాటు చేసిన మహొన్నత వ్యక్తి అమరజీవి కామ్రేడ్ బాబురావుని కొనియాడారు. ఎంత ఎదిగిన ఒదిగి ఉండాలని లక్ష్యంతో పనిచేసి న నాయకుడు బాబురావుని కొనియాడారు. ఆయన భౌతిక కాయాన్ని పరిశోధన నిమిత్తం మెడికల్ కళాశాలకు సమర్పించడం వారి కుటుంబాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

సిపిఎం రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం మాట్లాడుతూ బాబురావు 43 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు సహృద్భావంతో పని చేశామని నా పట్ల కృతజ్ఞతా భావం గా ఉండే వారిని 1990 నాటికి పాల్పులు జరిగిన, జైల్లో పెట్టిన, ఎన్ని నిర్బంధాలు ఎదురైనా బాబురావు వెనుకజు వేయలేదని అన్నారు. జిల్లాలో 30 మంది కార్మికులు పోలీస్ కాల్పుల్లో మరణించారని అన్నారు. దేశంలో ఆర్థిక వ్యత్యాసం ఉండకూడదని, అందరూ సమానంగా ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని అన్నారు. చైనాలో పేదరికం లేదని అందరూ సమానంగా ఉన్నారని అటువంటి సమ సమాజం భారతదేశంలో కావాలని కోరుకుంటున్నామన్నారు. గణపవరంలో ప్రారంభించిన ఉద్యమం తాడేపల్లిగూడెం వరకు పెద్ద ఉద్యమముగా పెరిగిందని, బాబురావు కుటుంబంలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన వెనకంది వేయకుండా తన చివర తుది శ్వాస విడిచే వరకు సిపిఎం పట్ల అంకితభావంతో పనిచేసి చివరికి అమరజీవిగా మృతి చెందడం పార్టీకి కార్యకర్తలకు, కార్మికులు కర్షకులు ఉద్యోగాలకు తీరం లోటని బాబురావు చనిపోలేదని కార్మికల అందరూ హృదయాల్లో చిరస్థాయిగా నిలిచే ఉన్నారని అన్నారు. మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ, డివిఎస్ వర్మ, తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి, మారినీడి బాబ్జి, రవి అగ్రవాల్, రాజా రామ్మోహన్ రాయ్, డివిన్విడి ప్రసాద్, జివిఎల్ నరసింహారావు, డి కళ్యాణి, పొగాకు పూర్ణ, కర్రీ నాగేశ్వరరావు, మనోరమ, ఈతకోట తాతాజీ, యు వెంకటేశ్వరరావు, మర్నీడి బాబ్జి, ధర్మరాజు, లంక కృష్ణమూర్తి, రామకృష్ణ, నాగేంద్ర, కరెడ్ల రామకృష్ణ, జవాది శ్రీను, జిల్లా ఉపాధ ఉపాధ్యక్షులు సిరపర్పు రంగారావు, పాలుపూరు సత్యనారాయణ, కండెల్ల సోమరాజు, బంకురి యశ్వద, సత్యవతి, నాగేంద్రబాబు, శేషుబాబు, శ్రీనివాస్, షేక్ వల్లి, చైతన్య ప్రసాదు, ఆకుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులను కలిసిన టీడీపీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గొర్రెల శ్రీధర్






**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 06.** రాష్ట్ర వ్యవసాయ,సహకార, మార్కెటింగ్,పశు సంవర్ధక, పాడిపరిశ్రమలాభివృద్ధి మరియు మత్స్యశాఖ వర్యులు శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారిని, రాష్ట్ర హెూం శాఖ మంత్రివర్యులు శ్రీమతి వంగలపూడి అనిత ని మర్యాద పూర్వకంగా కలిసిన టీడీపీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్. కొవ్వూరు నియోజకవర్గంలో ఉన్న పరిస్థితిలను సమస్యలను మంత్రులకు వెల్లడించారు. వీరితో పాటు కొవ్వూరు నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమనేని రామకృష్ణ, తాడేపల్లిగూడెం పట్టణ తెలుగు యువత అధ్యక్షులు..ఎరుబండి సతీష్ ఉన్నారు.

# భారతీయ జనతా పార్టీ బూత్ స్థాయి నుండి బలోపేతానికి కృషి చేయాలి.



**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్ 6:** భారతీయ జనతా పార్టీ బూత్ స్థాయి నుండి బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పట్టణ ప్రవాస్ యోజన ఇన్చార్జ్ గంటా బాలుదొర పిలుపునిచ్చారు.ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో ప్రవాస్ యోజన కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. మండల బిజెపి శ్రేణులు పట్టణం లో ప్రతి ఇంటికి, కమర్షియల్ కాంప్లెక్స్ లు, వర్తక వ్యాపార వాణిజ్య సంస్థలకు తిరిగి ప్రజలకు ప్రవాస్ యోజన కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గంటా బాలు దొర మాట్లాడుతూ స్వదేశీ వస్తువులను కొనుగోలు చేసి,దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రజలు సహకరించాలని అన్నారు. ఇంటింటా స్వదేశీ కర పత్రాల ద్వారా ప్రచారం చేశారు . ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టెం వెంకట రమణ మాట్లాడుతూ దేశాన్ని ప్రగతి పదంలో నడిపిస్తూ ప్రపంచంలోని అగ్ర దేశాలకు దీటుగా భారతదేశాన్ని నిలిపి ఆర్థికంగా బలీయమైన శక్తిగా నిర్మాణం చేయడం కోసం ఆత్మ నిర్భర భారత్ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని భారతీయులందరూ దేశీయంగా తయారైన వస్తువులను వినియోగించి స్వదేశీ వస్తు వినియోగాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలని తద్వారా భారత్ ఆర్థికంగా బలోపేతం అవుతుందని తెలిపారు .అనంతరం ఇంటింటా స్వదేశీ ప్రతి ఇంటా స్వదేశీ స్టిక్కర్లను పంపిణీ చేశారు .స్వదేశీ వస్తువులే వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేయించారు .ఈ కార్యక్రమంలో బిజెపి టౌన్ ఇంచార్జీ రెడ్డి లోవ రాజు, కిసాన్ మోర్చ అధ్యక్షులు మలిరెడ్డి పాప రాజు,యువ మోర్చ నాయకులు గట్టిం గంగాధర్, ఓబీసీ మోర్చా నాయకులు వానపల్లి చినబాబు, గట్టిం సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం జగన్ ను కలిసిన తోట రాంజీ




**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 6:** తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల స్టూడెంట్ వింగ్ అధ్యక్షులతో గురువారం వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వైసీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీరాంజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పలు విషయాలపై మాట్లాడారు. అనంతరం వైయస్ జగన్ ను కలిసి జగ్గంపేట నియోజకవర్గం లోని పలు అంశాలపై చర్చించారు.

# అడిషనల్ యస్పిగా బాధ్యతలు చేపట్టిన సుస్మిత

- మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి రాష్ట్ర నాయకులు...





**టీ నర్సాపురం, పెన్ పవర్, నవంబర్ 6 :**జంగారెడ్డిగూడెం అడిషనల్ యస్పి గా నూతనంగా నియమాకమైన సుస్మితను టిడిపి రాష్ట్ర కార్యదర్శి జయ్యావరపు శ్రీరామూర్తి మరియు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొండపల్లి రవి గురువారంజంగారెడ్డిగూడెం క్యాంపు కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గత పాలనలో పరిపాలన వ్యవస్థ సరిగా లేకపోవడం వలన దేశ భవిష్యత్తుకు వెన్నెముక అయిన యువత గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలు అవడమే కాకుండా కొంతమంది దీనిని వ్యాపారంగా మలుచుకొని యువతకు డబ్బు ఆశజూపి ఈ వ్యాపారంలో దించడం వలన యువత భవిష్యత్తు అందకారం అవుతుందని దీనిమీద దృష్టి పెట్టి అసాంఘిక కార్యకలాపాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని అదేవిధంగా ఈ ప్రాంతంలో భూమి సమస్యలు ఎక్కువగా వున్నాయని వాటిమీద కూడా ప్రత్యేక దృష్టి సారించాలని వారు కోరారు. అడిషనల్ యస్పి సానుకూలంగా స్పందించారని తెలియజేసారు.ద

# గంగవరం పిహెచ్‌సీ లో హెచ్‌డీఎస్ సమావేశం



**గంగవరం, పెన్ పవర్ నవంబర్ 6:**గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశం కమిటీ అధ్యక్షుడు ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి పిహెచ్సి వైద్యాధికారిణి డాక్టర్ భావన ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో ఆసుపత్రిలో ఉన్న సదుపాయాలు, వసతులు, లోటుపాట్లు, సిబ్బంది కొరత వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.ప్రహరీ గోడ నిర్మాణం, అవసరమైన వసతుల కల్పన, పేషెంట్లకు మరింత మెరుగైన సేవలు అందించే చర్యలపై సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నారు. గంగవరం, పిడతమామిడి పిహెచ్‌సీల సమస్యలను కూడా చర్చించి పరిష్కార మార్గాలను అన్వేషించారు.ఈ సమావేశానికి హాజరైన కమిటీ సభ్యులు జెడ్.పి.టి.సి. బేబీ రత్నం, తాసిల్దార్. శ్రీనివాస్, మొల్లేరు సర్పంచ్ లక్ష్మి, డాక్టర్ భావన, డాక్టర్ నిహిత పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా టిడిపి అధ్యక్షులు నవీన్




**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 6:** జగ్గంపేట టౌన్ లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పనులను గురువారం కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ పరిశీలించారు. ముందుగా శెట్టిబలిజిపేటలో రూ.4లక్షలతో నిర్మాణం జరుగుతున్న సిమెంటు డ్రైన్ల పనులను, శెట్టిబలిజిపేట ఆంజనేయస్వామి గుడి అభివృద్ధి చేసేందుకు పరిశీలించారు. అనంతరం తోట వారి వీధిలోని బ్రహ్మకుమారిస్ జ్ఞాన మందిరం వద్ద వారిని పలకరించి ప్రభుత్వం ద్వారా జ్ఞాన మందిరానికి నిధులు అందించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కోనేటి వద్ద జరుగుతున్న పార్కు పనులను పరిశీలించారు. ఆయన వెంట ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, పీలా మహేష్, నలమాటి ఆనంద్, వైబోగుల శ్రీనివాస్ యాదవ్, చందక శంకర్, తోట అనిల్, గొర్రెల వీరబాబు, వానశెట్టి శ్రీను, ఎంపీడీవో చంద్రశేఖర్, పంచాయతీ సెక్రెటరీ శివ, తదితరులు పాల్గొన్నారు.

## అద్దంపల్లిలో సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ట.



**కె గంగవరం పెన్ పవర్ నవంబర్ 6:**కె గంగవరం మండలం అద్దంపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం గ్రామ కూటమి నాయకులు దాసరి పెద్దకాపు దంపతులు సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలకు చీరలు, గాజులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, గ్రామ సచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, ప్రజలు పాల్గొన్నారు. అనంతరం పెద్దకాపు దంపతులను గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు.ం



## అన్న క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 6:**ప్రజలకు రుచికరమైన శుభ్రతతో కూడిన ఆహారాన్ని అందించాలనికమిషనర్ రాహుల్ మీనా అన్నారు . ప్రభుత్వ ఆసుపత్రి వద్దనున్న అన్న క్యాంటీన్ ను కమిషనర్ రాహుల్ మీనా గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టోకెన్ కౌంటర్, డైనింగ్ ఏరియా, చేతులు శుభ్రం చేసుకొను ప్రదేశాలను పరిశీలించారు. ప్రజలకు రుచికరమైన శుభ్రతతో కూడిన ఆహారాన్ని అందించాలని, ఎలాంటి ఫిర్యాదులు రాకూడదని సిబ్బందికి సూచించారు. అనంతరం అల్పాహారం కోసం వచ్చిన వారితో మాట్లాడి భోజన నాణ్యత, పరిశుభ్రత, సమయపాలన, టోకెన్ల అందుబాటు, ఇతర సౌకర్యాల గురించి ఆరా తీశారు. ప్రజలు తమ అభిప్రాయాలు క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా తెలియజే యవచ్చు. న్నారు. పేదల కోసం ప్రభుత్వం కేవలం 5 రూపాయలకే అల్పాహారం, భోజన సదుపాయం కల్పిస్తోందని కమిషనర్ పేర్కొన్నారు. అన్నా క్యాంటీన్ లలో ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అలాగే క్యాంటీన్ల నిర్వహణకు సంబంధించి నోడల్ అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంహెచ్ఓ వినూత్న, ఇతర సిబ్బంది ఉన్నారు.

## ఆక్రమణకు గురైన భూమిని పరిశీలించాలి-సువర్ణ రాజు




**గోపాలపురం,పెన్ పవర్ నవంబర్ 6:**నియోజకవర్గంలోని నల్లజర్ల మండలంలోని పలు గ్రామాల్లో అక్రమనకు గురైన వ్యవసాయ భూమిని పరిశీలించాలని నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు రెవెన్యూ అధికారులను కోరారు.ఇందుకు సంబంధించి పది డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని నాయుడుకు అందజేశారు.ఈ సందర్భంగా సువర్ణరాజు మాట్లాడుతూ సుభద్రపాలెం,అచ్చన్నపాలెం,చోడవరం,ప్రకాశరావుపాలెం గ్రామాల్లోని వ్యవసాయ భూమి ఆక్రమణకు గురైందన్నారు.గత ప్రభుత్వ హయాంలో రీ సర్వేలో జరిగిన అవకతవకల కారణంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వలన రైతులు రెవెన్యూ అధికారుల చుట్టూ ఏళ్ల తరబడి ప్రదక్షిణలు చేసే పరిస్థితి నెలకొందన్నారు.అయితే ఆ భూముల విషయంలో కూటమి ప్రభుత్వం నుండి నిర్దిష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ భూములకు సంబంధించిన సమస్యను పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నల్లజర్ల మండల అధ్యక్షులు చోడసాని బాపిరాజు,ఐటి కోఆర్డినేటర్ ఉన్నమట్ల సత్య కిరణ్,పార్టీ మండల కార్యదర్శి కొత్తపల్లి హరిబాబు,జనసేన టిడిపి నాయకులు గుండాబత్తుల వరుణ్ కుమార్,కాకర్ల రామారావు,సిహెచ్.వెంకటేశ్వరరావు,కాకర్ల అనిల్ కుమార్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా కార్తీక బృందావనం-వెలగా కళ్యాణి ప్రసాద్





**గోపాలపురం,పెన్ పవర్ నవంబర్ 6:**కార్తీక మాసం ఎంతో పవిత్రమైనదని ఆ సమయంలో చేసే పూజలు,వ్రతాలు,నోములు,దానాలు విశేష ఫలితాలను ఇస్తాయని లెర్న్ గీతా లీవ్ గీత ఇస్కాన్ భగవద్గీత పాఠశాల మెంటల్ కళ్యాణి ప్రసాద్ అన్నారు.వాదాలకుంట గ్రామంలో భగవద్గీత పాఠశాలలో భీష్మ పంచకం చివరి రోజు దామోదర మాసంలో చివరిరోజు అయిన కార్తీక పౌర్ణమి మహోత్సవంను ఘనంగా నిర్వహించారు.పూజ్య గురువులు శ్రీ లీలా పురుషోత్తమ ప్రభుజీ ఆశీస్సులతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కళ్యాణి ప్రసాద్ తెలిపారు.త్యాగానికి పట్టుదలకి మారుపేరైన భీష్మ పితామహుడు వీరరసంలో భగవంతుడైన శ్రీకృష్ణుడిని దేవాదిదేవుడుగా అంగీకరించి ఆయన మీద భక్తితో పరవశిస్తూ జీవితాన్ని కైవల్యం పొందాడన్నారు.అటువంటి మహాత్ముని జీవితాన్ని ప్రామాణిక భాగవత ఆచార్యుల నుండి శ్రవణం చేయాలని తద్వారా జీవితాన్ని సాఫల్యం చేసుకోవాలని కళ్యాణి ప్రసాద్ అన్నారు.ఈ పాఠశాలలో ఆన్లైన్ ఆఫ్లైన్ ద్వారా భగవద్గీత సారాంశాన్ని యధాతథంగా బోధిస్తున్నామన్నారు.ప్రతిరోజు దామోదరునికి హారతి కార్యక్రమం చేపడుతున్నామని నెల రోజులుగా సాగుతున్న ఈ పవిత్ర కార్యక్రమంలో ఎంతోమంది భక్తులు భాగస్వాములు అవుతున్నారన్నారు.ఈ సందర్భంగా కార్తీకదీపాలను వెలిగించి దామోదర భగవానునికి అర్పించారు.తులసి మాత చుట్టూ ప్రదక్షిణలు చేసి హారతులు ఇచ్చారు.కృష్ణ నామ సంకీర్తనలు ఆధ్యాత్మిక బోధనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో లెర్న్ గీత లీవ్ గీత సంఘ సభ్యులు లలిత,మీనాక్షి,ఉషారాణి,బాలమణి,వనిత,దుర్గ,దేవి తదితరులు పాల్గొన్నారు.

## ఓస్లో సైన్స్ పార్క్ ను సందర్శించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.



**ఏలూరు నవంబర్ 6 పెన్ పవర్:** నాలెడ్జ్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం లో భాగంగా నార్వేలో పర్యటిస్తున్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఇతర భారత ఎంపీల బృందం ఓస్లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నడుస్తున్న నార్వేజియన్ డే కేర్ సెంటర్ ను సందర్శించారు. డే కేర్ అనేది నార్వేలో పిల్లలకు హక్కుగా అమలు చేస్తున్న విషయాన్ని, డే కేర్ వ్యవస్థ నడుస్తున్న తీరును అక్కడి సిబ్బంది ఎంపీలకు వివరించారు. ఆనంతరం ఓస్లో మేయర్ అన్నే లిండ్‌బో తో సమావేశమై పట్టణ పరిపాలన, పరిశుభ్రత, పన్నుల విధానంలో అనుసరిస్తున్న పద్ధతులను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, మీడియా సైన్స్, హెల్త్, క్లైమేట్, ఎనర్జీ, నానోటెక్నాలజీ వంటి రంగాలకు చెందిన 300కు పైగా కంపెనీలున్న ఓస్లో సైన్స్ పార్క్ ను ఎంపీల బృందం సందర్శించింది. ఆవిష్కరణలకు తోడ్పడటం, పరిశోధనలను వాణిజ్యీకరించడం, వృద్ధి చెందుతున్న కంపెనీలను మరింత ప్రోత్సహిస్తున్న విధానాలను అధికారులు, సంస్థల ప్రతినిధులు భారత ఎంపీలకు వివరించారు. అనంతరం భారత ఎంపీల బృందం బుధవారం సాయంత్రం నార్వేలోని మరో ప్రధాన నగరమైన ట్రోంసో కి పయనమయ్యారు. గురువారం ట్రోంసో నగరంలో జరిగే ఆర్కిటిక్ కౌన్సిల్ సమావేశం, పోలార్ ఇన్స్టిట్యూట్, సీ ఫుడ్ కౌన్సిల్ సందర్శన సహా పలు కార్యక్రమాల్లో భారత ఎంపీలు పాల్గొననున్నారు.

## నేటి ఉదయం 10 గంటలకు వందేమాతరం పాడాల్సిందే

ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు



**గంగవరం, పెన్ పవర్, నవంబర్ 6:**వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అరుదైన ఘటనకు గుర్తుగా ఈ నెల ఏడో తేదీ ఉదయం 10 గంటలకు ప్రతి పాఠశాలలోనూ వందేమాతరం గీతాలాపన తప్పనిసరిగా చేయాలని ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రంపచోడవరం చింతూరు డివిజన్లో గల అన్ని పాఠశాలలోనూ తప్పనిసరిగా వందేమాతరం గీతాలాపన చేసి ఫోటోలను వీడియోలను ఆన్లైన్ చేయాలని ఆదేశించారు. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే ప్రధానోపాధ్యాయులపై చర్యలు తప్పు అని హెచ్చరించారు. గంగవరం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో జరగనున్న కార్యక్రమంలో రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి హాజరవుతున్నారని ఆయన తెలిపారు.

### రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు

## ఉంగుటూరు విద్యార్థినుల ఎంపిక



**ఉంగుటూరు, పెన్ పవర్ నవంబర్ 6 :**నారాయణపురం వివేకానంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయిలో క్రీడా ప్రావీణ్యం ప్రదర్శించేందుకు ఎంపికయ్యారు. భీమవరం భవన్స్‌లో జరిగిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా హాకీ పోటీలలో విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచారు. అండర్-14 బాలికల విభాగంలో పాలడుగుల లోహిత కుమారి, అండర్-17 బాలికల విభాగంలో తానేటి శివ దుర్గ తమ సత్తా చాటి రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు అర్హత సాధించారు. ఇక బాలుర విభాగంలో అండర్-17 కబడ్డీ పోటీలలో ఆరిపాక రోహిత్ రాష్ట్రస్థాయికి ఎంపికై ప్రతిభ చూపాడు.
ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు పార్థసారథి, నాగరత్నం, స్వాతిలు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. ప్రధానోపాధ్యాయులు తోట పోతురాజు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఆత్రేయపురం నుండి ప్రతిభ పయనం..

## రాష్ట్రస్థాయికి చేరుకున్న ఎస్.వి.జి విద్యార్థులు!





**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 6:**స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆత్రేయపురంలో జరిగిన జిల్లా స్థాయి అండర్%-%19 నెట్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ఊబలంక ఎస్.వి.జి స్కూలు విద్యార్థులు కొప్పిశెట్టి శశాంక్, గుడివాడ తేజస్వినిలను పాఠశాల ప్రిన్సిపాల్ కిషోర్ అభినందించారు. వీరు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా తరఫున విజయవాడలో ఈనెల 8న జరగబోయే రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఎంఈఓ బి.ప్రసాదరాజు, డైరెక్టర్ రామకృష్ణ, పీఈటీ ప్రసాద్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించి, రాష్ట్రస్థాయిలో విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు.

## ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపులు.



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 06:**మండల పరిధిలోని చెముడులంక గ్రామానికి చెందిన కుందేటి గోవిందు(39), భార్య గాయత్రి దంపతులకు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. గోవిందు రజక సామాజిక వర్గానికి చెందినప్పటికీ వృత్తిరీత్యా వడ్రంగి పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఒక ఏడాది క్రితం గోవిందు అనారోగ్యానికి గురయ్యాడు. వైద్యం నిమిత్తం రాజమహేంద్రవరంలోని బొల్లినేని ఆసుపత్రిలో చేరాడు. అక్కడ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యులు రెండు కిడ్నీలకు ఇన్ఫెక్షన్ కలిగిందని వైద్యం చేసి, ఆరోగ్యశ్రీ పథకంలో డబ్బులు పూర్తిగా తీసేసుకున్నారు. కానీ గోవిందుకు మెరుగవలేదు. దీంతో తన దగ్గర ఉన్న ఆర్థిక స్తోమతతో రాజమహేంద్రవరం లోని వివిధ కిడ్నీ కేర్ లలో ప్రైవేటుగా డయాలసిస్ చేయించుకున్నప్పటికీ ఆరోగ్య పరిస్థితి మెరుగు కాక పోవడంతో దీనితోడుగా తల్లిదండ్రులు, అన్న శ్రీను, అత్తమామలు చేసిన ఆర్థిక సహాయాన్ని కూడా ఖర్చు చేసేసాడు. అయినప్పటికీ ఆరోగ్య పరిస్థితి కుదుటపడకపోవడంతో పరిస్థితి మొదటికి వచ్చింది. చివరకు తన తెలిసిన స్నేహితుల దగ్గర అప్పులు చేసేసాడు. చివరకు వైద్యులు చెప్పిన విధానం ప్రకారం కిడ్నీలు మార్పిడితో పాటుగా మెరుగైన వైద్యానికి హైదరాబాద్ ఆసుపత్రిలో చేరవలసిందిగా సూచించారు.ఆర్థిక పరిస్థితి సరిగా లేని గోవిందు కుటుంబం సరైన వైద్యం అందించలేక మదన పడుతుండటంతో గమనించిన అన్న శ్రీను ఆర్థిక సాయం కోసం దాతలను ఆశ్రయించేందుకు విలేకరుల సాయాన్ని కోరారు. సహృదయులైన గ్రామస్తులతో పాటు ఇతర గ్రామాలకు చెందిన దాతలు స్పందించి తమ ఆపన్న హస్తాన్ని అందించి, ఆర్థిక సాయాన్ని అందజేసి ఆదుకోవాలని, గోవిందు కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. ఆర్థిక సహాయం చేయదలచిన దాతలు 7013830420 నెంబర్ కి కాల్ చేసి ఆర్థిక సహాయాన్ని అందించాలని గోవిందు అర్థిస్తున్నాడు. పై నెంబర్ కి ఫోన్ పే కూడా ఉందని గోవిందు కుటుంబ సభ్యులు తెలిపారు

# భవిత కేంద్రానికి రూ.3 లక్షల ఫిజియోథెరపీ పరికరాలు పంపిణీ





- భవిత కేంద్రానికి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ
- వాసంశెట్టి సత్యం

**రామచంద్రపురం, నవంబర్ 6 పెన్ పవర్:** రామచంద్రపురం మండలంలోని భవిత కేంద్రానికి రూ.3 లక్షల విలువైన ఫిజియోథెరపీ పరికరాలను సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం గురువారం అందజేశారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచనల మేరకు ఇసుజు మోటార్స్ ఇండియా సంస్థ సిఎస్ఆర్ నిధుల ద్వారా ఈ పరికరాలను సమకూర్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ మండలంలోని తీవ్ర స్థాయి దివ్యాంగులు, మంచానికే పరిమితమైన పిల్లలకు భవిత కేంద్రం ద్వారా మెరుగైన ఫిజియోథెరపీ సేవలు అందే అవకాశం ఉందన్నారు. ఇప్పటివరకు ప్రైవేటుగా ఫిజియోథెరపీ సేవలు పొందుతూ అధిక ఖర్చు భరించిన కుటుంబాలకు ఇది ఊరట కలిగిస్తుందని పేర్కొన్నారు. భవిత కేంద్రానికి అవసరమైన సదుపాయాలు, పరికరాలు దశల వారీగా కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇసుజు మోటార్స్ ఇండియా ప్రతినిధులు శంకర్ శ్రీనివాస్, ఓనో సుంగ్ (జపాన్), సమగ్ర శిక్ష జిల్లా ఐఇ కోఆర్డినేటర్ ఎంవివి సత్య నారాయణ, ఎంఈఓలు వీర రాఘవరెడ్డి, వాసంశెట్టి నాగేశ్వరి, మండల ప్రజా పరిషత్ అధికారిని పద్మజ్యోతి, ఎస్కేపీపీ ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, పట్టణ టిడిపి అధ్యక్షుడు ఉండవిల్లి శివ, అంకం శ్రీనివాస్, కవల నానాజీ, గోవిందు, ఏసుదాసు, భవిత కేంద్రం సిబ్బంది, ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరి వీరేశలింగం పంతులు ఆశయ స్ఫూర్తిగా హితకారిణి సమాజం అభివృద్ధి కి పాటుపడాలి

ఘనంగా హితకారిణి సమాజం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారోత్సవం సభ లో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 6:** అసమానతలు లేని సమాజం కోసం, మహిళల విద్య, హక్కుల కోసం జీవితాన్ని త్యాగం చేసిన కందుకూరి వీరేశలింగం పంతులు ఆశయ స్ఫూర్తిగా హితకారిణి సమాజం అభివృద్ధి కి నూతన కార్యవర్గం పాటుపడాలని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు

( వాసు) అన్నారు. స్థానిక ఎస్ కే వీటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద గురు వారం హితకారిణి సమాజం చైర్మన్ గా నియమితులైన డాక్టర్ యాళ్ల ప్రదీప్ కుమార్ తో పాటు నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారోత్సవం సభ ఘనంగా జరిగింది. మాజీ కార్పొరేటర్ వర్రీ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ, కూటమి పార్టీల మధ్య ఐక్యతను బలపరిచే విధంగా అన్ని దేవదాయ కమిటీలు వేస్తున్నామని,

మొట్టమొదటిసారిగా ఈ కార్యవర్గంలో ముగ్గురు రెల్లి కులస్తుల సభ్యులను నియామకం జరిపామని అన్నారు. సమాజం కోసం విలువైన ఆస్తులను త్యాగం చేసి కందుకూరి పంతులు సమకూర్చిన ఆస్తులను, విద్యాసంస్థలను గత వైసిపి పాలకులు విద్యాశాఖ, దేవదాయ శాఖల్లో అనాలోచితంగా విభజించారని , ఆ సంస్థల్లో పనిచేసే విద్యార్థులను, ఉద్యోగులను ఇబ్బంది పెట్టారని అన్నారు. తమ ప్రభుత్వంలో ఈ వివాదాన్ని, ఇబ్బందులు తొలగించడానికి నోడల్ అధికారిని నోడల్ అధికారిని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతిష్టాత్మకమైన , సమాజంలో గౌరవం కలిగిన హితకారిణి సమాజం ఆస్తుల పరిరక్షణకు, మౌలిక వసతులు అభివృద్ధికి , విద్యార్థుల , ఉద్యోగుల సంక్షేమానికి కార్యవర్గం చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు. తొలి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులు విగ్రహాన్ని ఏకేసి కాలేజీ వద్ద ప్రతిష్టించడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వచ్చే 15 ఏళ్ళు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండేలాగా ప్రజలకు సేవలు అందించాలని ఎమ్మెల్యే వాసు అన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ, నగరంలో ప్రతిష్టాత్మక సంస్థగా ఎదిగిన ఎంతో మంది గొప్ప వ్యక్తులు సేవలు అందించిన హితకారిణి సమాజం పేరు ప్రఖ్యాతలు నిలబెట్టే విధంగా నేటి కార్యవర్గం పనిచేయాలని అన్నారు. గత పాలకులు సమాజం ఆస్తులను దుర్వినియోగం చేయడానికి యత్నాలు చేశారని విమర్శించారు. ప్రజల కోసం నిరంతరం ఆర్థిక ,సామాజిక సేవలు అందించే తమ కుటుంబాన్ని విమర్శించే స్థాయి వైసీపీ నాయకులకు లేదని సమయం వచ్చినప్పుడు తమ సత్తా చూపిస్తామన్నారు. చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ యాళ్ల ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ, రెండోసారి అవకాశం రావడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని, కందుకూరి ఆశయస్ఫూర్తిగా సమాజం సంస్థల అభివృద్ధికి తమ కార్యవర్గం పాటుపడుతుందన్నారు. ఈ సమావేశంలో చల్ల శంకర్రావు, బిజెపి జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు వై శ్రీనివాస్, అధ్యక్షుడు అత్తి సత్యనారాయణ తదితరులు మాట్లాడారు. అనంతరం పార్టీల నాయకులు, కార్యకర్తలు , మహిళలు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

# పెరికి వలస పంచాయతీ గా గ్రామసభ తీర్మానం





**వై రామవరం పెన్ పవర్ నవంబర్ 6:** రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆదేశాల మేరకు గురువారం పెరికి వలస పంచాయతీగా గ్రామస్తులు అందరు తీర్మానం చేయడం జరిగిందని వైరామవరం ఎంపీడీవో కే బాపన్న దొర తెలిపారు.

జీవో ఎంఎస్ నెంబర్ 377 ప్రకారం గుర్తేడు మండలం ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం తీర్మానం చేసిందని తెలిపారు. ఇందులో భాగంగానే చింతలపూడి పంచాయతీలో ఉన్న 12 గ్రామాలను గుర్తేడు మండలంలో కలపడం కోసం పెరికివలస పంచాయతీగా తీర్మానించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమములో చింతలపూడి సర్పంచ్ పల్లాల సన్యాసమ్మ, వైస్ సర్పంచ్ గోపాలరెడ్డి, ఎంపీపీ ఆనంద్, వైస్ ఎంపీపీ జోగిరెడ్డి, గుర్తేడు సర్పంచ్ జి దుష్యంతుడు, వివిధ శాఖల మండలాధికారులు, పిసా కార్యదర్శులు, గ్రామాల ప్రజలు, సచివాలయం సిబ్బంది హాజరైనట్లు తెలిపారు.

# ఏలేరు ప్రాజెక్ట్ లో 20 లక్షల చేప పిల్లలు విడుదల.

మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి: బలసాటి రంగారావు.





**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్ 6:** మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఏలేరు ప్రాజెక్టులో గురువారం 20 లక్షల చేప పిల్లలను ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి విడుదల చేశారు. తొలుత ఏలేరు జలాశయం వద్ద నగర పంచాయతీ కౌన్సిలర్ అలమండ చలమయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉభయ గోదావరి జిల్లాల మత్స్యకార సంఘాల అధ్యక్షుడు బలసాటి రంగారావు మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి, ఆర్థిక అభివృద్ధికి ఎన్ డి ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. మత్స్యకారుల సంక్షేమం కోసం గృహ నిర్మాణం, చేపల వేటకు వలలు, మరబొట్లు ఇవ్వడంతో పాటు అనేక రాయితీలు మత్స్యకారులకు అందిస్తున్నారు అన్నారు. రానున్న కాలంలో మత్స్యకారులకు ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రతి మత్స్యకారుడు పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా మత్స్య శాఖ అధికారి వి. కృష్ణారావు మాట్లాడుతూ

మత్స్యశాఖ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లాలో, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మత్స్య విత్తన క్షేత్రంలో పెంచిన మేలు జాతి బొచ్చు,రాగండి జాతి చేప పిల్లలను ఏలేరు జలాశయంలో విడుదల చేయడం జరిగిందని జరుగుతుందన్నారు. ఈ చేప పిల్లలు ద్వారా ఏలేరు జలాశయం పై ఆధారపడి 1500 కుటుంబాలు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఉపాధి పొందుతాయన్నారు. ఏలేరు జలాశయం ఉన్నటువంటి 6 మండలాలు,21 గ్రామాలకు చెందిన పరిసర ప్రాంతంలో ప్రజలకు మంచి నాణ్యమైన ప్రోటీన్లు , ఒమెగా ఫాటియాసిడ్ అధికంగా కలిగిన సహజ సిద్ధంగా పెరిగిన చేపలు ఆహారంగా లభిస్తాయని అన్నారు. అలాగే ఏలేరు జలాశయంలో చేపల వేట చేయు మత్స్య కారులందరూ బాధ్యతాయుతంగా చేపల వేట చేయాలని,అర అంగుళం కన్నా ఎక్కువ మెష్ సైజు వలలను మాత్రమే ఉపయోగించాలన్నారు. అలమండ చలమయ్య మాట్లాడుతూ స్థానిక మత్స్యకారులు ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నారని, చాలామందికి ఇల్లు లేవన్నారు. మత్స్యకారులకు కమ్యూనిటీ హాల్ కావాలన్నారు. వేటకు వెళ్లే మత్స్యకారులతో పాటు వ్యాపారం చేసుకునే మత్స్యకారుల కుటుంబాలకు ప్రోత్సాహకరమైన పథకాలు ప్రవేశపెట్టాలని కోరారు. అందరూ వెనుకబడిన తరగతుల వర్గాలకు చెందిన వారేననీ, వేటకు వెళ్లలేని వారు మార్కెట్లో వ్యాపారం చేసుకుంటున్నారని వారికి పెట్టుబడులు లేక ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధిక వడ్డీలకు తెచ్చిన సొమ్ములతో వ్యాపారం చేస్తున్నారని, దీంతో వడ్డీ వ్యాపారులను పెంచడానికి తప్ప ఆర్థికంగా చాలా నష్టపోతున్నారు అన్నారు. వీరులో ఎక్కువమంది మహిళ ఉంటున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. వీరికి సబ్సిడీపై పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు, వ్యాపార పెట్టుబడులకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసేందుకు అధికారులు కృషి చేయాలి అన్నారు. అనంతరం మత్స్య శాఖ అధికారులతో పాటు స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి ఏలేరు జలాశయంలో 20 లక్షల చేప పిల్లలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లా మత్స్య శాఖ అధికారి పి. శ్రీనివాసరావు, తాళ్ళరేవు ఏ డి ఎఫ్ ఎం.లావణ్య, కాకినాడ ఏ డి ఎఫ్ ఎస్ కె. జాస్మిన్, ఎస్ ఐ ఎఫ్ టి ఏ డి ఎఫ్ ప్రకాష్ రావు, ఉప్పాడ ఎఫ్డిఓ కె. శివరామకృష్ణ, వేట్లపాలెం ఎఫ్డిఓ ఆర్. నూకరాజు, తుని ఎఫ్ డి ఓ సిహెచ్ ఉమామహేశ్వరరావు, ఏలేశ్వరం మత్స్యశాఖ ఇన్స్పెక్టర్ బి. రాజేంద్ర రావు ,స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు చిక్కాల రాజ్యలక్ష్మి, పెంటకోట మోహన్, బొదిరెడ్డి గోపాలకృష్ణ, మూది నారాయణస్వామి,జి వి ఎస్ రాజు, సామంతుల కిషోర్,చిక్కాల లక్ష్మణరావు, కోనాల వెంకటరమణ,పెంద్ర శ్రీను,వాగు రాజేష్, కరోతు గాంధీ, స్థానిక మత్స్యశాఖ సంఘ నాయకులు మత్స్యకారులు పాల్గొన్నారు.

## మద్ది అంజన్నకు లక్ష విరాళం ఇచ్చిన శ్రీ రామమూర్తి



**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 6.** జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, గోపాలపురం మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిన వెలగ శ్రీరామమూర్తి మద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయంలో నిత్య అన్నదానానికి లక్ష రూపాయలు విరాళాన్ని అందజేశారు. తన కుమారుడు తేజ పుట్టినరోజు పురస్కరించుకొని జంగారెడ్డిగూడెం ప్రక్కన ఉన్న గురవాయి గూడెం లో కొలువై ఉన్న శ్రీమద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి లక్ష గులాబీలు, తమలపాకులు తో అభిషేకం, సింధూరం పూజ వంటివి చేపట్టారు. అనంతరం అక్కడ జరిగే నిత్య అన్నదానానికి తన కుమారుని పేరున లక్ష రూపాయలు విరాళాన్ని అందజేశారు.

## రోజుకు రెండు సార్లు బ్రష్ చేస్తే దంతాలకు రక్షణ

- డా. అడ్డాల సత్యనారాయణ
- శుభ్రమైన బ్రష్ వినియోగం, సకాలంలో మార్పు కీలకం



**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 6 :** రోజుకు రెండు సార్లు –ఉదయం , రాత్రి పళ్లు శుభ్రం చేసుకోవడం ద్వారా దంతాలను కాపాడుకోవచ్చని ప్రసిద్ధ దంత వైద్యుడు డా. అడ్డాల సత్యనారాయణ సూచించారు. స్థానిక బోట్ క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం మరియు కాకినాడ ఐడిఎ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శుభ్రమైన బ్రష్ వినియోగించడం, ప్రతి మూడు నెలలకు ఒకసారి బ్రష్ మార్చడం ద్వారా చిగుళ్లకు, దంతాలకు హానికర బ్యాక్టీరియా పెరగకుండా నిరోధించవచ్చని తెలిపారు. కొంతమంది వంగిపోయిన, రంగు మారిన, బిరుసుగా ఉన్న బ్రష్‌లను నెలల తరబడి ఉపయోగించడం వల్ల చిగుళ్లు దెబ్బతింటాయని, నోట్లో సంక్రమణలు ఏర్పడే అవకాశం పెరుగుతుందని హెచ్చరించారు. పళ్లు తోమిన తర్వాత బ్రష్‌ను శుభ్రమైన నీటితో కడిగి, గాలి తగిలే చోట ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, సూర్యనారాయణ, రేలింగి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హెల్త్ అవేర్నెస్ క్యాంప్.





**ఏలేశ్వరం, పెన్ పవర్, నంబర్ 6:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. డి సునీత నేతృత్వంలో బెస్ట్ ప్రాక్టీస్ కార్యక్రమాలలో భాగంగా సి హక్ ( %జ–నూజ%) కమ్యూనిటి హెల్త్ ఏవేరునెస్ కాంప్ కార్యక్రమాన్ని గురువారం ఎన్ఎస్ఎస్ , ఆర్ఆర్సి ( రెడ్ రిబ్బన్ క్లబ్) ద్వారా కమ్యూనిటీ హెల్త్ కేర్ అవేర్నెస్ క్యాంప్ పట్టణంలో గురువారం నిర్వహించారు. ఈ క్యాంప్ లో ఉచితంగా సామాన్య ప్రజలకు సుగర్, బిపి , బ్లడ్ గ్రూపింగ్ పరీక్ష, హీమోగ్లోబిన్ పరీక్షలను సుమారు వందమందికి నిర్వహించి రిపోర్ట్స్ వారికి అందించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ , ఆర్ఆర్సి కొఆర్డినేటర్ డా మదీనా పర్యవేక్షణలో ఈ పరీక్షలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో అద్యాపకులు వి . రామా రావు , సురేశ్ డా. శివ ప్రసాద్, , వీరభద్ర రావు, డా. బంగార్రాజు, సతీశ్, మేరీ రోజలీనా, పుష్పా, రాజేష్ అధ్యాపకేత సిబ్బంది సత్యనారాయణ , ధర్మ రాజు , దివ్య,రామలక్ష్మి కమల, కళావతి , కళాశాల విద్యార్థిని విద్యార్థులు, వలంటీర్లు పాల్గొన్నారు.

## దోకులూరులో పొలంబడి కార్యక్రమం నిర్వహణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 6:** గూడెం కొత్తవీధి మండలం పెదవలస పంచాయతీ పరిధిలోని దోకులూరు గ్రామంలో పొలంబడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. గిరిబాబు మాట్లాడుతూ, ఇటీవల తుఫాను కారణంగా వరి పంటలకు నష్టం వాటిల్లిన నేపథ్యంలో చీడపీడల నివారణకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే వరి పంట తరవాత పొలాలు ఖాళీగా ఉంచకుండా జీరో టిల్లేజ్ పద్ధతిలో మొక్కజొన్న సాగు చేయవచ్చని, అదేవిధంగా కొమ్ముశెనగ పంటను కూడా రైతులు సాగు చేయడం ద్వారా అదనపు లాభాలు పొందవచ్చని తెలిపారు.ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకంలో భాగంగా పప్పు దినుసు పంటలైన పెసర, మినుము విత్తనాలు రైతులకు ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే సైకిల్ వీడర్ను కూడా రైతులకు రాయితీ ధరల్లో అందజేస్తున్నట్టు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు నాగ శంకర్, గిరిజన వికాస్ సభ్యులు సత్యనారాయణ, బాలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# చింతపల్లిలోనే డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు చేయాలి


ప్రభుత్వాన్ని కోరిన ఏఎస్ఆర్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు కారే శ్రీనివాస్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 6:**అల్లూరి సీతారామరాజు జిల్లాలో డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వం పరిశీలిస్తుంటే, ఆ అథారిటీని చింతపల్లి ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలని జిల్లా కాంగ్రెస్ నాయకుడు కారే శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో జరిగిన జిల్లాల పునర్విభజనపై ఉపసంఘ సమావేశంలో, అల్లూరి జిల్లా విస్తీర్ణం విస్తారంగా ఉండడం వలన ప్రజలు ప్రభుత్వ సేవలు పొందడానికి దూర ప్రాంతాలకు ప్రయాణించాల్సి వస్తోందని, అందువల్ల డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు అవసరమని చర్చ జరిగినట్లు సమాచారం.ఈ నేపథ్యంలో కారే శ్రీనివాస్ మాట్లాడుతూ "డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు చేయాలనుకుంటే, అది చింతపల్లిలోనే ఉండాలి. ఈ ప్రాంతం చారిత్రకంగా, భౌగోళికంగా, సామాజికంగా ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంది," అన్నారు.అతను వివరించిన ప్రకారం, 2022లో అల్లూరి సీతారామరాజు జిల్లాను పాడేరు కేంద్రంగా ఏర్పాటు చేసినప్పుడు, పూర్వ విశాఖపట్నం జిల్లాలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధి దృష్ట్యా కొత్త జిల్లా ఏర్పాటు చేశారు. అయితే చింతపల్లి ప్రాంతం మాత్రం నిర్లక్ష్యానికి గురైందని పేర్కొన్నారు.1955లో గూడెం అసెంబ్లీ నియోజకవర్గం, 1962లో చింతపల్లి నియోజకవర్గం ఏర్పడి, 2009లో పునర్విభజనలో రద్దు కావడంతో, ఈ ప్రాంత అభివృద్ధి ఆగిపోయిందన్నారు. "అసెంబ్లీ నియోజకవర్గం ఉన్నప్పుడు ప్రభుత్వం నిధులు కేటాయించేది. ఇప్పుడు అధికారులు కూడా ఈ ప్రాంతం వైపు చూడట్లేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దకాలంగా మరమ్మతులు కాని ఆర్.వి.నగర్ %–% గూడెం కొత్తవీధి %–% సీలేరు %–% పాలగెడ్డ అంతర్ రాష్ట్ర రహదారి, ఇంకా పూర్తి కాని చింతపల్లి తహసీల్దార్ కార్యాలయ అదనపు భవనం, అభివృద్ధికి నోచుకోని చింతపల్లి ఏరియా ఆసుపత్రి, డాక్టర్ల నివాస భవనాలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్, పర్యాటక అతిథి గృహం పరిస్థితులు చూస్తే ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టమవుతుందని అన్నారు.చింతపల్లి వ్యవసాయపరంగా, పర్యాటకపరంగా కూడా ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందని గుర్తుచేసి"ఈ ప్రాంత ప్రజల మనోభావాలను గౌరవించి, ప్రభుత్వం చింతపల్లి, గూడెం కొత్తవీధి, కొయ్యూరు మండలాల అభివృద్ధి కోసం చింతపల్లిలో డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు చేయాలి," అని కారే శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు మన్యం వీరుడు.

* కొమరాడ గురుకుల బాలుర పాఠశాల. విద్యార్థి.



**గుమ్మలక్ష్మీపురం, కొమరాడ నవంబర్ 06 పెన్ పవర్.** రాష్ట్రస్థాయి పోటీలకు గురుకుల బాలుర పాఠశాల విద్యార్థి ఎంపిక.కొమరాడ మండలం.కొమరాడ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థి. ఉమ్మడి విజయనగరం జిల్లా ప్రాతిపదికన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ విజ్జి స్టేడియం విజయనగరంలో నిర్వహించిన.జావిలిన్ త్రో పోటీలలో అండర్ 17 విభాగంలో వి చరణ్,పదవ తరగతి.విద్యార్థి ప్రథమ స్థానం కైవసం చేసుకొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనందుకు చాలా గర్వంగా ఉందని విద్యార్థులను విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలనేదే నా ధ్యాయమని అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నామని ఆయన అన్నారు.విద్యార్థి వి.చరణ్ ను శిక్షణ ఇచ్చిన పిడి.పిఇటి లను ప్రధాన చార్యులు డి.లక్ష్మణరావు, మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# పట్టణ మండల అధ్యక్షులు దే అధికారం...



* అందరూ సమన్వయంతో పని చేయాల్సిందే.
* పార్టీకి సేవలు అందించన వారిని... గౌరవించాలి.
* బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి.

**తాడేపల్లిగూడెం,పెన్ పవర్, నవంబర్ 06.** పార్టీలో పట్టణ మండల అధ్యక్షులు అధికారమని వారి ఆధ్వర్యంలో సమన్వయంతో పనిచేయాలని బిజెపి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి అయినంపూడి శ్రీదేవి స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం తాడేపల్లిగూడెం గ్రీన్ ఏషియా కాంప్లెక్స్ స్టాలిన్ ఆదిత్య సముదాయ%శీ% లో జరిగిన బిజెపి తాడేపల్లిగూడెం పట్టణ సమావేశానికి పట్టణ అధ్యక్షులు దువ్వ శ్రీనివాస్ అధ్యక్ష వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షురాలు అయిన%శీ%పూడి శ్రీదేవి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఆదేశాలను శిరిసావహించి కలిసి పని చేయాలన్నారు. గృహ సంపర్క్ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో ప్రతిబూత్ లోనూ నిర్వహించాలన్నారు. శక్తి కేంద్రాల్లో కనీసం 11 మందితో కమిటీ ఏర్పాటు చేయాలని బూత్ కమిటీలను సమీక్షించి క్రియాశీలకంగా లేనివారిని స్థానంలో అవకాశం కల్పించి పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. దివంగత మాజీ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు మరణానంతరం పార్టీ కోసం ప్రస్తుత నియోజకవర్గ బాధ్యులు ఈతకోట తాతాజీ చేసిన కృషి అభినందనీయమన్నారు. త్వరలో పార్టీ రాష్ట్ర కమిటీ వివిధ పదవులు నియామకాలు చేపట్టనుందని తెలిపారు. నియోజకవర్గ ఇన్చార్జి ఈతకోట తాతాజీ మాట్లాడుతూ పార్టీ అదృష్టానం ఇచ్చిన కార్యక్రమాలను సమిష్టిగా నిర్వహించాలని పేర్కొన్నారు. గృహ సంపర్క కార్యక్రమం పట్టణ%శీ% లోని అన్ని బూతులు స్థాయిలో నిర్వహించాలన్నారు. శక్తి కేంద్రాలు, బూత్ కమిటీలు పటిష్టం చేసి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయికి తీసుకువెళ్లాలని కోరారు. బిజెపి గూడెం పట్టణ ఇన్చార్జ్ జి. పుల్లాజి మాట్లాడుతూ పట్టణంలో క్షేత్రస్థాయిలో శక్తి కేంద్రాలు బూత్ కమిటీలు పటిష్టంగా ఉంటే స్థానిక నాయకులతోపాటు పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. ఖాళీగా ఉన్న బూతులను వెంటనే కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. వివిధ పదవులు ఆశావాహులు తమ పేర్లను వివరాలను తమకు అందజేయాలని కోరారు. అందరూ కలిసి క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటింటా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రాచుర్యం చేయాలని, స్థానిక సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు.ఓబి సి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అయిన%శీ% బాలకృష్ణ మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేసినప్పుడే నాయకత్వం బలపడుతుందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను బూత్ స్థాయిలో ప్రజలకు తెలియజేస్తారని కోరారు. బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు గట్టి%శీ% మాణిక్యాలరావు మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు కలిసి క్షేత్రస్థాయిలో ప్రభుత్వ కార్యక్రమాలను తెలియజేయాలని కోరారు. అక్కడ సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తే స్థానిక నాయకత్వంతో పాటు పట్టణ నాయకత్వం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. గూడెం పట్టణ ఇన్చార్జి పుల్లాజి పట్టణంలో ఎనిమిది వార్డులు ఇన్చార్జీలు, బూత్ కమిటీలు, శక్తి కేంద్రాలు వివరాలను తెలుసుకుని నమోదు చేశారు. ఈ సమావేశంలో బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సింగం జగపతి రామయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచమర్తి నాగేశ్వరరావు, విశ్వకర్మ యోజన ఇన్చార్జి గురజాడ ఆనంద్ కుమార్,ఆత్మ నిర్భర్ భారత్ ఇన్ చార్జి రామగాని సత్యనారాయణ, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నేటి వెంకటలక్ష్మి, పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు,కనకదుర్గ ప్రసాద్, ఉపాధ్యక్షులు లచ్చిరెడ్డి సత్యనారాయణ, డి. శ్రీనివాస్, కార్యదర్శులు తుమరాడ చిన్న, కసిరెడ్డి నాగదుర్గ, మాదాసు సత్యవాణి,యర్నాల సూరిబాబు, సామినేని వెంకటరంగారావు, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి మారిశెట్టి నరసింహమూర్తి, రొక్కల నాగబుజ్జి,గోకా మహాలక్ష్మి,సన్నిధి లక్ష్మి దుర్గ, కళ్యాణి, కృష్ణకుమారి,తదితరులు పాల్గొన్నారు.

గృహసంపర్క్ : పార్టీ ఆదేశాల మేరకు గృహ సంపర్క కార్యక్రమంలో భాగంగా బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, నియోజకవర్గ ఇంచార్జి ఈతకోట తాతాజీ, పట్టణ ఇంచార్జి జి.. పుల్లాజీ, అయినం బాలకృష్ణ, గట్టిం మాణిక్యాల రావు, పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీను నాయకులు, వార్డు ఇన్ చార్జీలు ఇంటింటా గృహ సంపర్క్, స్వదేశీ స్టికర్ లను ఇళ్లపై అతికించారు. స్వదేశీ వస్తువుల కొనుగోలుకు ప్రాధాన్యం ఇచ్చి దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టతకు కృషి చేయాలనీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

## మండల కేంద్రంలోనే తాగునీరు కరువాయే..!

* హుకుంపేట లో సురక్షితమైన త్రాగునీరు సదుపాయం కల్పించాలి.!
* ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్.



**పెన్ పవర్ హుకుంపేట నవంబర్ 6:**అల్లూరి జిల్లా హుకుంపేట మండలం
హుకుంపేట మండల కేంద్రంలో గత 4 సంవత్సరాల నుండి తాగునీరు సదుపాయం లేక,మొదమాంబ కాలనీ, సిపిఎం కాలనీ, నిలగెడ్డవిధి గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.
సురక్షితమైన త్రాగునీరు సదుపాయం కల్పించాలని కోరుతూ బాధితులతో కలసి ఆదివాసి గిరిజన సంఘం నాయకులు,పంచాయితీ అధికారులకు,మండల స్థాయి అధికారులకు మరియు గత ఐటిడిఏ పిఓ ల దృష్టికి అనేక మరులు తీసుకు వెళ్ళాం అని గిరిజన సంఘం మండల కార్యదర్శి టి క్రిష్ణరావు,వార్డు మెంబర్ అన్నపూర్ణ అన్నారు అధికారులు నాయకులు చుట్టూ తిరిగిన ప్రతిఫలం మాత్రం శూన్యం అంటూ ఓ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు తాగునీరు సదుపాయం కల్పించాడంలో అధికారులు విఫలమయ్యారు మరియు తీవ్ర నిర్లక్ష్యం కూడా చేస్తున్నరన్నారూ.
తాగునీరు సదుపాయం కల్పించాడం కోసం లక్షల రూపాయలు వెచ్చించి గుత్తేదారులకు సొమ్ము చేస్తున్నారే తప్ప,ప్రజలకు తాగునీరు అందించలేదన్నారు.నిధులు ఉన్న అధికారులు నిర్లక్ష్యం కారణంగానే ప్రజలు త్రాగు నీటికి నోచుకోలేదన్నారు.క్షేత్ర స్థాయిలో అధికారులు పర్యవేక్షణ లేకపోవడమే ఇందుకు కారణం అంటూ ఆరోపిచారు.
త్రాగు నీటి సమస్యపై రేపటి ప్రజావాణిలో కలెక్టర్ దృష్టికి తీసుకు వెళతామని వారు అన్నారు.ఇందులో భాగంగానే ఈరోజు బాధిత ప్రజలనుండి పిర్యాదు తీసుకోవడం జరిగిందన్నారు. కలెక్టర్ తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు.ఈకార్యక్రమానికి శాఖ కార్యదర్శి డి కృష్ణమూర్తి నాయకులు పి లింగమూర్తి వార్డు మెంబర్ అన్నపూర్ణ రావణమ్మ, లక్ష్మి,నీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## జీసీసీ చైర్మన్ కిడారి పై అసత్య ఆరోపణలు సరి కాదు, కిడారి రాజకీయ ఎదుగుదల ఓర్వలేకే కిడారిపై అసత్య ప్రచారాలు,

టీడీపీ డివిజన్ నాయకులు దారేలా సర్పంచ్, పాంగి పాండురంగస్వామి

**పాడేరు,పెన్ పవర్,నవంబర్ 6::** అల్లూరి జిల్లా పాడేరు కేంద్రం నుండి విశాలాంధ్ర పత్రికలో జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ పై వచ్చిన ఆరోపణపై టిడిపి డివిజన్ నాయకులు దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ఘాటుగా స్పందించారు జీసస్ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ రాజకీయాల్లో నిజాయితీగా ఉంటు ప్రజాసేవ చేస్తూ ప్రజల పక్షన్న ఉంటున్న శ్రావణ్ కుమార్ పై విశాలాంధ్రలో శ్రావణ్ కుమార్ అనుచరులు ఎవరికో బెదిరిస్తున్నారని రావడానికి తీవ్రంగా ఖండిస్తున్నానని శ్రావణ్ కుమార్ పేరు చెప్పి ఎవరు ఎవరిని బెదిరించవలసిన పని అంత అవసరం లేదని చింతపల్లి ప్రాంతంలో ఉన్న ఇల్లు అమ్మినవారు కొన్నవారు అందరూ బాగానే ఉన్నారని మధ్యలో చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కు సంబంధం ఏమిటని అబద్ధపు ఆ వాస్తవాలు ప్రచూరించడం వల్ల మీడియా వ్యక్తులపై నమ్మకం తగ్గుతుందని ప్రతి విలేకరిని జీసస్ చైర్మన్ అన్నా అని సంబోధించి మాట్లాడుతారని ప్రతి ఒక్కరితో మర్యాదపూర్వకంగా మాట్లాడే కిడారిపై ఇటువంటి రాతలు రాయడం మానుకోవాలని ప్రతి వ్యక్తికి వ్యక్తిగత విషయాలు అనేక ఉంటాయి వ్యక్తుల యొక్క వ్యక్తిగత విషయాలను నాయకులను ఆపదించడం సరికాదని ఇది మీడియా మిత్రులు గమనించాలని గతంలో కిడారి సర్వేశ్వరరావు పై అనావసరపు వార్తలు అబద్ధపు వార్తలు రాయటం వల్ల సర్వేశ్వరరావు ను కోల్పోయే పరిస్థితి వచ్చిందని ప్రజాసేవ చేసే వ్యక్తులపై అబద్ధపు అనవసరపు సంబంధం లేని విషయాలను ప్రచురించటం వల్ల కిడారి అభిమానుల మనోభావాలు గాయపరిచే విధంగా ఉంటుందని నిజాయితీగా రాజకీయాలు చేసే ప్రజాసేవకే అంకితమైన శ్రావణ్ పై ఇటువంటి ఆరోపణలు మానుకోవాలని ఇది కేవలం కిడారి రాజకీయ ఎదుగుదలను చూస్తూ ఓర్వలేక ఎటువంటి ఆరోపణలు చేస్తున్నారని టిడిపిటిడిపి డివిజన్ నాయకులు దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు సగర సుబ్బారావు కర్జా అచ్చిబాబు తదితరాలు ఉన్నారు.

## చేబ్రోలులో బూరుగుపల్లి ఆంజనేయులు విగ్రహా ఆవిష్కరణ



**చేబ్రోలు, పెన్ పవర్ నవంబర్ 6 :**ఉంగుటూరు మండలం చేబ్రోలు గ్రామంలో బూరుగుపల్లి భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో బూరుగుపల్లి ఆంజనేయులు విగ్రహా ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు నియోజకవర్గ శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు, గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి రాజు కలిసి పాల్గొన్నారు.
ఇద్దరు ప్రజాప్రతినిధులు ఆంజనేయుల విగ్రహాన్ని ఆవిష్కరించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పెట్రోల్ బంక్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ను ప్రారంభించారు.
ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన బూరుగుపల్లి ఆంజనేయులు అందరికీ ఆదర్శప్రాయులని, చేబ్రోలు రైల్వే గేట్ అండర్పాస్ దారిని సొంత నిధులతో నిర్మించిన ఆయన త్యాగనిరతి స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు.
కార్యక్రమం అనంతరం విజయవాడ రమేష్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, గ్రామ సర్పంచ్ రాందే లక్ష్మి సునీత, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జర్రెల పంచాయతీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### 3.50 లక్షల నిధులతో సీసీ రోడ్ శంకుస్థాపన



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్ నవంబర్ 6:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని జర్రెల పంచాయతీ పరిధిలోని కొండకించంగి, లబ్బంగిగుంట గ్రామాల్లో గురువారం 3.50 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమాన్ని గూడెం కొత్త వీధి టీడీపీ మండల అధ్యక్షులు పొత్తూరు కొండలరావు, స్థానిక సర్పంచ్ మరియు కూటమి నాయకుల ఆధ్వర్యంలో చేపట్టారు.కొండ కించంగి ఘాటి రోడ్డు మరమ్మత్తులను 70 మీటర్ల పొడవుతో పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టారు.ఈ కార్యక్రమంలో జర్రెల గ్రామ కమిటీ అధ్యక్షులు ముర్ల సంతోష్, పీ బాబురావు (యూనిట్ ఇంచార్జ్), బి. రాజుబాబు (బూత్ ఇంచార్జ్), టీడీపీ నాయకులు ఎం. రంగారావు, ఎస్. అనిల్, ఎం. చిన్నబ్బాయి, వైసీపీ గ్రామ పెద్ద కొర్ర సీతారాం, పి. రాంబాబు, బిజెపి రామచందర్, పిసా అధ్యక్షులు అప్పారావు, నాగేశ్వరావు, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మామిడి రమ్యకు మిర్రర్ రైటింగ్ లో డాక్టరేట్ -ప్రేరణగా నిలిచిన యువతీ






**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,నవంబర్ 6:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం
పెదవలసకు చెందిన యువ రచయిత్రి మామిడి రమ్య ఇప్పుడు గర్వంగా డాక్టరేట్ పొందారు. ఒయాసిస్ గ్లోబల్ యూనివర్సిటీ నుంచి ఆమె మిర్రర్ రైటింగ్‌లో చేసిన కృషి, ప్రతిభకు గుర్తింపు లభించింది.మిర్రర్ రైటింగ్‌లో ఇప్పటికే పలు అవార్డులు పొందిన రమ్యకు, తాజాగా డాక్టరేట్ ధృవీకరణ పత్రం ఆన్‌లైన్ ద్వారా అందింది. ఆమె సాధన, పట్టుదల, మరియు సృజనాత్మకత యువతకు ప్రేరణగా నిలుస్తున్నాయి.డాక్టరేట్ అందుకున్న రమ్యకు కుటుంబ సభ్యులు, స్నేహితులు పలు అభినందనలు తెలియజేస్తున్నారు. మామిడి రమ్య యువతలో ప్రతిభ, కృషి, మరియు కలలను సాధించే శక్తి ఉన్నదని సాక్ష్యంగా నిలుస్తోంది.

# డంపింగ్ యార్డ్ కు త్వరలోనే శాశ్వత పరిష్కారం చేస్తాము.స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్



**గాజువాక:పెన్ పవర్, నవంబర్ 06:**జివియంసి. 76వ వార్డు గంగవరం పోర్ట్ రోడ్ లో గల డంపింగ్ యార్డ్ ను గాజువాక నాయకులతో కలిసి పర్యటించిన సందర్భంగా స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ గాజువాక తెలుగుదేశం కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టాభిరామ్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు ,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు డంపింగ్ యార్డ్ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతో డంపింగ్ యార్డ్ సందర్శించామని అన్నారు.
డంపింగ్ యార్డ్ పరిసరాలలో వ్యర్థాల వలన స్థానికంగా ఉంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలుసుకున్నట్లు తెలిపారు.
జీవీఎంసీ అధికారులను విజయవాడ కార్పొరేషన్ కార్యాలయం రావాలని ఆదేశాలు జారీ చేశామని అన్నారు. త్వరలోనే డంపింగ్ గాడు శాశ్వత పరిష్కారానికి దారి చూపుతామని హామీయిచ్చారు.కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్,గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ రావు, కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు,గంధం శ్రీనివాసరావు, 73వ వార్డు అధ్యక్షులు సింగూరి అనంత్, గాజువాక బీసీ సెల్ అధ్యక్షుడు తమిరె శివప్రసాద్, బీసీ సెల్ నాయకులు సత్యారావు మాధవ్ వెంకటేశ్వరరావు చంద్రరావు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలకు అన్యాయం జరగకూడదు.

- జోన్ వన్ ఆర్ జేడి విజయ భాస్కర్.





**గుమ్మలక్ష్మీపురం నవంబర్ 06.పెన్ పవర్.** మండలంలో జోన్ వన్ ఆర్ జె డి విజయ్ భాస్కర్ గురువారం నాడు పర్యటన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వినతి మేరకు గతంలో ద్రవ్య సహాయ పాఠశాలలుగా ఉన్నటువంటి దుమ్మంగి,బుద్దిడి,పి ఆమిటి.పాఠశాలలో ఎన్నో సంవత్సరాల నుండి మూతపడి ఉన్నాయి.వాటిని ప్రభుత్వ పాఠశాలలు గా మార్చుటకు మూతపడిన పాఠశాలను పరిశీలించడం జరిగినది.ఈ పాఠశాలలు కచ్చితంగా అవసరమని ఆ ఊర్లో చదువుకున్న బడి ఈడు పిల్లలకు అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతో ఇక్కడ ప్రభుత్వ పాఠశాల ఏర్పాటుకు కావలసిన వసతుల ఏర్పాటు చేసేందుకు పరిశీలించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి.చంద్రశేఖర్ కూటమి నాయకులు కద్రక మలేష్.మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కొండారెడ్డి అరెస్టు రాజకీయ కక్షతోనే కుట్ర

- వైయస్సార్సీపీ నేతల ఆగ్రహం
- సీసీటీవీ ఫుటేజ్‌లో ఎఫ్ఐఆర్ వివరాలు తప్పుడు అని తేల్చిన వైయస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు కె.కె. రాజు, గుడివాడ అమర్నాథ్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 06 :**విద్యార్థి నేత కొండారెడ్డిపై నమోదు చేసిన డ్రగ్స్ కేసు పూర్తిగా రాజకీయ కక్షసాధింపే అని వైయస్సార్సీపీ నేతలు తీవ్రంగా విమర్శించారు. విశాఖలోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన అనకాపల్లి జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్నా థ్, విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షుడు కెకె రాజు తెలిపారు"ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రభుత్వం వైఫల్యాలను ప్రశ్నించినందుకే కొండారెడ్డిపై కుట్రపూర్వకంగా తప్పుడు కేసు బనాయించా రు" అని అన్నారు.
"అక్రమ అరెస్టు – సాక్ష్యాలు స్పష్టంగా ఉన్నాయి"
కొండారెడ్డి అరెస్టుకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్, జీపీఎస్ ట్రాకింగ్ డేటా ఆధారంగా పోలీసులు ఎఫ్ఐఆర్‌లో నమోదు చేసిన సమయాలు పూర్తిగా తప్పుడు అని నేతలు తెలిపారు. నవంబర్ 2వ తేదీ సాయంత్రం 5.40 గంటలకు అరెస్ట్ చేశామని ఎఫ్ఐఆర్‌లో రాసినా, ఫుటేజ్ ప్రకారం ఉదయం 7.10 గంటలకు మద్దిలపాలెం వద్దే టాస్క్‌ఫోర్స్ పోలీసులు కొండారెడ్డిని అదుపులోకి తీసుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది.
కెకె రాజు మాట్లాడుతూ, "కొండారెడ్డి తండ్రి సేకరించిన ఆధారాల ప్రకారం, పోలీసులు ముందుగానే రాసుకున్న కథ ప్రకారం న్యూకో లనీ ప్రాంతంలో అరెస్ట్ చేసినట్టుగా తప్పుడు ఆధారాలు సృష్టించారు. స్వాధీనం చేసుకున్న ఓలా స్కూటర్‌ను పోలీసులు ఉద్దేశపూర్వకంగా 14 కిలోమీటర్లకు పైగా నడిపి ఫేక్ డేటా సృష్టించారు. ఇది స్పష్టమైన అక్రమం" అని తెలిపారు.
"టీడీపీ స్క్రిప్ట్ ప్రకారం పోలీసులు పనిచేస్తున్నారు"
"సాయంత్రం అరెస్ట్ చేశామని చెబుతూనే, తెల్లవారుజామునే టీడీపీ సోషల్‌మీడియా అకౌంట్లలో కొండారెడ్డి ఫోటోలు పోస్ట్ చేయడం ఎలా సాధ్యం? పోలీసులు టీడీపీకి ముందే సమాచారం ఇచ్చారా? లేక వారే ఆదేశాలపై పనిచేస్తున్నారా?" అని గుడివాడ అమర్నాథ్ ప్రశ్నించారు.ఆయన అన్నారు, "వైయస్సార్సీపీ విద్యార్థి విభాగ నాయకుడిపై ఈ విధంగా అక్రమ చర్యలు చేయడం ప్రభుత్వం నీచరాజకీయాల నిదర్శనం. తాను ఏ తప్పూ చేయలేదని, ఏ పరీక్షకైనా సిద్ధమని కొండారెడ్డి జడ్జి ఎదుట స్పష్టంగా చెప్పాడు. అయినా ప్రభుత్వం కుట్రలతో విద్యార్థుల జీవితాన్ని నాశనం చేయడానికి ప్రయత్నిస్తోంది" అని అన్నారు.
"ఏయూ ప్రతిష్ఠను దిగజార్చే కుట్ర"
కెకె రాజు మాట్లాడుతూ, "కొండారెడ్డి ఏయూలో చదువుతున్నాడంటూ తప్పుడు వార్తలు రాయించి, ఆంధ్రా యూనివర్సిటీ ప్రతిష్ఠను దిగజార్చాలనే కుట్ర జరుగుతోంది. వాస్తవానికి ఇతర ఇద్దరు విద్యార్థులు దాడి ఇంజనీరింగ్ కాలేజ్, గీతం యూనివర్సిటీలకు చెందినవారు. వారి పేర్లను మాత్రం బయటపెట్టలేదు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.
"హోంమంత్రి సమాధానం చెప్పాలి"
హోంమంత్రి అనిత వైయస్సార్సీపీ నాయకులపై అవాస్తవ వ్యాఖ్యలు చేయడం తగదని, "విద్యార్థి జీవితాన్ని నాశనం చేస్తూ రాజకీయ లబ్ధి కోసం వ్యవహరిస్తున్నారు" అని నేతలు విమర్శించారు."తప్పుడు కేసుతో ప్రజలను తప్పుదారి పట్టించేందుకు చంద్రబాబు, లోకేశ్‌లు స్క్రిప్ట్ రాశారు. పోలీసులు ఆ స్క్రిప్ట్‌నే అమలు చేస్తున్నారు" అని గుడివాడ అమర్నాథ్ తీవ్రస్థాయిలో విమర్శించారు.
"న్యాయపోరాటం కొనసాగుతుంది"
"కొండారెడ్డి కుటుంబానికి వైయస్సార్సీపీ పూర్తి అండగా ఉంటుంది. పార్టీ తరఫున న్యాయపో రాటం చేస్తాం. ఈ తప్పుడు కేసు వెనుక ఉన్న అసలు కుట్రలను బయటపెడతాం" అని వారు ప్రకటించారు.

# నగరంలో తృప్తి క్యాంటీన్ ప్రారంభం.

ప్రజలకు అందుబాటులో తక్కువ ధరలలో నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలు.







**విశాఖ, పెన్ పవర్ నవంబర్ 6:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయ సాధన దిశగా విశాఖ నగరంలో ప్ర ప్రదమంగా తృప్తి క్యాంటీన్ ఆర్కే బీచ్ సమీపంలో ప్రారంభించడం జరిగిందని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ తో, జీవీఎంసీ యు సి డి ప్రాజెక్టు డైరెక్టర్ పిఎం సత్యవేణి లతో కలిసి ఆర్కే బీచ్ లో తృప్తి కాంటీన్ ను ప్రారంభించి ప్రజలకు అందుబాటులో ఉంచారు.
ఈ కార్యక్రమంలో నగర మేయర్ మాట్లాడుతూ డ్వాక్రా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రుటా తృప్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయాలనే ఆశయ సాధన దిశగా ప్రప్రదంగా విశాఖ నగరంలో ఆర్కే బీచ్ లో తృప్తి క్యాంటీన్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. విశాఖ నగరంలో ఐదు క్యాంటీన్లు ప్రారంభించవలసి ఉందని ముందుగా ఆర్కే బీచ్ లో ప్రారంభించడమైనదన్నారు. ఇది పూర్తిగా డ్వాక్రా మహిళలచే నిర్వహింపబడుతుందని వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఈ క్యాంటీన్లను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారన్నారు. అతి తక్కువ ధరలతో నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలు తృప్తి క్యాంటీన్ లో లభిస్తాయన్నారు. ప్రజలు ఈ తృప్తి క్యాంటీన్లను వినియోగించుకోవాలని మేయర్ విజ్ఞప్తి చేశారు.
అనంతరం తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘ మహిళలను, డ్వాక్రా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అనేక సంక్షేమ పథకాలను, కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశ పెడుతున్నారని , ఆ దిశగా నగరంలో ప్రప్రదంగా తృప్తి క్యాంటీన్ ను ఆర్కే బీచ్ లో ప్రారంభించి ప్రజలకు నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను తక్కువ ధరల్లో అందుబాటులో ఉంచామన్నారు.
అనంతరం దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను, మౌలిక సదుపాయాలను ప్రజలకు అందిస్తుందని అందులో భాగంగా ముఖ్యంగా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ ఆరోగ్య భద్రతను కల్పిస్తూ వారికి వ్యాపార మార్గాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. నేడు ప్రారంభమైన తృప్తి కాంటీన్ లో ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.
అనంతరం ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.ఎం సత్యవేణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ తృప్తి క్యాంటీన్లను మహిళలచే నిర్వహించబడుతుందని మహిళల ఆర్థిక బలోపేతం దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ తృప్తి క్యాంటీన్లను ప్రజలు వినియోగించుకోవాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో జీవీఎంసీ యు సి డి ఏపీడీలు, సివోలు, రిసోర్స్ పర్సన్లు ,స్వయం సహాయక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల ప్రైవేటీకరణతో పేదల ఆరోగ్యానికి దెబ్బ

జోలపుట్టు పంచాయతీ వైసిపి అధ్యక్షుడు సీసా దశరథ్.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 06.** మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేస్తే పేదల ఆరోగ్యానికి పెద్ద దెబ్బ అని జోలపుట్టు పంచాయతి వైసిపి అధ్యక్షుడు సీసా దశరథ్ అన్నారు. ఈ సంధర్భంగా గురువారము ఆయన మాట్లాడుతూ.. మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణను కుయిలంగి, మొంజాపుట్ గ్రామాలలో నిర్వహించమన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటుకరణతో పేద విద్యార్థులకు అధిక ఫీజులు వల్ల వైద్య విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. అనంతరం వైసిపి అల్లూరి జిల్లా జెసిఎస్ కోఆర్డినేటర్ అరబీరు జగబంధు మాట్లాడుతూ.. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వల్ల ప్రభుత్వ ఆస్తులు ప్రైవేట్ సంస్థల చేతులకు వెళ్తాయని, అవి పేదల ఆరోగ్య సంరక్షణపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. తక్షణమే ప్రభుత్వం ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జోలపుట్టు సర్పంచ్ నిలకంఠం, వైస్ సర్పంచ్ బోడ్నాయిక్ రాంచందర్, పార్టీ సలహాదారులు ఎండి సులేమాన్, పంచాయితీ వైసిపి కార్యదర్శి గడుతుల గణపతి, నాయకులు భగత్ రామ్, బుద్ధ, కామేశ్వరావు, చిక్కు, బలరాం, భగవాన్, సుభా, విజయకుమార్, చిన్నబాబు, మచ్చేరాజు, నాగేష్, సోమర, గురుమూర్తి, రామూర్తి, గున్నయ్య వైసీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ లబ్ధిదారులు వలస వెళ్లకూడదు



- గ్రామాలలో వంద రోజుల పని దినాలు కల్పిస్తాం.
- మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే ధర్మరావు.

**ముంచంగిపుట్టు, పెన్పవర్, నవంబర్ 06.**ఉపాధి హామీ పథకం ద్వారా వంద రోజుల పని దినాలు కల్పిస్తామని, ఎవరు వలస వెళ్లొద్దని ఉపాధి హామీ పథకం లబ్ధిదారులకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి హామీ ఇచ్చారు. మండలంలో గల పెద్దగూడలో ఎన్ఆర్ఈజీఎస్ గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభలో పాల్గొన్న ఎంపీడీవో మాట్లాడుతూ.. ఉపాధి హామీ పని దినాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. హార్టికల్చర్ లో భాగంగా టెర్రసింగ్, మొక్కలకు గొప్పులు తీయడం, కంచెలు కట్టడం వంటి పనులు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా కల్పిస్తామన్నారు. పంచాయతీల గల పలు సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవో దృష్టికి తీసుకొచ్చినట్లు టిడిపి మండల ట్రెజరర్ వంతల జగదీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# అమరావతి చుట్టూఓఆర్ఆర్



**రాజమండ్రి, నవంబర్ 6, పెన్ పవర్:** అమరావతి రాజధాని లో మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించి అడుగులు శరవేగంగా పడుతున్నాయి. అందుకు సంబంధించి కీలక అప్డేట్ ఒకటి వచ్చింది. అమరావతికి మణిహారంగా నిలవనున్న ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఎందుకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియలో కదలిక వచ్చింది. 11 మండలాల్లోని 40 గ్రామాల్లో భూసేకరణకు కసరత్తు ప్రారంభం అయింది. ఈ భూ సేకరణ ప్రక్రియను పర్యవేక్షించే ప్రత్యేక అధికారిగా శ్రీవాత్సవ నియమితులైన సంగతి తెలిసిందే. ఆయన ఇప్పుడు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. భూ సేకరణకు సంబంధించిన అంశాలపై ఫోకస్ చేశారు. దాదాపు 12 ప్యాకేజీలుగా విభజించి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించాలన్నది ప్రణాళికగా తెలుస్తోంది. మొత్తం ఐదు జిల్లాల్లో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు కోసం భూ సేకరణ చేపట్టనున్నారు.హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు మాదిరిగా దీనిని నిర్మించనున్నారు. 11 మండలాలలోని 40 గ్రామాల్లో ఔటర్ రింగ్ రోడ్డు కోసం భూసేకరణ చేపట్టాల్సి ఉంది. దాదాపు 4792 ఎకరాలను సమీకరించనున్నారు. ప్రధానంగా దుగ్గిరాల, కొల్లిపర, తెనాలి, గుంటూరు తూర్పు, చేబ్రోలు, వట్టిచెరుకూరు, గుంటూరు పశ్చిమ, తాడికొండ, మేడికొండూరు, మంగళగిరి, పెదకాకాని మండలాల్లో భూ సేకరణ చేపట్టనున్నారు. ఇప్పటికే అన్ని మండలాల రెవెన్యూ అధికారులకు షెడ్యూల్ ఇచ్చారు. ఇప్పటికే రెవెన్యూ అధికారులు నేషనల్ హైవే అధికారులతో కలిసి ఏడు మండలాల్లో పర్యటన పూర్తి చేశారు.అమరావతి రాజధాని చుట్టూ 190 కిలోమీటర్ల పొడవుతో అవుటర్ రింగ్ రోడ్డు నిర్మించాలన్నది ప్రణాళిక. ఈ ప్రాజెక్టు కోసం జాతీయ రహదారుల సంస్థ డిపిఆర్ సిద్ధం చేసింది. ఢిల్లీలోని జాతీయ రహదారుల సమస్త ప్రధాన కార్యాలయానికి పంపింది. దాదాపు 25 వేల కోట్ల రూపాయలతో ఈ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేయాలన్నది ప్రణాళిక. హైదరాబాద్కు మణిహారంగా నిలిచే ఔటర్ రింగ్ రోడ్డు పొడవు 158 కిలోమీటర్లు. అంటే అమరావతి రాజధాని లో 190 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తే.. అమరావతికి ఇది మణిహారంగా మారనుంది. 140 మీటర్ల వెడల్పుతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించి భూ సేకరణ జరగనుంది. ఐదు జిల్లాల్లో జరిగే భూ సేకరణ కోసం ఒక్కో జిల్లాకు ఒక్కో జాయింట్ కలెక్టర్ ను నియమించింది. త్వరలో భూ సమీకరణ ప్రారంభం కానుంది.

# రాజకీయాలకు పురందరేశ్వరి గుడ్ బై



**రాజమండ్రి, నవంబర్ 6, ( పెన్ పవర్:**రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు పురంద్రీశ్వరి సంచలన నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. రాజకీయాల నుంచి వైదొలగాలని భావిస్తున్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు కుమారుడు హితేశ్ చెంచురామ్ వచ్చే ఎన్నికల్లో ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. ఈ మేరకు కుటుంబ సభ్యుల నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ లభించినట్లు ప్రచారం జరుగుతుంది. ఇటీవల కాలంలో నారా చంద్రబాబు నాయుడు, దగ్గుబాటి వెంకటేశ్వరరావు కుటుంబాల మధ్య సయోధ్య నెలకొనడంతో వచ్చే ఎన్నికల్లో ఆయనను పోటీకి దింపాలని కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇప్పటికే దగ్గుబాటి వెంకటేశ్వరరావు రాజకీయాల నుంచి రిటైర్ అయ్యారు. ఆయన పుస్తకాలు రాసుకుంటూ, మనవళ్లతో గడుపుతూ కాలక్షేపం చేస్తున్నారు. రాజకీయాల్లోకి తన కుమారుడు హితేశ్ చెంచురామ్ ను ఎప్పటి నుంచో రాజకీయాల్లోకి తీసుకురావాలని భావించినా కొన్ని అడ్డంకుల కారణంగా అది సాధ్యం కాలేదు.. ఇప్పుడు దగ్గుబాటి పురంద్రీశ్వరి రాజకీయాల్లో ఉన్నారు. ఆమె రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలిగా ఉన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు 1990వ దశకంలో రాష్ట్ర రాజకీయాలను శాసించిన నేత. ఆయన రాజకీయాలకు దూరం కావడంతో పాటు పురంద్రీశ్వరి కూడా అదే నిర్ణయానికి వచ్చేటట్లు కనపడుతుంది. ఆమె కేంద్రమంత్రిగా పనిచేశారు. రెండుసార్లు పార్లమెంటు సభ్యురాలిగా పనిచేశారు. ఆమె కూడా ఇక రాజకీయాల నుంచి రిటైర్ మెంట్ తీసుకుని కుమారుడు హితేశ్ చెంచురామ్ ను రాజకీయాల్లోకి తీసుకు వచ్చి తమ కుటుంబం నుంచి ఒకరు రాజకీయాల్లో కొనసాగేలా చూడాలన్నది కుటుంబ సభ్యుల నిర్ణయంగా కనిపిస్తుంది. అయితే దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ ను ఎక్కడి నుంచి పోటీ చేయించాలన్న దానిపై ఇంకా క్లారిటీ రాలేదంటున్నారు. 2019 ఎన్నికలకు ముందే దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ వైసీపీ లో చేరారు. అయితే నాడు ఆ ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఆయన విదేశాల్లో ఎక్కువ కాలం ఉన్నందున కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తినందున ఆయన స్థానంలో 2019 ఎన్నికల్లో దగ్గుబాటి వెంకటేశ్వరరావు పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అయితే నాటి నుంచి ఆయన రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఇక పురంద్రీశ్వరికి కూడా కేంద్ర మంత్రి పదవి రాకపోవడంతో ఇక రాజకీయాలకు స్వస్తి చెప్పాలని భావిస్తున్నారట. అందుకే వచ్చే ఎన్నికల్లో దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ టీడీపీ నుంచి పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారని, ఇందుకు చంద్రబాబు కూడా ఓకే చెప్పినట్లు పార్టీ వర్గాల్లో నడుస్తుంది. దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ ను పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయట.

# పితానికి మంత్రి యోగం..

**ఏలూరు, నవంబర్ 6, పెన్ పవర్:** మాజీ మంత్రి పితాని సత్యనారాయణ తన కంటూ ఒక రోజు వస్తుందని బలంగా నమ్ముతున్నారు. తన ప్రధాన అనుచరులకు కూడా ఇదే చెబుతున్నారట. పితాని సత్యనారాయణ సీనియర్ నేతగా ఆయన పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక సామాజికవర్గానికి బలమైన నేత. ఆయన వెంటే లక్కు ఉంటుందని అందరూ భావిస్తారు. పార్టీ మారినా అధికారంలోకి రావడమే కాకుండా మంత్రి పదవి కూడా ఇంటికి వచ్చి తలుపుతడుతుందని ఆయన అనుచరులు భావిస్తారు. ఆయన ఉన్న పార్టీ అధికారంలోకి వస్తే చాలు తమ నేతకు మంత్రి పదవి గ్యారంటీ అని విశ్వసిస్తారు ఆయన అనుచరులు. బలమైన శెట్టిబలిజ సామాజికవర్గానికి చెందిన పితాని సత్యనారాయణకు ఈసారి మాత్రం మంత్రివర్గంలో స్థానం దక్కలేదు. పితాని సత్యనారాయణ కు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రి పదవి దక్కింది. ఎన్నికలకు ముందు పార్టీలోకి వచ్చినా చంద్రబాబు పితానికి ఆలస్యంగానైనా మంత్రి పదవి ఇచ్చారు. బలమైన శెట్టి బలిజ సామాజిక వర్గం కావడం, ఆయన సామాజిక వర్గం ఐదారు శాసనసభ నియోజకవర్గాల్లో బలంగా ఉండటంతో ప్రతి పార్టీ ఆయనకు మంత్రి పదవి ఇవ్వడం ఎప్పుడూ జరుగుతుంది. పెనుగొండ, ఆచంట నుంచి నాలుగు సార్లు పితాని సత్యనారాయణ ఎమ్మెల్యేగా గెలిచారు. రెండుసార్లు మంత్రి పదవిని దక్కించుకున్నారు. శెట్టి బలిజ సామాజికవర్గానికి చెందిన పితాని సత్యనారాయణ కాంగ్రెస్, టీడీపీ హయాంలో ఒక వెలుగు వెలిగారు. ఆయన తొలుత వైసీపీలో చేరాలనుకుని 2014లో ఆయన టీడీపీలో చేరి తిరిగి ఎన్నికయ్యారు. 2019 ఎన్నికల్లో జగన్ హవా ముందు ఆయన ఓటమి పాలయినా పార్టీలో ఉండి తిరిగి గెలుపొందారు. మొన్నటి శాసనసభ ఎన్నికల్లో ఆచంట నియోజకవర్గం నుంచి పితాని సత్యనారాయణ గెలిచారు. ఇటు కూటమి కూడా అధికారంలోకి వచ్చింది. కానీ మంత్రి పదవి మాత్రం దక్కలేదు. ఆయన స్థానంలో తూర్పు గోదావరి జిల్లాకు చెందిన వాసంశెట్టి సుభాష్ కు మంత్రి పదవి దక్కింది. వాసంశెట్టి సుభాష్ కూడా శెట్టి బలిజ సామాజికవర్గానికి చెందిన వారే. దీంతో పితాని సత్యనారాయణకు మంత్రి పదవి దక్కకుండా పోయింది. రామచంద్రాపురం నియోజకవర్గం నుంచి తొలిసారి గెలిచిన వాసంశెట్టి సుభాష్ పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు అసంతృప్తిగా ఉన్నారని, తమ నేత పితాని సత్యనారాయణకు ఖచ్చితంగా విస్తరణలో కేబినెట్ లో చోటు దక్కుతుందని జోరుగా ప్రచారం చేస్తున్నారు. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి. అయితే పశ్చిమ గోదావరి జిల్లాలో పట్టున్న నేత పితానికి మంత్రి పదవి ఇస్తారా? వాసంశెట్టిని కొనసాగిస్తారా? అన్నది తెలియాల్సి ఉంది.

# జనసేన ఎమ్మెల్యే పై కుట్ర జరుగుతుందా?

**విజయనగరం, నవంబర్ 6, పెన్ పవర్:**
జనసేన ఎమ్మెల్యే లోకం నాగ మాధవికి కూటమి పార్టీలోని నేతలకు అస్సలు పడటం లేదు. గత ఎన్నికల్లో అనూహ్యంగా విజయనగరం జిల్లా నెలిమర్ల నుంచి లోకం నాగ మాధవి జనసేన టిక్కెట్ తెచ్చుకున్నారు. కూటమి పార్టీల ఐక్యతతో మాధవి నెలిమర్ల నుంచి గెలుపొందారు. అయితే గెలిచిన నాటి నుంచి లోకం మాధవికి, నియోజకవర్గంలోని టీడీపీ నేతలకు మధ్య గ్యాప్ బాగా పెరిగింది. టీడీపీ నేతలను కేర్ చేయకపోవడంతో పాటు తనకు కావాల్సిన వారికే పనులు కట్టబెట్టడం వంటివి మాధవిపై టీడీపీ నేతలకు ఆగ్రహం కలిగించాయి. దీంతో గత కొంతకాలంగా సోషల్ మీడియాలో లోకం మాధవికి వ్యతిరేకంగా కూటమిలోని మిత్రులే పోస్టులు పెడుతున్నారు.అధికారులకు కూడా ఎమ్మెల్యే మాధవి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారట. తాను తప్ప ఎవరేం చెప్పినా పనులు చేయవద్దంటూ అందరి అధికారులకు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. ఎవరి సిఫార్సు లేఖలను పరిగణనలోకి తీసుకోవద్దని కూడా హుకుం జారీ చేశారు. దీంతో ఈ విషయాన్ని టీడీపీకి చెందిన నాయకులు తమ పార్టీ నాయకత్వానికి, జిల్లా మంత్రికి కూడా తెలియజేసినా లోకం మాధవి డోన్ట్ కేర్ అంటుండటంతో ఏమీ చేయలేక నిస్సహాయతతో ఉండిపోయారంటున్నారు. అయినా సరే వచ్చే ఎన్నికల నాటికి లోకం మాధవిని పూర్తిగా సైడ్ చేసే పనిలోనే కూటమి పార్టీలోని నేతలు ఉన్నారన్నది మాధవి అనుచరులు చెబుతున్నారు. కానీ మాధవి మాత్రం తగ్గేదేలేదంటూ తన పని తాను చేసుకు వెళుతున్నారు. తాజాగా జరిగిన ఘటన వెనక కూడా కూటమి నేతల ప్రమేయం ఉందని మాధవి అనుమానిస్తున్నారు. లోకం మాధవిపై మత్స్యకారులు తిరగబడ్డారు. తుపాను సమయంలో తమకు రేషన్ అందలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మత్స్యకారులకు రేషన్ పంపిణీ చేయడానికి వెళ్లిన లోకం మాధవిని అడ్డుకున్నారు. పూసపాటి రేగ మండలం కోనాడ గ్రామంలో ఈ ఘటన జరిగింది. అందరికీ ఓకేలా పరిహారం, రేషన్ అందించాలని, వ్యత్యాసం ఎందుకని ప్రశ్నించారు. దీంతో లోకం మాధవి అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే జనసేన నేతలు మాత్రం మత్స్యకారుల వెనక కూటమి పార్టీలకుచెందిన నేతల ప్రమేయం ఉందని అనుమానిస్తున్నారు. జనసేనను నియోజకవర్గంలో ఇబ్బంది పెట్టేందుకు ఇలాంటి చర్యలకు కూటమి పార్టీలోని మిత్రులే ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. మరి కూటమి నేతల మధ్య కీచులాటలు ఎక్కడకు దారితీస్తాయన్నది క్యాడర్ లో ఆందోళన కలిగిస్తుంది.

# కావలిలో రెండు గ్రూపులు

**నెల్లూరు నవంబర్ 6, పెన్ పవర్:**
తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మాత్రం మారలేదు. పార్టీ నేతలు కట్టుతప్పుతున్నా సరైన చర్యలు తీసుకోవడానికి వెనుకడుగు వేస్తున్నారు. ఈ ప్రభావం రాష్ట్రమంతటా కనపడుతుంది. కావలిలోనూ అక్కడి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి వ్యతిరేకంగా టీడీపీ నేతలు ఏకమయ్యారు. కావలిలో టీడీపీ నేత సుబ్బనాయుడు మృతి చెందడంతో ఈ వైషమ్యాలు ఎక్కువయ్యాయి. మాలేపాటి సుబ్బనాయుడు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు. ఏపీ ఆగ్రోస్ కార్పొరేషన్ ఛైర్మన్ కూడా. అయితే కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి, మాలేపాటి సుబ్బనాయుడుకు మధ్య పడటం లేదు. రెండు గ్రూపులున్నాయి. ఈ నేపథ్యంలో నాయుడు మరణంతో ఆయన వర్గీయులు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా సభలను ఏర్పాటు చేసి నేరుగా ఆయనపై విమర్శలు చేశారు. మాలేపాటి సుబ్బనాయుడు అంత్యక్రియలకు కూడా కావ్య కృష్ణారెడ్డి హాజరు కాలేదు. నెల్లూరు జిల్లాలో ఇప్పటికే గ్రూపు తగాదాలు ఎక్కువయ్యాయి. మంత్రి నారాయణ కూడా రెండు వర్గాలకు సర్దిచెప్పలేకపోతున్నారు. ఎవరినీ వెనకేసుకు రాకుండా ఎవరివైపు నిలబడకుండా నారాయణ నియోజకవర్గాల్లో టీడీపీ నేతల మధ్య విభేదాలకు చెక్ పెట్టాలని చేస్తున్న ప్రయత్నాలు కూడా ఫలించడం లేదు. కావలిలో రెండు గ్రూపులకు చెక్ పెట్టాలని ఎంత ప్రయత్నించినప్పటికీ ఫలితం కనిపించకపోవడంతో ఈ విషయాన్ని పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ వివాదానికి చెక్ పెట్టాలంటే స్వయంగా చంద్రబాబు కానీ, లోకేశ్ కాని రంగంలోకి దిగాల్సి ఉంటుంది. కానీ ఇద్దరికీ నేతల మధ్య విభేదాలను పరిష్కరించే తీరిక లేదు. ఈ నెలలో విశాఖలో జరగనున్న పార్ట్ నర్ షిప్ సమ్మిట్ పైనే ఇద్దరూ ప్రధానంగా దృష్టిపెట్టారు. ఇటీవల నెల్లూరు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కూడా మాఫియా డాన్ అంటూ జిల్లా నేతపై చేసిన ఆరోపణలను సీరియస్ గా తీసుకున్న అధినాయకత్వం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడికి అప్పగించింది. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో గొట్టిపాటి ప్రసాద్, ప్రభాకర్ చౌదరి మధ్య కూడా ఇంకా ఉప్పు, నిప్పులానే ఉంది. ఇక తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ల మధ్య రగడ కూడా చంద్రబాబు పట్టించుకోలేదు. తాను విదేశాల నుంచి వచ్చి ఇద్దరితో మాట్లాడతానని చెప్పిన చంద్రబాబు ఆ పంచాయతీని క్రమశిక్షణ సంఘానికి అప్పగించి వెళ్లారు. రేపు ఇరువురు నేతలు క్రమశిక్షణ సంఘం ఎదుట హాజరవుతారు. అయితే గతంలోనూ కొలికపూడి శ్రీనివాసరావు అనేక సార్లు క్రమశిక్షణ సంఘం ఎదుట హాజరయ్యారని, ఏం జరిగిందని టీడీపీ నేతలే ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద చంద్రబాబు పార్టీ నేతల మధ్య విభేదాలపై దృష్టి పెట్టకపోవడంతో అది అన్ని నియోజకవర్గాలకు అంటుకునేలా ఉందన్న ఆందోళన తెలుగు తమ్ముళ్లలో కనిపిస్తుంది.

# రాజధానికి మీరు సలహాలు ఇవ్వొచ్చు...



**విజయవాడ, నవంబర్ 6, పెన్ పవర్:**
ప్రపంచ స్థాయి రాజధానిని నిర్మించాలని కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. గత ప్రభుత్వం హయాంలో అమరావతిలో ఆగిపోయిన పనులను పునరుద్ధరిస్తోంది. మరోవైపు, పూర్తిస్థాయి రాజధాని నిర్మాణం కోసం అవసరమయ్యే నిధుల సేకరణకు ప్రయత్నాలు చేస్తోంది. వివిధ ఆర్థిక సంస్థల నుంచి రూ. 32,500 కోట్ల నిధులు సేకరించేందుకు సిద్ధం అయింది. ఈ నేపథ్యంలో కేవలం అమరావతి మాత్రమే కాకుండా.. ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ ప్రణాళికలను రూపొందించడంలో ప్రజలను కూడా భాగస్వాములు కావాలని తాజాగా ప్రభుత్వం పిలుపునిచ్చింది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత 'విజన్ 2047' డాక్యుమెంట్ను రూపొందించడంలో మాతో చేరండి అని ప్రజలను ఆహ్వానించింది.'విజన్ 2047' డాక్యుమెంట్ను రూపొందించడంపై ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీసీఆర్డీఏ) ఓ ప్రకటన చేసింది. అందులో.. ఏపీసీఆర్డీఏ ప్రపంచ స్థాయి రాజధాని ప్రాంతాన్ని నిర్మించేందుకు 'విజన్ 2047'ను రూపొందిస్తోందని తెలిపింది. విజన్ కార్యచరణలో భాగంగా, ప్రజలు, వివిధ భాగస్వాముల నుండి రాజధాని ప్రాంతీయ అభివృద్ధి సంస్థ పరిధి కోసం ఆలోచనలు, సూచనలు, ప్రాధాన్యతలు, అభిప్రాయాలు సేకరిస్తున్నామని తెలిపింది. సీఆర్డీఏ ప్రాంతం సుమారు 8600 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో ఉందని తెలిపింది. ఇది దేశంలోనే అతిపెద్ద ప్రణాళికా ప్రాంతాలలో ఒకటని వెల్లడించింది. ఈ రాజధాని ప్రాంతంలో.. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఏలూరు జిల్లాల్లోని 56 మండలాలను ఉన్నాయని వివరించింది. విజయవాడ, గుంటూరు, అమరావతి, మంగళగిరి%-% తాడేపల్లి లాంటి నగరాలతో పాటు 900కు పైగా గ్రామాలు రాజధాని పరిధిలో ఉన్నాయని పేర్కొంది.ఈ క్రమంలో ప్రజలు వెల్లడించే అభిప్రాయాలు.. ఏపీసీఆర్డీఏ బృహత్ప్రణాళిక (మాస్టర్ ప్లాన్ ), విజన్కు తోడ్పడతాయని సీఆర్డీఏ ప్రకటనలో పేర్కొంది. ఈ మేరకు ఒక గూగుల్ ఫామ్ తయారు చేసింది. ఈ ఫామ్ నింపి సీఆర్డీఏ ప్రాంతం అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రజలను కోరింది. కాగా, ఈ సర్వేలో భాగస్వాములు కావాలనుకునే వారు సీఆర్డీఏ వెబ్సైట్ (%ఛతీుఖ.ఖజూ.స్త్రశీఙ.ఱఅ%)లోకి వెళ్లి లింక్పై క్లిక్ చేయడం లేదా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి అభిప్రాయాలు తెలియజేయవచ్చు. గూగుల్ ఫామ్ ఇంగ్లీష్, తెలుగు భాషల్లో అందుబాటులో ఉంది. ఇక్కడ అడిగిన ప్రశ్నలకు టిక్ మార్క్ పెట్టి ప్రజలు తమ అభిప్రాయాలు తెలపవచ్చు. అయితే ఆంధ్రప్రదేశ్ వాసులు మాత్రమే కాకుండా.. విదేశాల్లో ఉన్నవారు.. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడా, ఏపీ రాజధాని ప్రాంత అభివృద్ధిపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేయొచ్చు.

### 2028 నాటికి చట్టబద్ధత

రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థల కార్యాలయాలు, ప్రైవేటు సంస్థల కార్యాలయాల నిర్మాణం జరుగుతోంది. బ్యాంకింగ్ రంగ సంస్థల కార్యాలయాల నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన జరగనుంది. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ జరుగుతోంది. అయితే గత అనుభవాల దృష్ట్యా అమరావతిని చట్టబద్ధత చేయాల్సిన అవసరం ఉంది. సిఆర్డిఏ చెబుతున్నట్టు ఐదు జిల్లాల పరిధిలో దాదాపు తొమ్మిది వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నిర్మిస్తున్న అమరావతికి పార్లమెంట్ ఆమోదముద్ర తక్షణ అవసరం. గత అనుభవాల దృష్ట్యా ఇది కీలకం కూడా. చట్టబద్ధత కల్పిస్తే.. అమరావతి అనే దానిని కదిలించలేరు కూడా. అయితే 2029 ఎన్నికల నాటికి అమరావతిని ఒక రూపానికి తెచ్చి ప్రజలకు ఓటు అడగాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. అంటే కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేసి చట్టబద్ధత కల్పిస్తుందన్నమాట.అమరావతి రాజధాని లో నవ నగరాలు నిర్మించాలన్నది చంద్రబాబు ప్రణాళిక. అయితే గ్రేటర్ హైదరాబాద్ మాదిరిగా అమరావతిని నిర్మించి ప్రపంచంలోనే గుర్తింపు తీసుకురావాలన్నది ఆరాటంగా తెలుస్తోంది. అయితే 2014లో అందరి ఆమోదముద్రతో అమరావతి రాజధానిని ఎంపిక చేశారు చంద్రబాబు. పనులు కూడా ప్రారంభించారు. కానీ 2019లో అధికారం మారిపోయేసరికి మూడు రాజధానులు అంశం తెరపైకి వచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అమరావతి రాజధాని నిర్మాణాన్ని నిర్వీర్యం చేసింది. దాని పర్యవసానాలు అందరికీ తెలిసిన విషయమే. భూములు ఇచ్చిన రైతులు రోడ్డెక్కారు. వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. అయితే వారి ప్రార్థనలు ఫలించి టిడిపి కూటమి వచ్చింది. లేకుంటే వారి పరిస్థితి ఎలా ఉంటుందో కూడా ఊహించలేం. వైసీపీ అధికారంలోకి వచ్చి ఉంటే అమరావతి అనేది పూర్తిగా నిర్వీర్యం అయిపోయేది. గత అనుభవాల దృష్ట్యా అమరావతి రాజధాని నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్న సంకల్పంతో ఉంది కూటమి ప్రభుత్వం. అదే సమయంలో అమరావతిని కదిలించలేని స్థితిలోకి చేర్చాలని ఒక పట్టుదలతో ఉంది. అయితే అది 2028 లోనే చేయాలన్న తలంపుతో ఉంది. ఎందుకంటే ఆ సమయానికి అమరావతి రాజధాని నిర్మాణం ఒక కొలిక్కి వస్తుంది. అమరావతికి ఒక రూపు తెచ్చి.. పార్లమెంటులో బిల్లు పెట్టాలని చూస్తోంది టిడిపి కూటమి ప్రభుత్వం. అలా ఆ బిల్లును ఆమోదించి.. అమరావతిని శక్తివంతమైన నగరంగా మార్చాలన్నది చంద్రబాబు ప్రణాళిక. తద్వారా ప్రజలకు గట్టి సంకేతాలు పంపించనున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా డ్యామేజ్ చేయనున్నారు. అసలు అమరావతి విషయంలో స్టాండ్ ఏంటి అని వైసిపి చెప్పుకోలేని స్థితికి తేనున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.


ఏకపక్ష మద్దతు.. పార్లమెంటులో అమరావతి బిల్లు ప్రవేశ పెడితే ఏకపక్షంగా ఆమోద ముద్ర వేసే అవకాశం ఉంది. ఎందుకంటే అమరావతి రాజధానికి అన్ని పార్టీల మద్దతు ఉంది. ఒక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తప్ప. అయితే ఆ పార్టీ జాతీయస్థాయిలో ఏ కూటమితో కూడా లేదు. తెలుగుదేశం, జనసేన ఎన్డీఏ కూటమిలో ఉంది. ఇండియా కూటమికి కాంగ్రెస్ నాయకత్వం వహిస్తోంది. వామపక్షాలు సైతం అదే కూటమిలో ఉన్నాయి. కాంగ్రెస్ తో పాటు వామపక్షాలు సైతం అమరావతి రాజధానికి జై కొట్టాయి. దీంతో బిల్లు ప్రవేశపెట్టడమే తరువాయి చాలా సులువుగా ఆమోదముద్ర వస్తుంది. చంద్రబాబులో కూడా అదే ధీమా. ఇప్పుడు గాని చట్టబద్ధత కల్పిస్తే రాజకీయంగా ఎటువంటి ప్రయోజనం ఉండదు. 2028 నాటికి అమరావతికి ఒక తుది రూపు తెచ్చి.. పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలన్న ఆలోచనలో చంద్రబాబు ఉన్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# సుందర్, అక్షర్ స్పిన్ మ్యాజిక్.. నాలుగో టీ20లో ఆస్ట్రేలియాను చిత్తు చేసిన టీమిండియా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగో టీ20లో టీమిండియా సూపర్ విక్టరీ కొట్టింది. ప్రత్యర్థి ముందు భారీ స్కోర్ ఉంచకపోయినా బౌలింగ్ లో అదరగొట్టి కంగారులను చిత్తు చేసింది. గురువారం (నవంబర్ 6) క్వీన్స్‌ల్యాండ్ లో కర్రారా ఓవల్ స్టేడియంలో ముగిసిన ఈ మ్యాచ్ లో ఆస్ట్రేలియాపై 48 పరుగుల తేడాతో విజయం సాధించి సిరీస్ లో 2-1 ఆధిక్యంలోకి వెళ్లారు. మొదట బ్యాటింగ్ లో పర్వాలేదనిపించిన టీమిండియా.. ఆ తర్వాత బౌలింగ్ లో అత్యద్భుతంగా రాణించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా 18.2 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌటైంది. ఒక మాదిరి టార్గెట్ తో బరిలోకి దిగిన ఆస్ట్రేలియాకు ఓపెనర్లు మిచెల్ మార్ష్, షార్ట్ సూపర్ స్టార్ట్ ఇచ్చారు. తొలి వికెట్ కు 37 పరుగులు జోడించి పర్వాలేదనిపించారు. షార్ట్ మెరుపులతో ఆస్ట్రేలియా పవర్ ప్లే లో 48 పరుగులు చేసింది. ఉన్నంత సేపు మెరుపులు మెరిపించి షార్ట్ 25 పరుగులు చేసి ఔటయ్యాడు. పవర్ ప్లే తర్వాత ఆస్ట్రేలియా క్రమం తప్పకుండా వికెట్లను కోల్పోతూ వస్తుంది. మార్ష్ (30), ఇంగ్లిష్ (12) స్వల్ప వ్యవధిలో ఔటయ్యారు. ఆదుకుంటాడనుకున్న టిమ్ డేవిడ్ 14 పరుగులే చేసి ఔటవ్వడంతో మ్యాచ్ ఆసక్తికరంగా మారింది. మార్కస్ స్టోయినిస్ ను సుందర్ ఎల్బీడబ్ల్యూగా ఔట్ చేయడం.. గ్లెన్ మ్యాక్స్ వెల్ ను వరుణ్ చక్రవర్తి బౌల్డ్ చేయడంతో మ్యాచ్ ఇండియా వైపు మళ్లింది. 103 పరుగులకే 6 వికెట్లు కోల్పోయిన ఆసీస్ ఛేజింగ్ లో ముందుకు సాగలేకపోయింది. టైలండర్స్ జేవియర్ బార్ట్‌లెట్, బెన్ ద్వార్షుయిస్, ఆడమ్ జంపా సింగిల్ డిజిట్ కే పరిమితం కావడంతో ఆస్ట్రేలియా 119 పరుగులకే ఆలౌటైంది. ఇండియా బౌలర్లలో వాషింగ్ టన్ సుందర్ మూడు వికెట్లు పడగొట్టారు. శివమ్ దూబే, అక్షర్ పటేల్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. వరుణ్ చక్రవర్తి, అర్షదీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా లకు తలో వికెట్ లభించింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. ఓపెనర్ శుభమాన్ గిల్ 46 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. అభిషేక్ శర్మ (28), సూర్య కుమార్ యాదవ్ (20) కొన్ని మెరుపులు మెరిపించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో ఎల్లిస్, జంపా తలో మూడు వికెట్లు తీసుకున్నారు. బార్ట్ లెట్, మార్కస్ స్టోయినిస్ లకు తలో ఒక వికెట్ దక్కింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఇండియాకు ఓపెనర్లు శుభమాన్ గిల్, అభిషేక్ శర్మ అదిరిపోయే ఆరంభం ఇచ్చారు. ఆసీస్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పవర్ ప్లే లో పరుగుల వేగం తగ్గింది. దీంతో తొలి 6 ఓవర్లలో 49 పరుగులు రాబట్టి పర్వాలేదనిపంచింది. తొలి వికెట్ కు 55 పరుగులు జోడించిన తర్వాత అభిషేక్ శర్మ (28) భారీ షాట్ కు ప్రయత్నించి జంపా బౌలింగ్ లో ఔటయ్యాడు. ఈ దశలో గిల్ కు జత కలిసిన శివమ్ దూబే టీమిండియా ఇన్నింగ్స్ ను ముందుకు తీసుకెళ్లారు. రెండో వికెట్ కు 32 పరుగుల స్వల్ప భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టు భారీ స్కోర్ కు బాటలు వేశారు. దూబే ఔటైనా సూర్య, గిల్ కలిసి పర్వాలేదనిపించారు. భారీ స్కోర్ ఖాయమనుకుంటే ఒక్కసారి కుదేలయ్యారు. హాఫ్ సెంచరీకి సమీపంలో ఉన్న గిల్ ను ఎల్లిస్ క్లీన్ బౌల్డ్ చేస్తే.. వెంటనే సూర్యను బార్ట్ లెట్ పెవిలియన్ కు చేర్చాడు. మూడో టీ20లో సత్తా చాటిన జితేష్ శర్మను జంపా కేవలం 3 పరుగులకే ఔట్ చేశాడు. తిలక్ వర్మ కూడా సింగిల్ డిజిట్ కే ఔట్ కావడంతో ఇండియా 136 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. చివర్లో అక్షర్ పటేల్ (21) కొన్ని మెరుపులు మెరిపించి జట్టు స్కోర్ ను 160 పరుగుల మార్క్ కు చేర్చారు.

# దూబే పవర్‌కు కనిపించని బంతి.. కొడితే స్టేడియం బయట పడింది



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా ఆల్ రౌండర్ శివమ్ దూబే పవర్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు. ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున భారీ సిక్సర్లతో విరుచుకుపడే దూబే.. ప్రస్తుతం ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టీ20లో ఒక బిగ్ సిక్సర్ కొట్టి ఆశ్చర్యానికి గురి చేశాడు. జంపా వేసిన ఇన్నింగ్స్ 10 ఓవర్ రెండో బంతిని దూబే భారీ సిక్సర్ కొట్టాడు. ఈ లెగ్ స్పిన్నర్ వేసిన ఫ్లయిటెడ్ డెలివరీని దూబే స్ట్రెయిట్ గా కొట్టడంతో బంతి ఏకంగా స్టేడియం ధాటి బయట పడింది. 117 మీటర్లు వెళ్లిన ఈ సిక్సర్ కు స్టేడియంలో ఉన్న ప్రేక్షకులు షాకింగ్ కు గురయ్యారు. బంతి స్టేడియం ధాటి వెళ్లడంతో కొత్త బంతితో మ్యాచ్ ను కొనసాగించారు. ఈ మ్యాచ్ లో దూబే మూడో స్థానంలో బ్యాటింగ్ కు వచ్చి పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. 18 బంతుల్లో ఒక ఫోర్, ఒక సిక్సర్ తో 22 పరుగులు చేసి ఔటయ్యాడు. మ్యాచ్ విషయానికి వస్తే ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టీ20లో టీమిండియా బ్యాటింగ్ లో పర్వాలేదనిపించింది. మొదట బ్యాటింగ్ చేసి ఒక మాదిరి స్కోర్ కే పరిమితమయ్యారు. గురువారం (నవంబర్ 6) క్వీన్స్‌ల్యాండ్ లో కర్రారా ఓవల్ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. ఓపెనర్ శుభమాన్ గిల్ 46 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. అభిషేక్ శర్మ (28), సూర్య కుమార్ యాదవ్ (20) కొన్ని మెరుపులు మెరిపించారు. చివర్లో అక్షర్ పటేల్ 22 పరుగులు చేసి పర్వాలేదనిపించాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో ఎల్లిస్, జంపా తలో మూడు వికెట్లు తీసుకున్నారు. బార్ట్ లెట్,మార్కస్ స్టోయినిస్ లకు తలో ఒక వికెట్ దక్కింది.

# ప్రపంచకప్ విజేతలకు టాటా కానుక.. ఒక్కొక్కరికీ సరికొత్త సియెర్రా కారు



- **ప్రపంచకప్ గెలిచిన భారత మహిళా క్రికెట్ జట్టుకు అరుదైన గౌరవం**
- **జట్టులోని ప్రతి సభ్యురాలికి టాటా సియెర్రా కారు బహుమతి**
- **త్వరలో విడుదల కానున్న కారు మొదటి బ్యాచ్‌ను క్రీడాకారిణులకు కేటాయింపు**
- **మహిళా జట్టును అభినందించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**
- **మీరు దేశ యువతకు ఆదర్శమంటూ రాష్ట్రపతి ప్రశంస**

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ మహిళల ప్రపంచకప్‌ను తొలిసారి గెలిచి చరిత్ర సృష్టించిన భారత మహిళా క్రికెట్ జట్టుపై ప్రశంసలతో పాటు కానుకల వర్షం కురుస్తోంది. ఈ చరిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని, ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ టాటా మోటార్స్ జట్టులోని ప్రతి క్రీడాకారిణికి తమ సరికొత్త 'టాటా సియెర్రా' ఎస్‌యూవీని బహుమతిగా అందిస్తున్నట్లు ప్రకటించింది. త్వరలో మార్కెట్లోకి రానున్న ఈ వాహనం మొదటి బ్యాచ్‌ను పూర్తిగా మహిళా జట్టుకే కేటాయించడం విశేషం.ఈ సందర్భంగా టాటా మోటార్స్ ఒక ప్రకటన విడుదల చేసింది. "లెజెండ్స్ మీట్స్ లెజెండ్స్. భారత మహిళా క్రికెట్ జట్టు సాధించిన అద్భుతమైన ప్రపంచకప్ విజయాన్ని పురస్కరించుకుని, జట్టులోని ప్రతి సభ్యురాలికి టాటా సియెర్రాను బహుమతిగా అందిస్తున్నందుకు గర్వంగా ఉంది" అని ఆ ప్రకటనలో పేర్కొంది. క్రీడాకారిణులందరికీ టాప్-ఎండ్ మోడల్ కార్లను అందించనున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది.

**రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన ప్రపంచకప్ విజేతలు**

మరోవైపు ప్రపంచకప్ విజేతలు గురువారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును రాష్ట్రపతి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, క్రీడాకారులందరి సంతకాలతో కూడిన జెర్సీని రాష్ట్రపతికి బహూకరించారు. అనంతరం ప్రపంచకప్ ట్రోఫీని కూడా రాష్ట్రపతికి చూపించారు. భారత జట్టును అభినందించిన ద్రౌపది ముర్ము, వారు చరిత్ర సృష్టించడమే కాకుండా దేశంలోని యువతరానికి ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. "ఈ జట్టు యావత్ భారతదేశానికి ప్రతిబింబం. విభిన్న ప్రాంతాలు, సామాజిక నేపథ్యాల నుంచి వచ్చినా వారంతా ఒక్కటే 'టీమ్ ఇండియా' అని రాష్ట్రపతి కార్యాలయం ట్వీట్ చేసింది. కాగా, ఈ జట్టు బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కూడా కలిసిన విషయం తెలిసిందే. గత వారం నవీ ముంబైలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై 52 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి, భారత మహిళల జట్టు తమ మొట్టమొదటి ప్రపంచకప్‌ను కైవసం చేసుకుంది.

# చందమామలా ఆకట్టుకుంటున్న చాందిని!





చేసేది తక్కువ సినిమాలే అయినా.. అటు అతిథి పాత్రలలో కాసేపు కనిపించినప్పటికీ తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంటూ భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది చాందిని చౌదరి. నటసింహా నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ సినిమాలో శివాని పాత్రతో అందరినీ ఆకట్టుకుంది. ఇందులో చేసింది గెస్ట్ పాత్ర అయినా తన పాత్రతో అందరి దృష్టిని ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఇప్పుడు సంతాన ప్రాప్తిరస్తు అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. నవంబర్ 14వ తేదీన థియేటర్లలో విడుదల కాబోతున్న నేపథ్యంలో సినిమాపై అంచనాలు పెంచడానికి ఇటు సోషల్ మీడియాలో ప్రమోషనల్ కార్యక్రమాలు చేపట్టింది ఈ ముద్దుగుమ్మ.అందులో భాగంగానే తాజాగా సోషల్ మీడియాలో యాక్టివ్ గా మారిన చాందిని.. సాంప్రదాయమైన చుడీదార్ లో కనిపించి అందరి మనసులు దోచుకుంది. సాంప్రదాయంగా గ్రీన్ కలర్ చుడీదార్ ధరించి.. జుట్టును కాస్త స్టైల్ చేసి వదిలేసిన ఈమె.. చెవులకు పెద్ద చెవి పోగులు పెట్టుకొని.. తన అందాన్ని మరింత మార్చుకుంది. ఇక మెడను బోసిగా ఉంచిన ఈమె అలా సింపుల్ లుక్ తో అందరి హృదయాలను ఆకట్టుకుంది అని చెప్పవచ్చు. తాజాగా చాందిని చౌదరి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.చాందిని చౌదరి తాజాగా నటిస్తున్న సంతాన ప్రాప్తిరస్తు సినిమా విషయానికి వస్తే.. విక్రాంత్, చాందిని జంటగా నటిస్తున్న ఈ సినిమాను మధుర ఎంటర్టైన్మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి , నిర్వి హరి ప్రసాద్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా మొదటి పాట ' తెలుసా నీకోసమే' లిరికల్ సాంగ్ ను ప్రొడ్యూసర్ సురేష్ బాబు గెస్ట్ గా వచ్చి రిలీజ్ చేశారు. డైరెక్టర్ అజరు అరసాడ ఈ పాటను చాలా అద్భుతంగా కంపోజ్ చేయగా.. శ్రీమణి లిరిక్స్ అందించారు. తన అద్భుతమైన గాత్రంతో పాట పాడి శ్రోతలను అలరించారు.కేటుగాడు సినిమాతో సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన చాందిని కలర్ ఫోటో సినిమాతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఆ తర్వాత సమ్మతమే, గామి వంటి చిత్రాలలో నటించిన ఈమె విశాఖపట్నంలో పుట్టి బెంగళూరులో ఇంజనీరింగ్ పూర్తి చేసింది. షార్ట్ ఫిలిమ్స్ ద్వారా కెరియర్ ఆరంభించిన ఈమె.. షార్ట్ ఫిలిమ్స్ క్వీన్ అనే బిరుదును కూడా దక్కించుకుంది. 1991 అక్టోబర్ 23న జన్మించిన చాందిని షార్ట్ ఫిలిమ్స్ ద్వారానే తన నటనను ప్రూవ్ చేసుకొని ఇప్పుడు హీరోయిన్ గా చలామణి అవుతుంది. ఇక త్వరలో రాబోతున్న సంతాన ప్రాప్తిరస్తు సినిమాతో ఎలాంటి సక్సెస్ అందుకుంటుందో చూడాలి.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com